/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
ఆదివారం
15-10-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 256
పేజీలు : 12

KARIMNAGAR | HYDERABAD | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

అశ్వయుజ మాసం, ఆదివారం, తిథి : పాడ్యమి తె.12.32 వరకు, నక్షత్రం: చిత్తా, మ:06.12 వరకు, వర్జ్యం: ఉ.12.08-01.49 వరకు, దుర్ముహూర్తం: సా.04.18-05.04 వరకు, రాహుకాలం: సా.04.23-05.51 వరకు



## శరన్నవరాత్రుల వేళ..

మోదీ రాసిన 'గర్బా' పాట!

దేశంలో పండగ వాతావరణం నెలకొంది: మోదీ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 14 :** దుర్గా మాతను భక్తితో కొలిచే దసరా నవరాత్రుల సందడి మొదలైంది. దేశంలో పండగ వాతావరణం నెలకొంది. ముఖ్యంగా ..మిగతా 2లో



## ప్రకృతితో మమేకమై..

బతుకమ్మ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెబుతుంది

ప్రారంభమైన ఎంగిలిపూల బతుకమ్మ

ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు : సీఎం



**హైదరాబాద్, అక్టోబర్ 14 (మనం న్యూస్):** తెలంగాణ ఆత్మగౌరవానికి, అద్వితీయ సాంస్కృతిక అస్తిత్వానికి ప్రతీకగా పూలను పూజించే పండుగ బతుకమ్మ అని సీఎం కేసీఆర్ అన్నారు. శనివారం ఎంగిలిపూల బతుకమ్మను ప్రారంభించిన సందర్భంగా రాష్ట్రంలోని ఆడబిడ్డలందరికీ సీఎం కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నామని, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలపై రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతో గౌరవం ..మిగతా 2లో

# రంగం సిద్ధం

## 16న కారెక్కనున్న పొన్నాల

పొన్నాలతో కేటీఆర్ బృందం భేటీ

బీఆర్ఎస్‌లో చేరాలని ఆహ్వానం

కేసీఆర్‌తో భేటీ తరువాత నిర్ణయం

రేవంత్ తీరుతో కాంగ్రెస్ భ్రష్టు పట్టిందన్న పొన్నాల

పార్టీలో చేరితే జనగామ టిక్కెట్ ఖరారంటూ ప్రచారం

బలహీన వర్గాల బలమైన గొంతుక పొన్నాల

బీఆర్ఎస్‌లో పొన్నాలకు సముచిత గౌరవం ఇస్తాం

పొన్నాలపై పీసీసీ చీఫ్ చేసిన కామెంట్స్ బాధాకరం: కేటీఆర్





**హైదరాబాద్, అక్టోబర్ 14 (మనం న్యూస్):**

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ముందు రాజకీయాలు శరవేగంగా మారిపోతున్నాయి. నేతలు.. ఆ గట్టు నుంచి ఈ గట్టుకు దాటి పోతున్నారు. తాజాగా కాంగ్రెస్‌లో సుదీర్ఘ అనుభవం కలిగిన సీనియర్ నేత, మాజీ పీసీసీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య హస్తానికి గుడ్‌బై చెప్పారు. బీఆర్ఎస్‌లో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. రాజీనామా చేసి కొన్ని గంటలైనా గడవక ముందే బీఆర్ఎస్ పెద్దలు సంప్రదింపులు జరిపి.. కారెక్కించడానికి ప్రయత్నాలు మొదలెట్టారు. మంత్రి కేటీఆర్ స్వయంగా పొన్నాల ఇంటికి వెళ్లి బీఆర్ఎస్‌లోకి రావాలని ఆహ్వానించారు. మంత్రి ఆహ్వానాన్ని పొన్నాల కూడా స్వాగతించారు. కేటీఆర్ వెంట ఎమ్మెల్యే దానం నాగేందర్, దాసోజు శ్రవణ్, బీఆర్ఎస్ లీడర్లు ..మిగతా 2లో



## సమరశంఖం రెడీ

## నేడు బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రకటన!!

కాంగ్రెస్ గ్యారెంటీలు, బీజేపీ హామీలను తలదన్నేలా మేనిఫెస్టో!

ఇప్పటికే అమలవుతోన్న పథకాలు కొనసాగించే అవకాశం

రైతులు, మహిళల కోసం ప్రత్యేక పథకాలు రూపకల్పన

రైతాంగం, వ్యవసాయ రంగానికి పెదపీట

రైతుబంధు, రైతు బీమా నగదు పెంచేకు నిర్ణయం!

దిగువ, మధ్యతరగతి కుటుంబాలకై కొత్త పథకాలు ప్రకటించే అవకాశం

హుస్నాబాద్ సభతో సమరశంఖారావానికి సిద్ధం

వివరాలు.. 2లో



## ఆపరేషన్ అజయ్..

రెండో విడతలో 235 మంది భారత్‌కు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 14 :** ఇజ్రాయెల్-హమాస్ మధ్య భీకర పోరు కొనసాగుతోంది. దీంతో ఇజ్రాయెల్లో చిక్కుకుపోయిన భారతీయుల భద్రతపై ఆందోళన వ్యక్తం చేసిన భారత ప్రభుత్వం వారిని స్వదేశానికి తీసుకొచ్చేందుకు 'ఆపరేషన్ అజయ్'ను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా రెండో విడతలో మరో 235 మంది భారతీయులతో కూడిన విమానం శనివారం ఉదయం ఢిల్లీ చేరుకుంది. తెల్లవారుజామున స్వదేశానికి చేరుకున్న భారతీయులకు కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి రాజ్‌కుమార్ రంజన్ సింగ్ స్వాగతం పలికారు. హమాస్- ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న యుద్ధం నుంచి తమను సురక్షితంగా భారత్‌కు తీసుకురావడంపై వారు ఆనందం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉండగా.. 18 వేల మంది భారతీయులు ఇజ్రాయెల్లో నివసిస్తున్నారు. 'ఆపరేషన్ అజయ్'లో భాగంగా మొదటి విడతలో 212 మందిని స్వదేశానికి తీసుకురాగా.. మరో 235 మంది భారత్‌కు చేరుకున్నారు. మిగిలిన వారిని విడతలవారీగా తీసుకొచ్చేందుకు భారత ప్రభుత్వం కృషి చేస్తోంది.

## కాంగ్రెస్ పార్టీ అట్టర్ ప్లాప్

పైసలకు అమ్ముడు పోయే వ్యక్తి రేవంత్ రెడ్డి

మొదటి నుండి ఆయన గుణం అదే

డబ్బులకు టికెట్లు అమ్ముకునే వ్యక్తి రేవంత్ రెడ్డి

రేవంత్ రెడ్డిపై మంత్రి ఎర్రబెల్లి తీవ్ర విమర్శలు



**హైదరాబాద్, అక్టోబర్ 14 (మనం న్యూస్):** టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. జనగామ జిల్లా టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అట్టర్ ప్లాప్ అవుతుందని అన్నారు. పైసలకు అమ్ముడు పోయే వ్యక్తి రేవంత్ రెడ్డి అని మొదటి నుండి ఆయన గుణం అదేనని తెలిపారు. డబ్బులకు టికెట్లు అమ్ముకునే వ్యక్తి రేవంత్ రెడ్డి అని దుయ్యబట్టారు. అలాంటిది కేటీఆర్ బాత్ రూంలు ..మిగతా 2లో

## భద్రాద్రిలో నేటి నుంచి శరన్నవరాత్రి

24న నిజరూపలక్ష్మిగా దర్శనం

ఆదిలక్ష్మిగా దర్శనమివ్వనున్న అమ్మవారు

భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు



**భద్రాచలం, అక్టోబర్ 14 (మనం న్యూస్):** భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ సన్నిధిలో శరన్నవరాత్రి సందడి మొదలయ్యింది. నేటి నుంచి అంటే ఆదివారం నుంచి శ్రీదేవీ శరన్నవరాత్రోత్సవాలు ప్రారంభంకా నున్నాయి. ఈ మేరకు భారీగా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో రమాదేవి ప్రకటించారు. తొలిరోజు అమ్మవారు ఆదిలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శన భాగ్యం కలి గించనున్నారు. 16న సంతానలక్ష్మి, 17న గజలక్ష్మి, 18న ధనలక్ష్మి, 19న ధాన్యలక్ష్మి, 20న విజయలక్ష్మి, 21న ఐశ్వ ర్యలక్ష్మి, 22న వీరలక్ష్మి, 23న మహాలక్ష్మి, 24 (విజయ దశమి)న నిజరూపలక్ష్మిగా భక్తులకు దర్శనమిస్తారు. ఇదే రోజున ఆలయ అర్చకులు సంక్షేప రామాయణ హవన పూర్ణాహుతి, మహా పట్టాభిషేకం, విజయోత్సవం, శమీ పూజ, ఆయుధ పూజ, శ్రీరామలీలా మహోత్సవం నిర్వ హిస్తారు. తొమ్మిది రోజుల పాటు భక్తులు శ్రీమద్రామా యణ పారాయణం ..మిగతా 2లో




## కుటుంబ సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం

రాష్ట్రం, ప్రజలు ఏమైనా ఫర్వాలేదు

కేటీఆర్‌ను సీఎం చేయడం కోసం నానా తంటాలు

బిజెపి రైతు సదస్సులో మండిపడ్డ కిషన్ రెడ్డి, బండి

రైతు పండించే ప్రతి పంటకు భీమా కల్పిస్తాం

వ్యవసాయ రంగానికి దేశంలో ఎక్కడ విద్యుత్ కోతలు లేవు

ఎరువుల సమస్యను తీర్చింది మోడీనే : కిషన్ రెడ్డి

**హైదరాబాద్, అక్టోబర్ 14 (మనం న్యూస్):** కేటీఆర్‌ను ముఖ్యమంత్రిని చేయటమే కేసీఆర్ లక్ష్యమని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో సమస్యలను పట్టించుకునే శ్రద్ధ, తీరిక కేసీఆర్‌కు లేదన్నారు. కేవలం కుటుంబం కోసమే కేసీఆర్ ఆరాటమని అన్నారు. శనివారం నాంపల్లి ..మిగతా 2లో

## రెండు నెలలు ఓపిక పట్టండి..

నిరుద్యోగులకు రేవంత్ భరోసా

డిసెంబరు 9 నుంచి నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు

2

అన్ని సమస్యలకు పరిష్కారం కేసీఆర్ గద్దె దిగడమే : రేవంత్ రెడ్డి



## కాంగ్రెస్ ఫస్ట్ లిస్ట్ రెడీ..

నేడు కీలక ప్రకటన

58 స్థానాలకు అభ్యర్థులు ఖరారు

కాంగ్రెస్ నేత నివాసంలో ముగిసిన కాంగ్రెస్ నేతల భేటీ

మరో రెండు రోజుల్లో మిగతా స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేస్తాం



వివరాలు 2

## తప్పుడు ఆరోపణలు ప్రచారం చేయొద్దు



ప్రేమ వ్యవహారంతోనే ప్రవళిక ఆత్మహత్య

ఆమె ఏనాడూ గ్రూప్ పరీక్షలు రాయలేదు

సూసైట్ లెటర్, సిసి ఫుటేజీల పరిశీలన

ఉద్రిక్తతలు రెచ్చగొట్టేలా ప్రయత్నించిన వారిపై కేసులు

హైదరాబాద్ నగర సెంట్రల్ జోన్ డీసీపీ వెంకటేశ్వర్లు

ప్రవళిక మృతిపై ఆందోళన వ్యక్తం చేస్తూ ఖర్గే, రాహుల్ ట్వీట్

**హైదరాబాద్, అక్టోబర్ 14 (మనం న్యూస్):** ప్రవళిక ఆత్మహత్యకు ప్రేమ వ్యవహారమే కారణమని పోలీసులు తేల్చారు. అంతేగాకుండా ఆమె గ్రూప్ పరీక్ష ఎప్పుడూ రాయలేదని తెలిపారు. ప్రవళిక ఆత్మహత్య కారణాలపై హైదరాబాద్ నగర సెంట్రల్ జోన్ డీసీపీ వెంకటేశ్వర్లు మీడియాకు వెల్లడించారు. 15 రోజుల క్రితమే హాస్టల్‌లో చేరిందని చెప్పారు. ఆమె ఇప్పటి వరకూ గ్రూప్-2 సహా ఎటువంటి పోటీ పరీక్షలు రాయలేదని, ఆమె ఆత్మహత్యకు ప్రేమ వ్యవహారమే కారణం అని సెంట్రల్ జోన్ డీసీపీ వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఆమె ఆత్మహత్య చేసుకున్న రూమ్‌లో సూసైడ్ నోట్ దొరికిందని తెలిపారు. ఆమె ఫోన్, సూసైడ్ నోట్ స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఆమె శివరామ్ రాథోడ్‌తో చాటింగ్ జరిపినట్లు ఆధారాలు లభించాయని డీసీపీ వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రవళిక ప్రేమ వ్యవహారం ఆమె తల్లిదండ్రులకు కూడా తెలుసునని చెప్పారు. శిరామ్ రాథోడ్‌కు మరో యువతితో ఎంగేజ్ మెంట్ అయిందన్నారు. ప్రవళిక సూసైడ్ నోటును పరీక్షించేందుకు ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపామని, నివేదిక ఆధారంగా శివరామ్ రాథోడ్ పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రవళిక ఆత్మహత్యపై తప్పుడు ఆరోపణలు ప్రచారం చేయొద్దని కోరారు. ప్రవళిక ఆత్మహత్యపై సెంట్రల్ జోన్ డీసీపీ వెంకటేశ్వర్లు క్లారిటీ ఇచ్చారు. ప్రేమ వ్యవహారం కారణంగా ప్రవళిక ఆత్మహత్యకు ..మిగతా 2లో

### మంచిమాట

వాళ్లేమనుకుంటారో
వీళ్ళేమనుకుంటారో
అనుకుంటూ పోతే
సగం జీవితం
అయిపోతుంది అసలు
నువ్వేమనుకుంటున్నావో అది
నువ్వు మొదలు పెట్టు కనీసం
ఏదో ఒక్కటన్నా అవుతుంది

శుభోదయం

## రెండు నెలలు ఓపిక పట్టండి..

న్యూఢిల్లీ, అక్టోబర్ 14 : తెలంగాణ ప్రజలు మరో రెండు నెలలు ఓపిక పట్టండి.. డిసెంబర్ 9న ప్రజా ప్రభుత్వం ఏర్పడబోతోందని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం ఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. నిర్దిష్టమైన ఆలోచనలతో, ప్రణాళిక బద్ధంగా కాంగ్రెస్ పాలన ఉంటుందని రేవంత్ రెడ్డి అన్నారు. భావోద్వేగంతో నిరుద్యోగ యువత ప్రాణాలు తీసుకోవద్దన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతోందని మండిపడ్డారు. డిసెంబరు 9 నుంచి యువత జీవితాల్లో వెలుగులు తెస్తామని హామీ ఇచ్చారు. కేసీఆర్ గద్దె దిగడమే అన్ని సమస్యలకు పరిష్కారమని పేర్కొన్నారు. 32 లక్షల మంది యువత ఆందోళనలో ఉన్నారు. జిరాక్స్ సెంటర్లలో ప్రశ్నపత్రాలు అమ్మడం పూర్తిగా ప్రభుత్వ వైఫల్యం కాదా? సింగరేణిలో నియామకాల విషయంలోనూ సరిగా వ్యవహరించలేదు. గ్రూప్-1, గ్రూప్-2 పరీక్షల రద్దుతో అనేకమంది ఆత్మహత్య చేసుకున్నారు. జరిగిన పరిణామాలకు టీఎస్పీఎస్సీ అధికారులను బాధ్యులను చేయడం లేదు. పోటీ పరీక్షలు రాసే విద్యార్థిని శుక్రవారం హైదరాబాద్‌లో ఆత్మహత్య చేసుకుంటే.. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు మరో విధంగా ప్రచారం చేస్తున్నారు. విద్యార్థిని రాసిన లేఖలోనే ఆత్మహత్యకు కారణం స్పష్టంగా పేర్కొంది. చనిపోయిన విద్యార్థినిపై అబాండాలు వేయడం సరికాదు. విద్యార్థులు, నిరుద్యోగులకు కాంగ్రెస్ అండగా ఉంటుంది. ప్రజలకు ప్రజాస్వామ్యాన్ని అందించే బాధ్యతను కాంగ్రెస్ తీసుకుంటుందని.. ఆరు హామీలతో పాటు, ఇది రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చే మరో హామీ అని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ నెల 18 నుంచి రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తెలంగాణలో పర్యటించనున్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. పర్యటన వివరాలు ఆదివారం మధ్యాహ్నం వరకు అధికారికంగా ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. తెలంగాణ కాంగ్రెస్ అభ్యర్థుల తొలి జాబితాను నేడు విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. అందులో 58 పేర్లను మాత్రమే ప్రకటించనున్నారు. శుక్రవారం దాదాపు సగం మంది అభ్యర్థులపై ఆమోదం లభించిందని రేవంత్ రెడ్డి తెలిపారు. మిగిలిన అభ్యర్థుల పేర్లను త్వరలోనే ఖరారు చేసి అధికారికంగా ప్రకటిస్తామని ఆయన అన్నారు.

## కాంగ్రెస్ ఫస్ట్ లిస్ట్ రెడీ..

హైదరాబాద్, అక్టోబర్ 14 (మనం న్యూస్): తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ కీలక ప్రకటన చేసింది. ఆదివారం 58 మంది అభ్యర్థులతో కూడిన మొదటి లిస్టు విడుదల చేస్తామని తెలంగాణ కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మురళీధరన్ స్పష్టం చేశారు. ఇదే సమయంలో పొత్తులపై కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. కాగా, కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ నివాసంలో కాంగ్రెస్ నేతల భేటీ ముగిసింది. ఇక, భేటీ అనంతరం, మురళీధరన్ మాట్లాడుతూ.. నేడు తెలంగాణలో కాంగ్రెస్ అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేస్తాం. తొలి జాబితాలో భాగంగా 58 స్థానాలకు అభ్యర్థులు ఖరారు చేశాం. నేడు కాంగ్రెస్ అధిష్టానం మిగతా రాష్ట్రాలతో పాటు తెలంగాణ అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తుంది. మరో రెండు రోజుల్లో మిగతా స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేస్తాం. సీపీఐ, సీపీఎం పొత్తులపై చర్చలు తుది దశలో ఉన్నాయి. నేడు పొత్తులపై స్పష్టత వస్తుంది. గెలుపు అవకాశాలు, పార్టీకి విధేయులను అభ్యర్థులుగా ఎంపిక చేస్తాం. పార్టీ నుంచి నేతలు నేతలు బయటకు వెళ్లడం మా పార్టీ అంతర్గత విషయం. ఎన్నికల్లో అన్ని సామాజిక వర్గాలకు సీట్ల కేటాయింపు ఉంటుంది. 119 స్థానాల్లో మెజార్టీ పార్టీ నేతలకు సీట్ల కేటాయింపు ఉంటుంది అంటూ కామెంట్స్ చేశారు.

## ప్రకృతితో మమేకమై..

(మొదటిపేజీ తరువాయి)

ఉందన్నారు. ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభించి చివరి రోజు సద్దుల బతుకమ్మతో ముగిసే వరకు ఆడపిల్లలు, అబ్బాయిలు అందరూ కలిసి ఆటలు, కోలాటాలతో జరుపుకోవాలి. ప్రపంచ వ్యాప్తంగా ప్రకృతితో మమేకమైన తెలంగాణ సంస్కృతి, సంప్రదా యాల గొప్పతనాన్ని బతుకమ్మ పండుగ చాటిచెబుతుందని అన్నా రు. మహిళా సంక్షేమం, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక పథకాలు మహిళా సాధికారతను పెంపొందించి దేశానికే ఆదర్శంగా నిలిచాయని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలందరి జీవితాల్లో వెలుగులు, సంతోషాలు ప్రసాదించాలని సీఎం కేసీఆర్ ప్రకృతి మాతను ప్రార్థించారు. ఈ ఏడాది కూడా సింగపూర్‌లో జరిగే బతుకమ్మ పండుగను జరుపుకునేందుకు ప్రతి ఇంటి నుంచి అమ్మాయిలు, అబ్బాయిలు అందరూ తరలివస్తారు. ప్రతి పువ్వుకు రాను అని నామకరణం చేస్తూ, ఆ గౌరమ్మ తల్లి ఆశీస్సుల కోసం ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అక్టోబర్ 21వ తేదీ సాయంత్రం 5 గంటల నుండి స్థానిక తంపానీస్ సెంట్రల్ పార్కులో తెలంగాణ గ్రామీణ సాంప్రదాయ పండుగ బతుకమ్మను జరుపుకుంటున్నారు. కార్యక్రమ నిర్వాహకురాలు కురిచేటి స్వాతి మాట్లాడుతూ.. దసరా పండుగకు ముందు వారాంతం కావడంతో అందరూ తరలివచ్చి కార్యక్రమాన్ని జరుపుకోవాలని తెలిపారు. అధ్యక్షులు బొమ్మారెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ప్రముఖ గాయకుడు వరం లైవ్ గానం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని, కార్యక్రమానికి హాజరైన వారందరికీ రుచికరమైన భోజన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మొదటి 3 ఆకర్షణీయ బతుకమ్మలకు ప్రత్యేక బహుమతులు, ఒక అదృష్ట విజేతకు 5 గ్రాముల బంగారం అందజేస్తామని కార్యదర్శి పోలిశెట్టి అనిల్ కుమార్ తెలిపారు. మరింత సమాచారం కోసం కింది వీడియోను చూడాలని నిర్వాహకులు తెలిపారు.

# సమరశంఖం రెడీ

హైదరాబాద్, అక్టోబర్ 14 (మనం న్యూస్): తెలంగాణలో రాజకీయం కాకరేపుతోంది. ఇప్పటివరకూ ఒక లెక్క, ఇప్పటి నుంచి మరో లెక్క అన్నట్టు మారిపోయింది పొలిటికల్ సీన్. ఎన్నికల షెడ్యూల్ అలా విడుదలయ్యిందో లేదో ఒక్కసారిగా స్పీడ్ పెంచేశాయ్ పార్టీలు. గెలుపే లక్ష్యంగా దూకుడు రెట్టింపు చేశాయ్. కాంగ్రెస్, బీజేపీతో పోలిస్తే అధికార పార్టీ బీఆర్ఎస్సే స్పీడుమీదుంది. ఎలక్షన్ షెడ్యూల్ రాకముందు నుంచే కేటీఆర్ జిల్లాలను చుట్టేస్తుంటే, ఆదివారం నుంచి రంగంలోకి దిగుతున్నారు గులాబీ బాస్. అక్టోబర్ 15వ తేదీన బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రకటించడమే కాకుండా హుస్నాబాద్ సభతో సమరశంఖం పూరించేందుకు రెడీ అవుతున్నారు కేసీఆర్. కాంగ్రెస్ గ్యారెంటీలు, బీజేపీ హామీలను తలదన్నేలా బీఆర్ఎస్ మేనిఫెస్టో ఉండబోతోందంటూ ఇప్పటికే లీకులిచ్చారు కేటీఆర్. ఈసారి మేనిఫెస్టో సరికొత్తగా, ఆసక్తికరంగా ఉంటుందంటూ చెప్పుకొస్తున్నారు. అయితే, బీఆర్ఎస్ వర్గాల నుంచి అందుతోన్న సమాచారం ప్రకారం ఇప్పటికే అమలవుతోన్న పథకాలు కొనసాగించడం, వాటి పరిధిని పెంచబోతున్నట్టు తెలుస్తోంది. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో నేడు జరిగే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ పనులు శరవేగంగా జరుగుతున్నాయని స్థానిక ఎమ్మెల్యే సతీష్ కుమార్ తెలిపారు. ఇప్పటికే హెలిప్యాడ్ నిర్మాణం పూర్తయిందని, సభాస్థలి వేదిక పనులు నేటి వరకు పూర్తవుతాయన్నారు. సీఎం కేసీఆర్ సభాస్థలంలో జరుగుతున్న ఏర్పాట్లను పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే సతీష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గం సీఎం కేసీఆర్‌కు లక్కీ నియోజకవర్గమని, గతంలో 2014,2018 రెండుసార్లు హుస్నాబాద్ నుండి కేసీఆర్ ఎన్నికల ప్రచారాన్ని బహిరంగ సభ ద్వారా ప్రారంభించారని గుర్తు చేశారు. మూడోసారి హ్యాట్రిక్ దిశగా దూసుకుపోతూ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభంజనం సృష్టించబోతుందన్నారు. బహిరంగ సభ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తవుతున్నాయని మహిళలకు, వికలాంగులకు ప్రత్యేకమైన గాలరీలు ఏర్పాటు చేశామని, సభలో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరారు. కాగా కేసీఆర్ అంటే జనసునామీ. ఉద్యమ కాలం నుంచి కేసీఆర్ ప్రసంగాలకు మైమరిచిపోని వారు లేరు. ఆయన ప్రసంగాలకు విపక్ష నేతలే అబ్బురపడతారు. రెండు పర్యాయాలు జనరంజక పాలన అందించిన సీఎం కేసీఆర్‌కు మాత్రమే తెలంగాణ ప్రజలకు ఏం కావాలో తెలుసని అన్ని రాజకీయ పార్టీల్లోని కొందరు నేతల అభిప్రాయం. 'మా వాళ్ల కంటే కేసీఆర్ 30-40 ఏండ్లు ముందుంటారు. కేసీఆర్‌ను పట్టుకోవటం.. అంచనా వేయటం అసాధ్యమైన విషయం. కేసీఆర్ అమ్ములపొదిలో ఉండే అస్త్రాలు, వాటికి వచ్చే జనామోదం మేము ఇప్పుడు కాదు ఉద్యమకాలం నుంచి చూస్తూనే ఉన్నాం. కేసీఆర్‌ను తట్టుకోవటం కష్టం' అని కాంగ్రెస్‌లోని తలపండిన ఓ సీనియర్ నేత ఇటీవల వారి పార్టీ ముఖ్యనేతల సమావేశంలోనే కుండబద్దలు కొట్టారట. ఎన్నికల సమయంలో తాను ఇచ్చిన మాటకు కేసీఆర్ ఏ స్థాయిలో విలువ ఇచ్చి దాన్ని అమలు చేసేందుకు ఎంత వరకైనా వెళతాడని సదరునేత విశ్లేషించిన తీరుపై ఆ పార్టీలో ముసలం బయలుదేరిందని విస్తత ప్రచారం సాగుతున్నది. సీఎం కేసీఆర్ వ్యూహాన్ని అంచనావేయటం విపక్షాలకు అంతుచిక్కదని మరోసారి స్పష్టమైంది. తెలంగాణ ఉద్యమ సమయంలోనే కాదు తొమ్మిదిన్నర రేండ్ల పాలనలో చేపట్టిన విప్లవాత్మక చర్యలు ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులు తీసుకొచ్చాయి. 2014, 2018 ఎన్నికల్లో సీఎం కేసీఆర్ అనుసరించిన ప్రచార వ్యూహాన్నే ఈసారి ఆచరించనున్నారు. ప్రచార షెడ్యూల్ ఖరారు కావటంతో బీఆర్ఎస్‌లో జోష్ నెలకొన్నది. పార్టీ కార్యకర్తలు, నాయకులను ఎన్నికల సమరానికి సమాయత్తం చేయటంలో మంత్రుల పర్యటనలు తోడ్పాటును అందించాయి. ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ప్రజలను పూర్తిగా బీఆర్ఎస్‌వైపు మళ్లించేందుకు కేసీఆర్ తనదైన వ్యూహంతో ఎన్నికల కదనరంగంలోకి అడుగిడబోతున్నారు. కేసీఆర్ 2014 ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చారు. కాంగ్రెస్ నేతల విషప్రచారంతో ఆయన 2018లో ప్రభుత్వాన్ని 7 నెలల ముందే రద్దు చేసి ప్రజల ముందుకు వెళ్లారు. ఎవరెన్ని చెప్పినా తెలంగాణ ప్రజలు కేసీఆర్ వెంటే ఉన్నారని రెండు ఎన్నికలు నిరూపించాయి. ఇప్పుడూ అదే చరిత్ర పునరావతం అవుతుందని బీఆర్ఎస్ సహా కాంగ్రెస్ పార్టీలోని అసలైన తెలంగాణవాదులు తమ ప్రయివేట్ చర్చల్లో విశ్లేషిస్తున్నారు. 2014 ఎన్నికల సమయంలో ఆయన సరిగ్గా 15 రోజుల ముందు ప్రచారాన్ని ప్రారంభించారు. కేవలం 11 రోజుల వ్యవధిలోనే 107 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సభలు నిర్వహించి రికార్డు సష్టించారు. అలాగే 2018 ఎన్నికల సమయంలో 87 సభలు నిర్వహించారు. 2018 ఎన్నికల్లో సమయంలో ఒక రోజు (నవంబర్ 26, 2018వ తేదీన) 15 నియోజకవర్గాలను కవర్‌చేస్తూ 9 బహిరంగ సభల్లో పాల్గొని చేసిన ప్రసంగం దేశ ఎన్నికల చరిత్రలో రికార్డు సష్టించింది. ఈ నెల 15 నుంచి సీఎం కేసీఆర్ ప్రారంభించే ఎన్నికల ప్రచారాన్ని తొలి విడతగా 17 రోజులపాటు బీఆర్ఎస్ పార్టీ ఖరారు చేసింది. 17 రోజుల్లో 42 నియోజకవర్గాలు కవరవుతున్నాయి. ఇందులో గజ్వేల్ మినహా మిగితా 41 నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచార సభల్లో కేసీఆర్ పాల్గొనబోతున్నారు. నిన్నమొన్నటిదాకా కేసీఆర్‌పై ఆరోపణలు చేసిన వారికి, ప్రత్యేకించి ఆయన ఆరోగ్యంపైనా ఇష్టారీతిగా మాట్లాడినవారికి ఈ షెడ్యూల్ చూసి మైండ్ బ్లాంక్ అవుతుందని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. విపక్షాలు ఇంకా అభ్యర్థులను ఖరారు చేయకముందే తాము తొలి దశ ప్రచారం పూర్తి చేశామని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు.

## తప్పుడు ఆరోపణలు ప్రచారం చేయొద్దు

(మొదటిపేజీ తరువాయి)

పాల్పడిందన్నారు. ప్రేమ వ్యవహారం తల్లిదండ్రులకు కూడా తెలుసున్నారు. ప్రవళిక రాసిన సూసైడ్ నోట్ దొరికిందని, దాన్ని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించామన్నారు. రిపోర్ట్ ఆదారంగా శివరాంపై చర్యలు తీసుకుంటామని డీసీపీ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. శివరాం అనే వ్యక్తితో ప్రవళ్లిక ప్రేమలో ఉందని, కోస్గి మండలానికి శివరాంకు ఈ మధ్య మరో యువతితో నిశ్చితార్థం జరిగిందన్నారు. ఈ విషయం తెలిసి మనస్థాపం చెందిన ప్రవళిక ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. నిన్న ఉదయం బాలాజీ దర్శన్ హోటల్లో వీరిద్దరూ టిఫిన్ చేశారని, ఆ సీసీ టీవీ ఫుటేజ్ పరిశీలించామన్నారు. ప్రవళిక మరణానికి, పరీక్షల వాయిదాకి సంబంధం లేదన్నారు. ప్రేమ వ్యవహారమే సూసైడ్‌కు కారణమన్న డీసీపీ వెంకటేశ్వర్లు, శివరాం రాథోడ్ అనే యువకుడితో ప్రతి రోజు ఫోన్ కాల్ మాట్లాడేదన్నారు. గతరాత్రి కూడా శివరాం రాథోడ్‌తో మాట్లాడినట్లు, ఆమెతో పాటు రూంలో ఉన్న స్టూడెంట్లు తెలిపారని డీసీపీ వెల్లడించారు. 15 రోజుల క్రితమే హాస్టల్‌లో చేరిందని, ఇప్పటి వరకు ఎలాంటి పోటీ పరీక్షలు రాయలేదని స్పష్టం చేశారు. సూసైడ్ లేఖలో 'అమ్మానాన్న నన్ను క్షమించడి. నా కాళ్లు కింద పెటకుండా చూసుకున్నారు. ఫణి అమ్మానాన్నను జాగ్రత్తగా చూసుకో' అని రాసినట్లు డీసీపీ తెలిపారు. అయితే ప్రవళికది ఆత్మహత్య కాదని ముమ్మాటికీ ప్రభుత్వం చేసిన హత్యేనంటూ కాంగ్రెస్, బీజేపీ ఆరోపించాయి. విపక్షాల ఆరోపణలను బీఆర్ఎస్ తిప్పికొట్టింది. ప్రవళిక వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్య చేసుకుంటే దానికి ప్రభుత్వంపై నిందలు మోపుతున్నారని బీఆర్ఎస్ నేతలు స్పష్టం చేశారు కాంగ్రెస్, బీజేపీ శవ రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. అటు ప్రవళిక ఆత్మహత్యపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే ట్వీట్ చేశారు. హైదరాబాద్‌లో ఓ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడటం చాలా బాధాకరమని, అది ఆత్మహత్య కాదని అది హత్యే అని ఆరోపించారు. తెలంగాణ యువత నిరుద్యోగంతో విలవిల్లాడుతున్నారని తెలిపారు. ప్రవల్లిక ఆత్మహత్యకు పాల్పడడంతో విద్యార్థులు ఆందోళన చేపట్టారు. ప్రవల్లిక మృతదేహాన్ని తరలించకుండా అడ్డుకున్నారు. దీంతో విద్యార్థులకు పోలీసులకు మధ్య తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. భారీ బందోబస్తు మధ్య ప్రవల్లిక మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం, మృతదేహాన్ని స్వగ్రామం వరంగల్ జిల్లాలోని బిక్కాజి పల్లికి తరలించారు. బిక్కాజిపల్లిలో ప్రవల్లిక అంత్యక్రియలు జరిగాయి. కొందరు ప్రవళిక ఆత్మహత్యను అదనుగా భావించి ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించి, రాళ్లు రువ్వడం, ప్రభుత్వ ఆస్తులను డ్యామేజ్ చేశారనిపోలీసులు తెలిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు తెలుపుతున్న వారందరిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రవళిక మరణాన్ని రాజకీయం చేయొద్దని పోలీసులు తెలిపారు. ప్రవల్లిక ఆత్మహత్యపై 48 గంటల్లో నివేదిక ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, టీఎస్పీఎస్సీ కార్యదర్శి లను రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం హాస్టల్‌లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అభ్యర్థులు అడ్డుకోవడంతో అర్ధరాత్రి వరకు హాస్టల్‌లోనే మృతదేహం ఉండిపోయింది. విషయం తెలుసుకున్న బీజేపీ లీడర్లు ఘటనా స్థలానికి చేరుకున్నారు. బీజేపీ సీనియర్ లీడర్ లక్ష్మణ్, బండారు విజయలక్ష్మి నిరసనల్లో పాల్గొన్నారు. రాత్రి రెండు గంటల వరకు ఈ హైడ్రామా కొనసాగింది. ప్రవళిక కుటుంబానికి న్యాయం చేయాలంటూ గ్రూప్స్ అభ్యర్థులు నినాదాలు చేశారు. ఆమెకు న్యాయం చేసే వరకు అక్కడే ఉంటామని భీష్మించారు. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఆందోళనకారులతో పోలీసులు మాట్లాడుతూ నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినా వాళ్లు వెనక్కి తగ్గలేదు. పరిస్థితి చేయిదాటిపోతుండటంతో పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. నిరసనకారులను చెదరగొట్టారు. ప్రతిగా ఆందోళనకారులు పోలీసులపైకి రాళ్లు రువ్వారు. ఇలా టెన్షన్ వాతావరణంలోనే ప్రవళిక మృతదేహాన్ని పోలీసులు తరలించారు. గాంధీ ఆసుపత్రికి తరలించి పోస్టు మార్టం చేసేందుకు ఏర్పాట్లు చేశారు.

ప్రవళిక పేరు మీద ఓ సూసైడ్ నోట్ సోషల్ మీడియాలో తిరుగుతోంది. అమ్మా నన్ను క్షమించండీ అంటూ మొదలు పెట్టిన లేఖలో చాలా అంశాలు ప్రస్తావించింది. తాను నష్టజాతకురాలిని అని తన వల్ల పేరెంట్స్‌కు ఎప్పుడూ బాధలే అని చెప్పుకొచ్చింది. మీకు నేను చాలా అన్యాయం చేశానని ఎవరూ ఏడవొద్దని చెప్పిన ప్రవళిక.. తన కాలు కిందపెట్టకుండా చూసుకున్న అమ్మకు ధన్యవాదాలు చెప్పింది. అమ్మ కోసం ఏం చేయలేకపోతున్నానని క్షమించాలని కోరుతూ లేఖ ముగించింది. ఉదయాన్నే ప్రవళిక బంధువులు హైదరాబాద్ వచ్చారు. గాంధీ ఆసుపత్రిలో ఆమె మృతదేహాన్ని చూసిన తల్లి కుప్పకూలిపోయారు. ఆమెను ఓదార్చడం ఎవరి వల్ల కాలేదు. ప్రభుత్వ ఉద్యోగం తెచ్చుకొని తలెత్తుకొని వస్తుందని అనుకుంటే ఇలా విగత జీవిగా పడి ఉండటం చూసి బంధువులు కూడా తట్టుకోలేకపోయారు.

## శరన్నవరాత్రుల వేళ..

(మొదటిపేజీ తరువాయి)

గుజరాతీలు ఈ శరన్నవరాత్రులను అట్టహాసంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా సంప్రదాయ నృత్యమైన 'గర్బా' చేస్తారు. ఈ క్రమంలోనే ఉత్సవాలకు ముందు గర్బా పాట ఆధారిత ఓ మ్యూజిక్ వీడియో విడుదలైంది. ఈ పాటను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్వయంగా రాయడం విశేషం. ఎక్స్ (ట్విటర్) వేదికగా ప్రధాని మోదీ ఈ విషయాన్ని వెల్లడించారు.'గర్బో' పేరిట రూపొందించిన ఈ పాటకు బాలీవుడ్ సంగీత దర్శకుడు తనిష్క్ బాగ్చీ స్వరాలు సమకూర్చగా, గాయని ధ్వని భానుశాలీ ఆలపించారు. ఈ పాట విడుదలైందంటూ ట్విటర్లో ధ్వని ఓ పోస్ట్ పెట్టారు. దీనికి ప్రధాని మోదీ స్పందిస్తూ.. ఈ పాట రూపకల్పనలో భాగమైనవారికి కృతజ్ఞతలు తెలిపారు. ఏళ్ల క్రితం ఈ పాటను రాసినట్లు గుర్తుచేసుకుంటూ.. ఇది అనేక జ్ఞాపకాలను తిరిగి తీసుకొచ్చిందన్నారు. చాలా సంవత్సరాలుగా తాను ఏమీ రాయలేదని, అయితే.. కొన్ని రోజులుగా ఒక కొత్త గర్బా పాట రాసినట్లు చెప్పారు. ఈ నవరాత్రుల సందర్భంగా విడుదల చేస్తానని తెలిపారు.

## ప్రవళిక మృతిపై సర్వత్రా విమర్శలు

### ప్రభుత్వ తీరుకు విపక్షాల ఆందోళన

### నివేదిక ఇవ్వాలని గవర్నర్ ఆదేశాలు

హైదరాబాద్, అక్టోబర్ 14 (మనం న్యూస్): హైదరాబాద్‌లో గ్రూప్ 2 కోసం ప్రిపేర్ అవుతున్న ప్రవళిక ఆత్మహత్య రాజకీయ మలుపు తీసుకుంటోంది. అసెంబ్లీ ఎన్నికల వేళ యువతి మరణంపై రాజకీయ పార్టీలు ఘాటుగా స్పందిస్తున్నాయి. అటు నిరుద్యోగుల్లోనూ ఆగ్రహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రవళిక ఆత్మహత్యపై నివేదిక ఇవ్వాలని గవర్నర్ తమిళసై ప్రభుత్వాన్ని ఆదేశించారు. ఓ ప్రైవేటు హాస్టల్‌లో ఉంటూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న ప్రవళిక శుక్రవారం సాయంత్రం ఆత్మహత్య చేసుకుంది. ప్రవళికది వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం బిక్కాజి పల్లి. డిగ్రీ పూర్తి చేసిన ప్రవళిక రెండు సంవత్సరాలుగా హైదరాబాద్‌లోని ఉంటూ కోచింగ్ తీసుకుంటోంది. గ్రూప్2 పరీక్షలు వాయిదా పడడంతో మనస్తాపానికి గురైన ప్రవళిక హాస్టల్ రూంలో సూసైడ్ చేసుకున్నట్టు స్నేహితులు, బంధువులు చెబుతున్నారు. ఆమె పేరు మీద సూసైడ్ నోట్ కూడా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. రాత్రి హైడ్రామా మధ్య ప్రవళిక మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. రాత్రికి రాత్రే పోస్టుమార్టం పూర్తి చేశారు. వెంటనే స్వగ్రామానికి ప్రవళిక డెడ్‌బాడీని తీసుకొచ్చారు. పోలీస్ బందోబస్తు మధ్య స్వగ్రామం బిక్కాజిపల్లికి మృతదేహం చేరుకుంది. ప్రవళిక మృతదేహం గ్రామానికి చేరుకోవడంతో ఒక్కసారిగా విషాదఛాయలు అలుముకున్నాయి.

# రంగం సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

పాల్గొన్నారు. పొన్నాలతో భేటీ తర్వాత కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'బలహీన వర్గాల బలమైన గొంతుక పొన్నాలను బీఆర్ఎస్‌లోకి రావాలని ఆహ్వానించాను. సానుకూలంగా స్పందించారు. సీఎం కేసీఆర్ సూచన మేరకే వచ్చాను. సీఎం కేసీఆర్‌ను పొన్నాల కలుస్తారు. ఈనెల 16న జనగామలో జరిగే బహిరంగ సభలో పార్టీలో చేరాలని కోరాను. సీఎంను కలిశాక ఆయనే పూర్తి వివరాలు చెబుతారు. బీఆర్ఎస్‌లో పొన్నాలకు సముచిత గౌరవం ఇస్తాం. పొన్నా లపై పీసీసీ చీఫ్ చేసిన కామెంట్స్ బాధాకరం. బలహీన వర్గాల నేత వయసులో పెద్ద అలాంటి నేతపై రేవంత్‌రెడ్డి చేసిన కామెంట్స్‌ను ఛీదరించుకుంటున్నారు. పార్టీలు మారిన నేతనే నీతులు చెబుతున్నారు. 40 ఏళ్ల పని చేసిన నేతకు ఇలాంటి అవమానాలు జరిగితే ఆ పార్టీలో ఎలా కొనసాగుతారు. పొన్నాలను పట్టుకుని సచ్చేముందు అని చిల్లర మాటలు ఎలా మాట్లాడుతారు' అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్‌తో భేటీ తర్వాత పొన్నాల మీడియాతో మాట్లాడుతూ పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. రాజకీయాల్లో పదవులు కోఆర్డినేషన్ కోసం మాత్రమే. రేవంత్ లాంటి దౌర్భాగుడి గురించి నేను మాట్లాడాను. కాంగ్రెస్ పార్టీని రేవంత్ లాంటి వాళ్లు భ్రష్టు పట్టిస్తున్నారు. రేవంత్ కాంగ్రెస్‌లోకి వచ్చాక అయన ఎమ్మెల్యేగా ఎందుకు గెలవలేదు?, పార్టీలో నేనొక్కడ్నే ఓటమి పాలయ్యానా?, జానారెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ భార్య ఓడిపోలేదా?, అవమానాన్ని భరించలేకే పార్టీని వీడా. బీఆర్ఎస్‌లో చేరాలని కేటీఆర్ నన్ను కోరారు. నేడు సీఎం కేసీఆర్‌ను కలిసిన తర్వాత అన్ని వివరాలు చెప్తానని పొన్నాల పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. జనగామ బీఆర్ఎస్ టికెట్ పొన్నాలకు ఇవ్వొచ్చని ప్రచారం సాగుతోంది. ఇందులో భాగంగానే బీసీ నాయకుడ్ని కలిసినట్లు పొలిటికల్‌గా చర్చ నడుస్తోంది. పొన్నాల బీసీ నాయకుడు కావడం.. పైగా రాజకీయ అనుభవం కలిగిన నేత అయి ఉండడం బీఆర్ఎస్‌కు కలిసొచ్చే అవకాశంగా భావిస్తోంది. పైగా గత కొద్ది రోజులుగా ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిపల్లా రాజేశ్వర్‌రెడ్డి మధ్య సీటు పంచాయితీతో కేడర్ అయోమయానికి గురైంది. ఈ నేపథ్యంలో ఎన్నికల సమయానికి ఎలాంటి తలనొప్పులు వస్తాయోనని గులాబీ పార్టీ అనుమానిస్తోంది. ఈ పరిస్థితుల్లో ఎలాంటి గందరగోళం లేకుండా పొన్నాలకు సీటు ఇస్తే బాగుంటుందని బీఆర్ఎస్ ఆలోచన చేస్తోంది. ఇదలా ఉంటే పొన్నాలను బీఆర్ఎస్ లోకి రావాలని పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆహ్వానించారు. మరి ఏం జరగబోతుందో మరికొన్ని గంటల్లో తేలిపోనుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారని, నేడు సీఎంను కలిసి తర్వాత తుది నిర్ణయం ప్రకటిస్తానని పీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య పేర్కొన్నారు. కేటీఆర్ వచ్చి తనను బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారని పొన్నాల లక్ష్మయ్య తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసేందుకు రావాలని కేటీఆర్ కోరారు. రేవంత్ రెడ్డి మాటలు సిగ్గు ఉండే వారు మాట్లాడేవేనా? అని ప్రశ్నించారు. తన బ్యాక్‌గ్రౌండ్ ఏంటో రేవంత్ తెలుసుకోవాలని సూచించారు. పార్టీకి, ప్రాంతానికి చేసిన సేవలను కనుమరుగు చేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలవలేదు. జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో రేవంత్ తన పార్లమెంట్ పరిధిలో ఎన్ని సీట్లు గెలిచారని ప్రశ్నించారు. ఐకమత్యమే పార్టీ బలం.. ఈ విషయం రేవంత్ మర్చిపోయారు. రేవంత్ రెడ్డి కూడా అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయారు కదా? అని పొన్నాల లక్ష్మయ్య నిలదీశారు.



## భద్రాద్రిలో నేటి నుంచి శరన్నవరాత్రి

(మొదటిపేజీ తరువాయి)

పఠించనున్నారు. దశమి రోజున పట్టాభిషేకం, సంక్షేప రామాయణ హవనం చేయించుకునేందుకు ఆలయ అధికారులు భక్తులకు అవకాశం ఇచ్చారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ 3:30 నుంచి 4:30 గంటల వరకు జరిగే కుంకుమార్చనలో మహిళా భక్తులు పాల్గొనవచ్చు. దేవస్థాన ఆస్థాన స్థానాచార్యులు కేఈ స్థలశాయి, ఆలయ ప్రధానార్చకులు పొడిచేటి సీతారామానుజాచార్యుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరుగనున్నాయి. ఏర్పాట్లను ఏఈవోలు శ్రావణ్‌కుమార్, భవాని రామకృష్ణ, ఈఈ రవీందర్ రాజు పర్యవేక్షించనున్నారు. 28 ఆశ్వయుజ శుద్ధ పూర్ణిమ రోజు సందర్భంగా భద్రాద్రి ఆలయ సన్నిధిలో ఆలయ అధికారులు, అర్చకులు 'శబరి స్మృతియాత్ర' నిర్వహించనున్నారు. ఇదే రోజు పాక్షిక చంద్రగ్రహణం కారణంగా అర్చకులు సాయంత్రమే ఆరాధన, దర్బార్ సేవ, చుట్టు సేవను పూర్తి చేసి ఆలయ కవాట బంధనం (ఆలయ తలుపులు మూయడం) చేస్తారు. 29వ తేదీ తెల్లవారుజామున 4 గంటలకు తిరిగి ఆలయ తలుపులు తెరుస్తారు. ఆలయ సంప్రోక్షణ చేస్తారు. అనంతరం భక్తులకు స్వామివారి దర్శనభాగ్యం కలిగిస్తారు.

## కాంగ్రెస్ పార్టీ అట్టర్ ప్లాప్

(మొదటిపేజీ తరువాయి)


కడిగేదని అంటావా అని మండిపడ్డారు. గోడల మీద రాతలు రాసుకొనే బ్రతుకు నీది అని రేవంత్ రెడ్డిని విమర్శించారు. సంవత్సరానికి ఒక పార్టీ మారే వ్యక్తివి నీవు అని మంత్రి ఎర్రబెల్లి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కొండంగల్ లో చిత్తుచిత్తుగా ఓడిస్తే, మల్కాజ్గిరి నుండి పోటీ చేశావని దమ్ముంటే రంగారెడ్డి నుండి పోటీ చేయమని అన్నారు. నువ్వు రెండు సార్లు, పొన్నాల రెండు సార్లు ఓడిపోయారు.. కానీ పొన్నాలకు ఎందుకు టికెట్ ఇవ్వలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డిని నియమించినప్పటి నుండి ఘోరంగా పడిపోతుందని ఆరోపించారు. ఈ నెల 15న బీఆర్ఎస్ పార్టీ మ్యానిపెస్టో విడుదల అవుతుందని మంత్రి ఎర్రబెల్లి తెలిపారు. ఆ తర్వాత కాంగ్రెస్ మొత్తం పడిపోతుందని విమర్శించారు. సీనియర్ నాయకులు పొన్నాలను పార్టీ నుండి దూరం కొట్టడమే కాక నీచమైన మాటలు మాట్లాడుతున్నావని ఆగ్రహం వ్యక్తం చేశారు. కష్టకాలంలో కూడా 10 ఏండ్లు పార్టీని పట్టుకొని ఉన్న వ్యక్తి పొన్నాల అని అన్నారు. అలాంటి వ్యక్తిని తిట్టడం బాధాకరమని నువ్వు మధ్యలో వచ్చావ్, దందాలు చేసే బ్రోకర్ వి అని విమర్శలు గుప్పించారు.

## కుటుంబ సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో బీజేపీ ఆధ్వర్యంలో రైతు సదస్సు జరిగింది. ఈ సదస్సుల్లో కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఓట్లపై తప్ప.. తెలంగాణ అభివృద్ధిపై కేసీఆర్‌కు చిత్తశుద్ధి లేదన్నారు. కేటీఆర్‌ను సీఎం చేయడానికి ఎన్నికల్లో కేసీఆర్ వేల కోట్లు ఖర్చు చేయబోతున్నాడు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం చేస్తోన్న సాయాన్ని కేసీఆర్ కుటుంబం దోచుకుంటోంది. కేంద్రం అప్పు ఇస్తేనే కేసీఆర్ కాళేశ్వరం ప్రాజక్టును పూర్తిచేశాడు. తెలంగాణలో 11ప్రాజెక్టులు పూర్తిచేయడానికి మోదీ సర్కార్ నిధులిచ్చింది. గోదావరి, కృష్ణా నదుల అనుసంధానానికి కేసీఆర్ ఇష్ట పడడం లేదు. అనుసంధానం చేస్తే.. కాంట్రాక్టర్ల ద్వారా వేల కోట్ల రూపాయలు కమీషన్ రాదని కేసీఆర్ భయపడుతున్నాడు. రాష్ట్రంలోని ప్రాజెక్టులను కేసీఆర్ కుటుంబం ఏటీఎంగా మార్చుకుంది.చేవెళ్ల ప్రాణహిత ప్రాజెక్టు డిజైన్, పేరు మార్చి.. కేసీఆర్ ఫాంహౌస్ ఇంజినీర్‌గా మారాడు. కాళేశ్వరం ప్రాజక్టు కరెంట్ బిల్లులు, నిర్వహణ భారం ప్రజల మీదనే పడుతుంది. పంటల బీమాతోనే రైతుకు న్యాయం జరుగుతుంది. తెలంగాణ మినహా.. దేశమంతటా పంట బీమా అమలవుతుంది. బీజేపీ అధికారంలోకి రాగానే పంటల బీమా అమలు చేసి రైతులకు న్యాయం చేస్తాం. రైతు ఆదాయాన్ని రెట్టింపు చేయటమే మోదీ ప్రభుత్వం లక్ష్యం. బ్లాక్ మనీని వైట్ చేసుకునేందుకే కేసీఆర్.. ఎకరానికి కోటి సంపాదిస్తున్నానని చెప్తున్నాడు. రైతులు నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని ఆశీర్వ దించాలి. తెలంగాణలో రైతు రాజ్యాన్ని తీసుకొస్తాం అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. దక్షిణ తెలంగాణ రైతాంగాన్ని మోసం చేసిన చరిత్ర కేసీఆర్ దే అని బీజేపీ నేత బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో బీజేపీ ఆధ్వర్యంలో రైతు సదస్సులో బండి సంజయ్ మాట్లాడుతూ.. చేపల పులుసే కొంప ముంచిందని.. చేపల పులుసు తిని కృష్ణా జలాల్లో 575 టీఎంసీలు రావాల్సిన చోట 299 టీఎంసీలకే కేసీఆర్ సంతకం పెట్టారన్నారు. కేంద్రం కృష్ణా ట్రిబ్యునల్ ఏర్పాటు చేయటంతో తన బండారం బయట పడుతోందని కేసీఆర్ భయపడుతున్నారన్నారు. ఎన్నికలు అయ్యాక కేసీఆర్ రైతుబంధు బంద్ చేస్తారని.. కేసీఆర్ మాటలు నమ్మి రైతులు మరోసారి మోసపోవద్దని సూచించారు. కేంద్రం మోటార్లకు మీటర్లు ఎక్కడ పెట్టిందో బీఆర్ఎస్ చూపించాలని డిమాండ్ చేశారు. కేంద్రం పేరుతో మోటార్లకు మీటర్లు పెట్టే ప్రయత్నం కేసీఆర్ చేశారన్నారు. మోదీ రామగుండంలో వాస్తవాలు చెప్పాకనే సింగరేణి ప్రైవేటీకరణపై కేసీఆర్ వెనక్కి తగ్గారన్నారు. ఏపీ సీఎంతో కుమ్మక్కు అయి.. కేసీఆర్ దక్షిణ తెలంగాణకు ద్రోహం చేశారని ఆరోపించారు. తెలంగాణ రైతులకు న్యాయం చేసింది కేంద్రమే అని చెప్పుకొచ్చారు. నాగార్జునసాగర్‌లో ప్రస్తుతం ఒక్క చుక్క నీరు లేకపోవటానికి కేసీఆర్ కారణమన్నారు.

## ఎమ్మెల్యే రఘునందన్‌రావు సమక్షంలో బీజేపీ చేరికలు



తొగుట, అక్టోబర్ 14, మనం న్యూస్: దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు సమక్షంలో తొగుట మండలంలో పలువురు శనివారం బీజేపి పార్టీలో చేరారు. మండలంలోని చందాపూర్ గ్రామానికి చెందిన నాయకులు గ్రామ సర్పంచ్ బొడ్డు నర్సింలు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రఘునందన్‌రావు బీజేపిలో చేరిన నాయకులకు కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. పార్టీకోసం కష్టపడి రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే రఘునందన్‌రావు గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి మండల పార్టీ అధ్యక్షులు తుక్కాపూర్, తుక్కాపూర్ సర్పంచ్ చిక్కుడు ముదిరాజ్, బీజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి, విభీషణ్‌రెడ్డి, చందాపూర్ సర్పంచ్ బొడ్డు నర్సింలు పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు

- తాను సేవ చేయడు.. బిఆర్ఎస్‌ను సేవ చేయనీయడు
- బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తోట అంజిరెడ్డి



మిరుదొడ్డి, అక్టోబర్ 14, మనం న్యూస్: దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు ఓటమి భయం పట్టుకుందని బిఆర్ఎస్ మిరుదొడ్డి మండల పార్టీ అధ్యక్షులు తోట అంజిరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు తుమ్మల బాల్‌రాజులు అన్నారు. శనివారం మిరుదొడ్డి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా అధికారుల మీద అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు తగదన్నారు. దళితుల జీవితాల్లో వెలుగులు నింపే పథకం దళితబంధును నిలిపివేయాలని ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేయడం సరికాదన్నారు. తాను ప్రజలకు సేవ చేయకుండా, సేవ చేస్తున్న బిఆర్ఎస్ పార్టీపై విమర్శలు చేస్తూ ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేయడం ప్రజలను విస్మరించడమే అన్నారు. జరగబోయే ఎన్నికల్లో రఘునందన్‌రావు చేస్తున్న పనులను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇప్పటికైనా దుబ్బాక నియోజకవర్గ ప్రజలు గమనించి దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు బుద్ధి చెప్తూ బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపిపి గజ్జల సాయిలు, తెరాస నాయకులు సూకూరి లింగం, సత్యనారాయణ, సత్తయ్య, ధర్మారం బాబు, వెంకటయ్య, లింగం, మల్లయ్య, కిష్టయ్య, బైరయ్య, ఎల్లయ్యతోపాటు తదితరులున్నారు.

## సంక్షేమ పథకాలను అడ్డుకోవడం బీజేపికి సరికాదు

- బీజేపి ఏనాడూ పేద ప్రజల పక్షాన నిలువలేదు
- బీజేపి మాయమాటలు ప్రజలు నమ్మవద్దు
- బిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు పల్లె వంశీకృష్ణ



దుబ్బాక టౌన్, అక్టోబర్ 14, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను బీజేపి పార్టీ అడ్డుకోవడం సరికాదని బిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు పల్లె వంశీకృష్ణ అన్నారు. శనివారం రోజున ఎంపి క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం దళితుల కోసం దళిత బంధు, బిసిల కోసం బిసి బంధు, మైనార్టీల కోసం మైనార్టీ బంధు పథకాలను అలాగే సొంతింటి కల నెరవేర్చేందుకు సొంత జాగా ఉన్న ప్రజలకు గృహలక్ష్మి పథకం ద్వారా రూ. 3 లక్షలు అందించాలనే ఉద్దేశంతో పథకాలను ప్రవేశపెడితే దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఈ పథకాలన్నీ ఆపాలంటూ ఎలక్షన్ కమీషన్‌కు ఫిర్యాదు చేయడం బాధాకరమన్నారు. బీజేపి పార్టీ పేద ప్రజల పక్షాన ఎప్పుడూ అండగా ఉండదని దీన్నిబట్టే అర్థమవుతుందన్నారు. కేంద్రం నుండి దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా తీసుకురాని ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చేపట్టిన పనులను తానే చేశానని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల కంటే ముందే రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాలను ప్రవేశపెట్టి లబ్ధిదారులను ఎంపిక చేసిందని, కానీ ఈ పథకాలను అడ్డుకోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా పేదల పక్షాన ఎవరు నిలుస్తున్నారో ప్రజలందరికీ తెలుసని, ఎన్నికల ముందు మాయమాటలు చెప్పే పార్టీలను నమ్మవద్దని, దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలంటే ఎంపి ప్రభాకర్‌రెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలిచాడని, కారు గుర్తుకు ఓటేసి ఆయనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుండెల్లి యెల్లారెడ్డి, నాయకులు రొట్టె రాజమౌళి, బిఆర్ఎస్ యున్సిపల్ యూత్ అధ్యక్షులు భూపాల్, నాయకులు గన్నె భూంరెడ్డి, ఎంగారి రాజిరెడ్డి, దేవుని రాజు, కొత్త కిషన్ రెడ్డి, బండి రాజు తదితరులు పాల్గొన్నారు.

# సమరానికి సై

- మూడోసారి 'హుస్నాబాద్' నుండే సమరశంఖం
- బహిరంగ సభ..కేసీఆర్ బహుముఖ ఆయుధం
- జనాన్ని ఒప్పించే ప్రసంగం..మెప్పించే చాతుర్యం
- చేసింది చెప్పి ఓట్లడిగే చేవ..ఆయనంటే నమ్మకం
- విపక్షాల ఆట మొదలవ్వక ముందే జనం గుండెల్లో గులాబీ జెండా
- గులాబీ గర్జనకు సర్వం సిద్ధం
- ఏర్పాట్లను పరిశీలించిన వినోద్, సతీశ్‌కుమార్



హుస్నాబాద్, అక్టోబర్ 14, (మనం న్యూస్): ఆ గొంతు వింటే ఒక ధైర్యం..ఆయన మాట్లాడితే ఒక భరోసా..పిడికిలెత్తి నినదిస్తే ఒక ఉత్సాహం..ఆ వ్యక్తి..శక్తి..కేసీఆర్..నాయకుడికి నిర్వచనం అడిగితే కేసీఆర్ పేరొక్కటి చాలు. అందుకే తెలంగాణ ప్రజల వెనుక నిలిచాడు. వెంటనడిచారు. కేసీఆర్‌కు పదవులంటే లెక్క లేదు. అందుకే తెలంగాణ కోసం పలుమార్లు రాజీనామా పత్రమై రణగర్జన చేసారు. ఎన్నికలంటే ఎన్నడూ వెనక్కి తగ్గలేదు. ప్రతీసారి బ్యాలట్‌తో జనబాహుళ్యపు బావుటాయై మరింత పైకి లేచారు. ఎన్నికలొస్తే నా అంత కూల్‌గా ఎవరూ ఉండరు..అని కేసీఆర్ మాత్రమే చెప్పగలరు. అలా ఉండగలరు కూడా. తెలంగాణ ప్రజలపై ఆయన చెక్కుచెదరని నమ్మకం, ప్రజలకు ఆయనపై అచంచల విశ్వాసం. అంతులేని అభిమానం. అధికారిక సమావేశాల్లో రాజనీతి జ్ఞుడిగా విషయ పరిజ్ఞానంతో మాట్లాడే కేసీఆర్..ఎన్నికల సమరాంగణంలో బక్కపలచని యుద్ధభేరిగా మారిపోతారు. బహిరంగ సభ..కేసీఆర్ బహుముఖ ఆయుధం. అందుకే ఒక్కో బహిరంగ సభ ఒక జనసునామీ. ఆ సభల్లో కేసీఆర్ మాటలు ప్రత్యర్థుల పై మరపిరంగులై పేలనున్నాయి. తెలంగాణ రాష్ట్రాన్ని స్వప్నించి, సాధించిన కేసీఆర్ రెండు పర్యాయాలు రాష్ట్రాన్ని బంగారుతునకగా మార్చారు. మూడో మలుపులో గెలుపు పిలుపు కోసం మరోసారి కేసీఆర్‌కు సెంటిమెంట్ అయిన లక్ష్మి నియోజకవర్గం హుస్నాబాద్ నుండి రణన్నినాదం చేయబోతున్నారు. వరుసగా రెండుసార్లు హుస్నాబాద్ నుంచే ప్రచారాన్ని మొదలుపెట్టి విజయఢంకా మోగించిన గులాబీ అధినేత ఈ సారి కూడా హుస్నాబాద్ నుండే రథారూఢుడై కదలనున్నారు. చెప్పింది చేసే కేసీఆర్...చేసిందీ, చేయబోయేదీ చెప్పబోతున్నారు. నేడు సీఎం కేసీఆర్ హుస్నాబాద్‌కు వస్తున్న సందర్భంగా హుస్నాబాద్ గులాబీ మయమైంది. ఎక్కడ చూసినా గులాబీ సందడి కనిపిస్తోంది. సీఎం కేసీఆర్ సాయంత్రం 4 గంటలకు హైదరాబాద్ నుండి హెలికాప్టర్‌లో హుస్నాబాద్ చేరుకొని బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. అంతకుముందు హైదరాబాద్‌లోని తెలంగాణభవన్‌లో బీఆర్ఎస్ అభ్యర్థులకు బీ-ఫాంలు అందజేస్తారు. బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటించనున్నారు. సిఎం హుస్నాబాద్ బహిరంగ సభకు వస్తున్న సందర్భంగా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసారు. సుమారు లక్ష మంది ఈ సభకు హాజరవ్వనున్నారు. హుస్నాబాద్ పట్టణ శివారులోని సబ్‌స్టేషన్ పక్కన సభను ఏర్పాటు చేసారు. హెలిప్యాడ్ నిర్మాణం పూర్తయింది. బహిరంగ సభ కోసం అతిపెద్ద వేదికను ఏర్పాటు చేసారు. పార్కింగ్ స్థలాలను కూడా ఏర్పాటు చేసారు. పోలీస్‌శాఖ భారీ బందోబస్తు నిర్వహిస్తోంది. సభకు హాజరయ్యే వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. శనివారం సభ ఏర్పాట్లను రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ పర్యవేక్షించారు.

### అందరి దృష్టి హుస్నాబాద్ వైపే

తెలంగాణ రాష్ట్రానికి ఈశాన్య ప్రాంతమైన హుస్నాబాద్ కేసీఆర్‌కు సెంటిమెంట్, లక్ష్మి నియోజకవర్గం అవ్వడంతో 2014, 2018 లోనూ ఎన్నికల ప్రచారాన్ని హుస్నాబాద్ నుండే ప్రారంభించి విజయఢంకా మోగించారు. ఈ సారి కూడా హుస్నాబాద్ నుండే ఎన్నికల ప్రచారం ప్రారంభించనుండటంతో రాష్ట్ర రాజకీయ వర్గాల దృష్టి హుస్నాబాద్ వైపు మళ్లింది. సీఎం హుస్నాబాద్ వేదికగా ఏమి సందేశం ఇస్తారో అనే విషయంపై ఆసక్తి నెలకొంది. ఆయన ఎన్నికల మేనిఫెస్టోలోని అంశాలతో పాటు గడిచిన పదేళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమంతో పాటు ప్రతిపక్షాలపై పదునైన విమర్శలు చేసే అవకాశం ఉంది.

### హుస్నాబాద్ గులాబీలో జోష్

సీఎం కేసీఆర్ ఎన్నికల తొలి ప్రచార సభ నేపథ్యంలో హుస్నాబాద్ నియోజకవర్గ గులాబీ పార్టీలో జోష్ నెలకొంది. ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ ఆధ్వర్యంలో గులాబీ శ్రేణులు ఉత్సాహంగా కదం తొక్కుతున్నాయి. సీఎం సభకు జనసమీకరణకు గత మూడు రోజుల నుండి పార్టీ వర్గాలు కసరత్తు చేస్తున్నాయి. మండలాల వారిగా గ్రామాల వారిగా జనసమీకరణకు లక్ష్యాలు నిర్ధేశించారు. వాహనాలు ఏర్పాటు చేసారు. బతుకమ్మ, కోలాటలు, డప్పు చప్పుళ్లు, నృత్యాలతో ఉత్సాహంగా సభకు వచ్చేందుకు ఏర్పాట్లు చేసారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్ కుమార్ నాయకత్వంలో గులాబీ పార్టీ బలంగా ఉంది. పెద్ద ఎత్తున అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు గడిచిన పదేళ్లలో జరిగాయి. ఈ అంశాలు సీఎం కేసీఆర్ సభలో ప్రసంగించే అవకాశం ఉంది. గడిచిన పదేళ్లలో గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిందని, గోదావరి జలాలతో నియోజకవర్గం సస్యశ్యామలం అయ్యింది.

### రాజకీయంగా గులాబీదే అధిపత్యం

హుస్నాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉంది. ఇక్కడి నుండి ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ 2014 లో మొదటిసారి 34 వేల మెజార్టీతో, 2018 లో రెండవసారి 70 వేల మెజార్టీతో విజయం సాధించారు. కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడైన మాజీ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతరావు తనయుడైన వొడితల సతీశ్‌కుమార్ ఇక్కడి నుండి ప్రాతినిధ్యం వహిస్తుండటం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. వివాద రహితుడిగా, మృదుస్వభావిగా, మంచి ప్రజాప్రతినిధిగా, మచ్చలేని నేతగా సతీశ్‌కుమార్‌కు పేరుంది. తెలంగాణ ఉద్యమ సమయం నుండి హుస్నాబాద్‌లో గులాబీ పార్టీ తన ప్రభావాన్ని చాటుతూ వస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో తన ప్రభావం చూపుతూ వస్తోంది. మెజారిటీ ప్రజాప్రతినిధులు గులాబీ పార్టీ వైపే ఉన్నారు. మూడోసారి కూడా భారీ మెజారిటీ విజయం దిశగా సతీశ్‌కుమార్ దూసుకుపోతున్నారు. పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు ఆయన కృషి చేసారు. ఇంకా ప్రత్యర్థి పార్టీల అభ్యర్థుల ఖరారు కాకముందే ఎమ్మెల్యే సతీశ్ ప్రజలతో మమేకమై ప్రచారంలో దూసుకుపోతున్నారు. సీఎం కేసీఆర్ సభతో గులాబీ పార్టీలో మరింత జోష్ వస్తుందని భావిస్తున్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి పరితపించే వ్యక్తి ఎమ్మెల్యే రఘునందన్‌రావు

- లబ్ధిదారులను ఎంపిక చేయకుండానే బిఆర్ఎస్ బూటకపు మాటలు
- నిరుద్యోగులు, పేద ప్రజల జీవితాలతో బిఆర్ఎస్ చెలగాటం
- బీజేపి మున్సిపల్ అధ్యక్షులు కిష్టమ్మగారి సుభాష్‌రెడ్డి




దుబ్బాక టౌన్, అక్టోబర్ 14, మనం న్యూస్: దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావుపై తప్పుడు మాటలు మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని దుబ్బాక మున్సిపల్ అధ్యక్షులు కిష్టమ్మగారి సుభాష్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్ అన్నారు. శనివారం రోజున దుబ్బాక పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఎల్లప్పుడూ దుబ్బాక అభివృద్ధే తన ధ్యేయంగా పని చేస్తున్న ఎమ్మెల్యేపై బిఆర్ఎస్ నాయకులు కావాలనే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఆపాలంటూ ఎమ్మెల్యే ఫిర్యాదు చేశారని బదనాం చేయడం సరికాదన్నారు. దళితబంధు ప్రారంభించినపుడు వందమందికే ఇచ్చారని, రెండో విడత దళితబంధు ద్వారా ఇంత వరకు ఏ ఒక్క లబ్ధిదారుడిని కూడా ఎంపిక చేయలేదన్నారు. బిసిబంధు పథకం కూడా ఒక బూటకమని, గ్రామానికి ఇద్దరు కూడా పథకం ద్వారా లబ్ధి పొందలేదన్నారు. గృహలక్ష్మి లబ్ధిదారులు ఎవరు ఇంత వరకు ప్రజలకు తెలియదని, ఎన్నికల ముందే లబ్ధిదారులను ఎంపిక చేస్తే గ్రామ పంచాయతీ నోటీస్ బోర్డులపై వారి పేర్లు ఎందుకు ప్రకటించలేదో తెలపాలన్నారు. ఎన్నికల కోడ్ రాగానే దొంగచాటున తెరాస నాయకులకు లబ్ధి చేకూరాలనే ఉద్దేశంతో ఈ పథకాలను అమలుపరచాలని చూస్తున్నారనీ, పేద ప్రజల పట్ల బిఆర్ఎస్‌కు చిత్తశుద్ధి లేదన్నారు. నిజంగా లబ్ధిదారులను ఎంపిక చేసి ఉంటే స్థానిక శాసనసభ్యుడైన రఘునందన్‌రావును ఎందుకు పిలువలేదన్నారు. దళితులను, బిసిలను బీజేపి పార్టీకి దూరం చేయాలనే కుట్రపూరిత ఆలోచన కనబడుతుందని, బిఆర్ఎస్ చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మేందుకు ఎవరు కూడా సిద్ధంగా లేరన్నారు. గ్రూప్ - 2 పరీక్ష రద్దయి హైదరాబాద్‌లో ఒక విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంటే దొంగచాటున పోలీసులను పెట్టి విద్యార్థులను చెదరగొట్టింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఇటు నిరుద్యోగులను, అటు పేద ప్రజల జీవితాలతోనూ ఆడుకుంటున్న ఈ బిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పి రానున్న రోజుల్లో జరగబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అంబటి శివకుమార్ గౌడ్, బిసి మోర్చ ఉపాధ్యక్షులు పుట్ట షాదుల్ స్వామి, సుంకోజి ప్రవీణ్, పగుడాల నరేందర్, కిష్టమ్మగారి నరేష్‌రెడ్డి, మరాటి బాబు, రమణారెడ్డి, యాదగిరి, సంజీవులు, సప్తగిరి, బాచి తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారం కాదు.. పతనమే

- భూనిర్వాసితులు, ప్రతిపక్షాలపై పెట్టిన కేసులను విత్‌డ్రా చేసుకోవాలి
- సంక్షేమ పథకాలన్నీ బీఆర్ఎస్ నేతలకే
- ప్రవళికది ప్రభుత్వ హత్యే
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి




హుస్నాబాద్,అక్టోబర్ 14,(మనం న్యూస్): బీఆర్ఎస్ నిర్వహించే ప్రచార సభ నుండే కేసీఆర్ పతనం ప్రారంభమవుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి అన్నారు. పట్టణ కేంద్రంలోని బీజేపీ కార్యకర్తలతో కలిసి శనివారం బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రతి సారి ఎన్నికల్లో హుస్నాబాద్ సెంటిమెంట్ అంటూ ఇక్కడి నుండే ప్రచారం మొదలుపెడుతారు కానీ ఇక్కడ అభివృద్ధి మాత్రం చేయరా అంటూ ఆయన ప్రశ్నించారు. సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్‌లాగా హుస్నాబాద్‌ను ఎందుకు అభివృద్ధి చేయలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేసారు. అభివృద్ధిలో వెనుకపడ్డది శాసనసభ్యుడికి కనబడుతలేదా అంటూ ఆయన ప్రశ్నించారు. పదేండ్లలో ఎన్నో ప్రాజెక్టులు కట్టారు కానీ సిద్దిపేట జిల్లాలో కూడా రంగనాయకసాగర్, కొండపోచమ్మ, మల్లన్నసాగర్ ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసారు అన్నారు. గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదో హుస్నాబాద్ ప్రాంత ప్రజలకు కేసీఆర్ సమాధానం చెప్పాలన్నారు. ఎటువంటి కాలువలు తీయకుండానే గౌరవెల్లి ప్రాజెక్టు ట్రయల్‌రన్ చేసి ప్రజలను మభ్యపెడుతున్నారని ఆయన ఆరోపించారు. భూనిర్వాసితులను అర్ధరాత్రి పోలీసులతో దాడి చేపించి రైతులకు సంకెళ్లు వేసిన చరిత్ర బీఆర్ఎస్‌ది అన్నారు. నిర్వాసితులు, ప్రతిపక్షాల పైన అక్రమంగా పెట్టిన కేసులను ప్రభుత్వం వెంటనే విత్‌డ్రా చేసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. గొడవకు కారణమైన బీఆర్ఎస్ నాయకుల పై పోలీసులు ఎందుకు కేసులు నమోదు చేయలేదన్నారు. కేసులను విత్‌డ్రా చేసుకోకపోతే ఎమ్మెల్యే ఈ ప్రాంతంలో తిరిగే ప్రసక్తే లేదన్నారు. హుస్నాబాద్ అభివృద్ధి పై ఏ గ్రామంలోనైనా చర్చకి సిద్ధమే అన్నారు. బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు దళితబంధు, గృహాలక్ష్మి, పథకాలన్నీ బీఆర్ఎస్ నేతలకే ఇస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారని ఆయన తెలిపారు. బీజేపీ ప్రభుత్వం వచ్చాక అర్హులకే సంక్షేమ పథకాలు అందజేస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రవళికది ఆత్మహత్య కాదు...ప్రభుత్వ హత్యేనని ఆయన ఆరోపించారు. నేడు జరిగే సభలో ప్రవళిక ఆత్మ శాంతి కోసం బీఆర్ఎస్ నాయకులు రెండు నిమిషాలు మౌనం పాటించాలని ఆయన కోరారు. నిర్వాసితుల, ప్రతిపక్ష నాయకుల పై పెట్టిన కేసులను విత్‌డ్రా చేసుకోకపోతే సీఎం కేసీఆర్ సభను అడ్డుకుంటామన్నారు. ఈ సమావేశంలో హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు, మండల పార్టీ అధ్యక్షుడు చెక్కబండి విద్యాసాగర్, చిగురుమామిడి మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కౌన్సిలర్‌లు దొడ్డి శ్రీనివాస్, కోమటి స్వర్ణలత, బిజేవైయమ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మగాని సతీశ్, జిల్లా అధికార ప్రతినిధి రామంచ మహేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు మాచర్ల కుమార్‌గౌడ్, ప్రధాన కార్యదర్శులు, నాయకులు కోమటి సత్యనారాయణ, అక్కు శ్రీనివాస్, గణేశ్, వంగర మల్లేశం, తదితరులున్నారు.

## నేటి నుండి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

- ఉత్సవాలకు సర్వం సిద్ధం
- శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షులు కర్ణాకర్





మిరుదొడ్డి, అక్టోబర్ 14, మనం న్యూస్: అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే అని శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవ కమిటీ అధ్యక్షులు కర్ణాక ర్ అన్నారు. శనివారం మిరుదొడ్డి విలేకర్లతో ఆయన మాట్లాడుతూ శ్రీ దుర్గామాత అమ్మవారి ప్రతిష్ట కోసం మండపాన్ని ఏర్పాటు చేయ డం జరిగిందన్నారు. ఈనెల 15 నుండి 24 వరకు జరిగే దేవి శరన్న వరాత్రి ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృప కు పాత్రులు కావాలన్నారు. ఈనెల 15న స్వర్ణాలంకృత దేవిగా, బాల త్రిపుర సుందరి దేవిగా, 16న గాయత్రి దేవిగా, 17న లలిత త్రిపుర సుందరి దేవిగా, 18న అన్నపూర్ణ దేవిగా, 19న మహాలక్ష్మి దేవిగా, 20న సరస్వతి దేవిగా, 21న భువనేశ్వరి దేవిగా, 22న దుర్గా భవాని దేవిగా, 23న శ్రీ రాజరాజేశ్వరి దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వనుందన్నారు. కావున భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవాలన్నారు.

## ముదిరాజులను బిసి-ఏలో చేర్చాలి



హుస్నాబాద్, అక్టోబర్ 14, (మనం న్యూస్): రాబోయే రో జుల్లో ముదిరాజు లను బిసి-డి నుండి బిసి-ఏ గ్రూపులో చేర్చ డానికి ఏవరు ముందుకు వస్తారో వారికే తమ మద్దతు ఉంటుందని తెలంగాణ ము దిరాజ్ మహాసభ మత్స్యకారుల విభాగం, ముదిరాజ్ రాష్ట్ర అధ్యక్షు డు మందా నగేష్ అన్నారు. ప ట్టణ కేంద్రంలోని ముదిరాజ్ సంఘ భవనంలో నియోజకవర్గ నాయకులతో కలిసి ఆయన మీడియా సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ 60 లక్షల మంది ముదిరా జ్‌ల ఆత్మగౌరవాన్ని తన కాలిగోటితో స మానంగా అనుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌ను గద్దె దించడానికి ముదిరాజులు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. 60 లక్షల మంది ఉన్న ముదిరాజులకు ఒక్క సీటు కూడా బీఆర్ఎస్‌కేటాయిం చకపోవడం బాధకరమన్నారు. దీని ఫలితం సీఎం కేసీఆర్‌కు పక్కా కనపడుతుందన్నా రు. మిగతా రాజకీయ పార్టీలు బీజే పీ, కాంగ్రెస్‌లు ముదిరా జులకు 11 సీట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేసారు. 11 సీట్లు ఏవరూ కేటాయిస్తే వాళ్లకు తమ మద్దతు ఉంటుందన్నారు. బీజేపీ ఎన్నికల ప్రచారక మిటీ చైర్మన్, ఎమ్మెల్యే ఈటేల రాజేందర్‌కు కూడా వినతి పత్రాన్ని అందజే యడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల అధ్యక్షులను నియ మించడం తోపాటు వారికి నియామకప త్రాలను ఆయన అందజేసారు. ఈ సమావేశంలో ముదిరాజు సంఘం నాయకులు, తదితరులున్నారు.

# గ్రామాల నుండి 200 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక

- ముదిరాజ్, వడ్డెర, వీర ముష్టి సంఘాల యువత, మహిళలు, మాదిగ కుల సంఘ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక
- వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన సంఘాల నాయకులు
- పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క



ములుగు, అక్టోబర్ 14, మనం న్యూస్ : గోవిందరావుపేట మండల చల్వాయి పస్రా గ్రామాల్లో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకష్ణ, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పులుగుజ్జు వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి తేళ్ల హరిప్రసాద్, గ్రామ అధ్యక్షులు వేల్పుగొండ ప్రకాష్, బద్దం లింగారెడ్డి ఆద్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేయగా అట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క విచ్చేసి వివిధ కుల సంఘాల నుండి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చేవారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ప్రజా సమస్యల్లో నిత్యం పోరాటం చేస్తూ, ప్రజల కష్టాలను తీర్చాలని ఒక ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేగా అధికార పార్టీపై పోరాటం చేస్తూనే ఉన్నానని, నిత్యం ప్రజా కష్టాల్లో ప్రజలకు అండగా నిలబడి కరోనా కాలంలో, వరదల వల్ల నష్టపోయిన బాధితులకు సహాయం అందిస్తూ, ములుగు ప్రాంత సమస్యలపై పోరాడుతూనే ఉన్నానని అన్నారు. ప్రతి క్షణం కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం శ్రమిస్తూ ఉన్నానని, అలాగే ఇప్పుడు అధికార పార్టీలో ఉండి అత్యున్నత పదవులు పొందినా కూడా ప్రజల కష్టాలను పట్టించుకోలేదని, ఇప్పుడు ఎన్నికల సమయం రాగానే ఓట్ల కోసం నాటకాలాడుతు మోసం చెయ్యడానికి వస్తున్నారని అన్నారు. కరోనా సమయంలో కానీ, వరదల సమయంలో కానీ, వడ్ల కొనుగోలు విషయంలో కానీ ఏ రోజు ప్రజల్లోకి రాని నేతలు ఈ రోజు వచ్చి ఓట్ల కోసం డ్రామాలాడుతున్నారని అన్నారు. పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ, పేదల పక్షాన నిలబడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, గహలక్ష్మి పథకం కోసం అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఇల్లు ఇవ్వాలని అన్నారు. దళిత ముఖ్యమంత్రి అని చెప్పి యావత్తు తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేశారని, 1200 మంది విద్యార్థుల ఆత్మ బలిదానం వల్ల వచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని కల్వకుంట్ల కుటుంబం గద్దెనెక్కి రాష్ట్రాన్ని దోచుకుతిన్నారని, ఇంటికో ఉద్యోగం, కేజీ టూ పీజీ ఉచిత నిర్బంద విద్య, దళితులకు 3 ఎకరాల భూమి ఇస్తా అని, అర్హులైన అందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తానని నమ్మించి మోసం చేశారని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఎన్నో సంక్షేమ పథకాలు పేదలకు చేరువయ్యాయని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరా జల ప్రభ ద్వారా బోర్లు, పంట రుణాలు, లక్ష రూపాయల రుణమాఫీ, ఫీజు రీ అంబర్స్మెంట్, ఆరోగ్య శ్రీ, ఉచిత విద్యుత్, ప్రాజెక్టులు, కల్వర్టులు, పాఠశాలలు, కళాశాలలు అన్ని కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే జరిగాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించడానికి వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి విచ్చేసిన వారికి అందరికీ నా తరుపున కతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు. ఈ రోజు వివిధ కుల సంఘాల నుండి 200 కుటుంబాలకు పైగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని పార్టీ పోరాటాలలో భాగం అయినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల జిల్లా నాయకులు, మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకురాల్లు మరియు కార్యకర్తలు తదితర నాయకులు పాల్గొన్నారు.

## వచ్చే సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు

- బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా



జిడబ్ల్యూఎంసీ, అక్టోబర్ 14, మనం న్యూస్ : ఈ నెల 16 వ తేదీ (సోమవారం) జి డబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు, సిబ్బంది ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున రద్దు చేస్తున్నట్లు, ఇట్టి విషయాన్ని గమనించి నగర ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు జిడబ్ల్యూఎంసీ కార్యాలయానికి రాకూడదని ఆయన కోరారు.

## బిఆర్ఎస్‌లో చేరిన దాసరిపల్లి యువత



నర్సంపేట రూరల్, అక్టోబర్ 14, మనం న్యూస్ : నర్సంపేట రూరల్ దాసరిపల్లి గ్రామానికి చెందిన యువత 12 మంది నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో శనివారం బిఆర్ఎస్ పార్టీ లో చేరినారు. పార్టీలో చేరిన వారిలో అనిల్, జైపాల్, రాజు, మహేశ్, అభినేశ్, రాకేష్, పవన్, రాజు, జయరాం, బాలరాజు, రాజిరెడ్డి ఉన్నారు. వీరిని స్థానిక నాయకులు కర్ణాకర్ (మార్కెట్ డైరెక్టర్) పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిక్షపతి, మహేందర్ పాల్గొన్నారు.

## మతుని కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి ఎర్రబెల్లి



రాయపర్తి, అక్టోబర్ 14, మనం న్యూస్: వరంగల్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండలం శివరామాపురం (అర్అండ్అర్ కాలనీ) గ్రామం సుభాష్ తండాలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య జగన్ తండ్రి భూక్య ఛత్రు నాయక్ ఇటీవల మరణించగా, శనివారం రోజు వారి ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివద్ధి ఆర్డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యాయత్నం చేసుకున్న వారిని పరామర్శించిన ఎమ్మెల్యే నరేందర్



వరంగల్ మట్టెవాడ, అక్టోబర్ 14, మనం న్యూస్ : వరంగల్ తూర్పు యోజకవర్గానికి చెందిన గడల రమేష్ తోపాటు మరో ముగ్గురు క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకొని ఎంజిఎంలో చికిత్స పొందుతున్న సందర్భంగా వరంగల్ఎం తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఎంజజీఎం వెళ్లి వారిని పరామర్శించి వైద్యులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఆత్మహత్యయత్నం చేసుకోవడానికి గల కారణాలను తెలుసుకుని అధైర్య పడొద్దని అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

## టిఎస్పిఎస్సి పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ..

- కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన అఖిలపక్ష పార్టీల నాయకులు



హనుమకొండ, అక్టోబర్ 14, మనం న్యూస్ : టిఎస్పిఎస్సి పై రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం వల్ల రాష్ట్రంలో విద్యార్థి యువజన వర్గాలు తీవ్ర నిరాశలో కూరుకుపోయారని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం టిఎస్పిఎస్సి నిర్లక్ష్యంపై అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం ఇవ్వడానికి వెళుతుండగా పోలీసులు లోపలికి వెళ్లకుండా అడ్డుకోగా వినతి పత్రాన్ని గేటుకు పెట్టడం జరిగింది. అనంతరం నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ విద్యార్థులకు, యువతకు మద్దతుగా నిలవాలని అన్నార్ ప్రస్తుత బోర్డు చైర్మన్‌తో సహా సభ్యులను తొలగించి టిఎస్పిఎస్సి చట్టంలో పేర్కొన్న నిబంధనల ప్రకారం కొత్త సభ్యులని నియమించాలని పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను సంపూర్ణంగా ప్రక్షాళన చేయాలని డిఎస్సి పోస్టుల సంఖ్యను ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించిన విధంగా 13500 కు పెంచాలని బ్యాక్ లాగ్ పోస్టులు కాకుండా అదనంగా పరీక్షల రద్దుకు పబ్లిక్ సర్వీస్ కమిషన్ బాధ్యత వహించి పరీక్షలు రాసిన అభ్యర్థులకు మూడు లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల నియోజక వర్గ బాధ్యులు ఇనగాల వెంకట్రామిరెడ్డి, అఖిలపక్ష నాయకులు అప్పారావు, మేకల రవి, కరే బిక్షపతి, టిడిపి, బిఎస్పి, సిపిఎం పార్టీల నాయకులు నాయిని లక్ష్మా రెడ్డి, రహీమున్నిసా బేగం, రాహుల్ రెడ్డి, పల్లకొండత సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం



చిల్పూర్, అక్టోబర్ 14, మనం న్యూస్: మండల కేంద్రంలోని శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామివారి వార కల్యాణాన్ని ఆలయ ప్రధాన అర్చకులు రవీందర్ శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కష్ణమాచార్యుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. జనగామ జిల్లా నలుమూలల నుండే కాకుండా వివిధ సుధూర ప్రాంతాల నుండి హాజరైన భక్త దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి శనివారం స్వామివారి వార కల్యాణంలో భాగంగా శనివారం ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో స్వామివారి వార కళ్యాణాన్ని వేద పండితుల మంత్రోచ్చారణలతో కనుల పండుగగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి వారి వార కళ్యాణాన్ని పురస్కరించుకొని ఆలయ పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరై కళ్యాణాన్ని తిలకించారు. పరిసర గ్రామాలకు చెందిన భక్తులే కాకుండా హనుమకొండ, జనగామ జిల్లాలకు చెందిన భక్తులు హాజరైనారు. కళ్యాణానికి హాజరైన భక్తులకు కటికనేని వైదేహి జ్ఞాపకార్థం ఆమె కుమారుడు కటికనేని ప్రవీణ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారిని లక్ష్మీ ప్రసన్న, అభివద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది రమేష్, వీరన్న, విశాల్, కష్ణ ,శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ జిల్లా జట్టు ఎంపిక




కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 14, మనం న్యూస్ : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ క్రీడ పోటీలను సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేటలో ఆదివారం నుంచి జరుగుతుంది. ఈ రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్ళనున్న వరంగల్ ఫుట్ బాల్ బాలికల జట్టు క్రీడాకారులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ వరంగల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ బరుపాటి గోపి రిపోర్ట్ చేశారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ వరంగల్ ఫుట్ బాల్ బాలికల జట్టుకు క్రీడలకు సంబంధించిన పలు సూచనలతో పాటు క్రీడాస్ఫూర్తి తో క్రీడలలో పాల్గొన్ని రాష్ట్ర స్థాయి వరంగల్ జిల్లా జట్టు విజయకేతనం ఎగురవేయాలని క్రీడాకారులతో తెలపడం జరిగింది. జట్టులోని క్రీడాకారుల వివరములు యన్ భువన, యన్ స్వాతి, జే అను, జే మయూరి, జి ఐశ్వర్య, జే మాధురి, జి అరణ్య, జి నిహారిక, బి ఇందు, యస్ వైష్ణవి, యం శ్రీజ, కే మౌనిక, జి వైష్ణవి, టీ.కెపా, పి శ్రీజ, టీమ్ కోచ్ జి ప్రేమ్ ప్రసాద్ రావు, టీమ్ మేనేజర్ గా జ్యోతి ఉన్నారు.

## వర్ధన్నపేట నియోజకవర్గ పాస్టర్స్ మద్దతు ఎమ్మెల్యే అరూరికే

- మూడోసారి లక్ష మెజార్టీతో విజయం సాధించాలని ప్రత్యేక ప్రార్థనలు చేసిన పాస్టర్స్
- పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే అరూరి





వరంగల్ రూరల్, అక్టోబర్ 14, మనం న్యూస్ : బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్‌కి వర్ధన్నపేట నియోజకవర్గ పాస్టర్స్ తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే అరూరి రమేష్ మూడోసారి లక్ష మెజారిటీతో విజయం సాధించాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అభివద్ధిలో అగ్ర భాగాన నిలపడమే లక్ష్యంగా గత రెండు పర్యాయలనుండి పని చేస్తున్నానని తెలిపారు. 2014, 2018 ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలిపించిన వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోలేనిదని అన్నారు. మరోసారి సేవ చేసేందుకు మీ ముందుకు వచ్చానని తమ ఇంటి బిడ్డగా నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ పాస్టర్స్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేటలో బిఆర్ఎస్ అభ్యర్థి ఆరూరి రమేష్ ప్రలోభాల పర్వం



పర్వతగిరి, అక్టోబర్ 14, మనం న్యూస్ : పర్వతగిరి మండలం చింత నెక్కొండ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఫోటోతో లంచ్ బాక్సులు, వాటర్ బాటిల్స్, డప్పులు, బ్యాగులు పంపిణీ కి సిద్దంగా ఉండగా పక్కా సమాచారంతో ఎలక్షన్ ఫ్లయింగ్ స్క్వాడ్ దాడులు నిర్వహించి డప్పులు 40, వాటర్ బాటిల్స్ 75, బ్యాగులు 79, టిఫిన్ బాక్స్‌లు 72 సీజ్ చేసింది.

## నూతన సిపికి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ సిక్తా పట్నాయక్



వరంగల్, అక్టోబర్ 14, మనం న్యూస్ : వరంగల్ పోలీస్ కమిషనర్‌గా నిన్న బాధ్యతలు స్వీకరించిన అంబర్ కిషోర్ ఝా ను శనివారం నాడు జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ సీపీ కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే ను అందజేశారు. ఈ సందర్భంగా నూతన సిపికి కలెక్టర్ హదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించడానికి ఉన్నత అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన కలెక్టర్ కు సూచించారు.

## పోలీస్ కమిషనర్‌ను కలిసిన కలెక్టర్ ప్రావీణ్య

- పూల మొక్క అందజేత



వరంగల్, అక్టోబర్ 14, మనం న్యూస్ : నగర పోలీస్ కమిషనర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన అంబర్ కిషోర్ ఝా ను వరంగల్ కలెక్టర్ పి ప్రావీణ్య శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## తెలంగాణ సంస్కతి సంప్రదాయాలకు ప్రతీక, ప్రకతి పండుగ బతుకమ్మ

- మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



వరంగల్, అక్టోబర్లం 14, మనం న్యూస్: తెలంగాణ సంస్కతి, సంప్రదాయాలకు ప్రతీక, ప్రకతి పండుగ బతుకమ్మ పండుగను ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. తెలంగాణ ఆడపడుచులకు మంత్రి ఎంగిలి పూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ సంస్కతి, సాంప్రదాయలకు బతుకమ్మ పండుగ ప్రతీక, ప్రకతి ఒడిలో పూచే పుష్పాల పండుగ పూలను పూజించి, ప్రకతిని ప్రేమించే గొప్ప పండుగ ప్రభుత్వమే ప్రజల పండుగలను నిర్వహించే గొప్ప సంస్కతిని సీఎం కెసిఆర్ ప్రారంభించి కొనసాగిస్తున్నారు. ముఖ్యమైన పండుగలకు ప్రజలకు కానుకలు ఇచ్చి పండుగలు నిర్వహిస్తున్నారు. తొమ్మిది రోజుల పాటు తీరొక్క పూలతో జరుపుకునే ఈ గొప్ప పండుగ సందర్భంగా తెలంగాణ ఆడబిడ్డలందరికి బతుకమ్మ పండగ శుభాకాంక్షలు తెలిపారు.

## నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝ



హనుమకొండ, అక్టోబర్ 14, మనం న్యూస్ : నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు, సామాజికవేత్త ఈవి శ్రీనివాస్ రావు, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా పాలకవర్గ సభ్యులు డాక్టర్ మాగంటి శేషుమాదవ్, తానా అధ్యక్షులు డాక్టర్ పి ప్రవీణ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలియచేసినారు. అనంతరం బదిలీ పై వెళ్తున్న వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్, నిమర్యాదపూ ర్వకంగా కలిసి వరంగల్‌కు చేసిన సేవలకు ఆత్మీయ వీడ్కోలు పలికారు.

# యూనియన్ బ్యాంక్ ఏటీఎంలో చోరీ

- చేధిస్తామన్న ఎస్ఐ స్రవంతి



కోటపల్లి, అక్టోబర్ 14, (మనం న్యూస్): మండల కేంద్రంలోని మెయిన్ రోడ్‌లో ఉన్న యూనియన్ బ్యాంకు పక్కనే ఉన్న ఏటీఎంలో శుక్రవారం రాత్రి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. ఈ విషయమై శనివారం ఉదయం బ్యాంకులో పనిచేసే వాచ్మెన్ బిచ్చయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై స్రవంతి తెలిపారు. అయితే శనివారం, ఆదివారం రెండు రోజులు పాటుగా సెలవులు ఉండడంతో బ్యాంకు మేనేజర్ సొంత ఊరైన ఉత్తరప్రదేశ్ వెళ్లడం జరిగిందని ఆయన సోమవారం రాగానే ఏటీఎంలో ఉన్న సీసీ ఫుటేజీలా ఆధారంగా ఎవరు చోరికి పాల్పడ్డారని గుర్తించడం జరుగుతుందని, ప్రస్తుతానికి క్లూస్ టీం ద్వారా ఏటీఎం మిషన్‌పై ఉన్న వేలిముద్రలను సేకరించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. చోరీ ఎవరు చేశారనే దాన్ని త్వరలోనే చేదిస్తామని ఎస్సై స్రవంతి తెలిపారు.

# పోలీస్ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- మర్పల్లి యస్ఐ శ్రీధర్ రెడ్డి



మర్పల్లి, అక్టోబర్ 14, (మనం న్యూస్) : శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని మర్పాల్లి యస్ఐఎస్ శ్రీధర్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సోషల్ మీడియా, వాట్సప్,ట్విట్టర్ ఇతర గ్రూపులలో గానీ వ్యక్తి పరంగా గానీ రాజకీయంగా గానీ రెచ్చగొట్టే విధంగా ఇతరులను కించపరిచే విధంగా అవమాన పరిచే విధంగా పోస్టులు పెడితే గ్రూప్ అడ్మిన్లు వారిని వెంటనే ఆ గ్రూప్ నుండి తొలగించాలని లేని పక్షాన సంబంధిత అడ్మిన్ లు బాధ్యత వహించవలసి ఉంటుంది చిన్న,పెద్ద అనేవి ఏమి ఉండవని రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు అంటూ ఏమి లేవని ఒకరి అండ చుస్కొని గొడవలకు దిగవద్దని సమాజంలో న్యాయం ఎటు వైపు ఉంటే అటే నని కావున సామరస్యంగా నడుచుకోవాలని వీలైనంత వరకు గొడవలకు దూరంగా ఉండాలి ఎదైన అత్యవసర పరిస్థితుల్లో 100 ఫోన్ చేయండి అని తెలిపారు.

# ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి వైపు జనం.!

- బిఆర్ఎస్ భారీగా చేరికలు
- కండువా కప్పి ఆహ్వానించిన పైలెట్



తాండూరు, అక్టోబర్ 14, (మనం న్యూస్): వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలోని ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలోపలు గ్రామస్తులు, పట్టణ వాసులు బీఆర్ఎస్లో శుక్రవారం రాత్రి తాండూరు పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో బీఆర్ఎస్లోకి భారీగా చేరికలు జరిగాయి. ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సమక్షంలో తాండూరు మండలం సిరిగిరిపేట గ్రామస్థులు దాదాపు 50 మంది, పెద్దేముల్ మండలం గాజీపూర్ గ్రామస్థులు 50 మంది, తాండూరు పట్టణం 15వ వార్డుకు చెందిన మహిళలు, యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని.. రాబోయే రోజుల్లో పెద్ద సంఖ్యలో చేరికలు ఉంటాయన్నారు. తాండూరులో బంపర్ మెజారిటీ ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మరోవైపు పార్టీలో చేరిన కార్యకర్తలు బీఆర్ఎస్ అభివృద్ధి, సంక్షేమానికి జై కొట్టారు. తాండూరులో బంపర్ మెజారిటీ ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్, ఫ్లోర్ లీడర్ శోభారాణి, సీనీయర్ నాయకులు పట్లోళ్ల నర్సింలు, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరుమలగిరిలో జరిగే కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

జాజిరెడ్డిగూడెం, అక్టోబర్ 14, (మనం న్యూస్): ఈనెల 29 తిరుమలగిరిలో జరిగే సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్ అన్నారు. శనివారం రామన్నగూడెం, కుంచమర్తి, కొత్తగూడెం, వేల్పుచర్ల, అడివెంల, ఉయ్యాలవాడ గ్రామాలలో సన్నాహక సమావేశాలు నిర్వహించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంత చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మన్నె లక్ష్మీనర్సయ్యయాదవ్, బొడ్డు రామలింగయ్య, మండల గ్రంథాలయ అధ్యక్షుడు పందిరి యుగేందర్, మార్కెట్ డైరెక్టర్ అనిరెడ్డి శేఖర్‌రెడ్డి, చిర్రబోయిన వెంకన్న, హమీద్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం రూరల్‌లో పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటన

ఖమ్మం రూరల్, అక్టోబర్ 14, (మనం న్యూస్): కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఖమ్మం రూరల్ మండలంలో శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఆరెకోడు గ్రామానికి చెందిన గునిగంటి లింగమ్మ మృతి చెందగా ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే విధంగా నాయుడుపేట గ్రామంలో అనారోగ్యంతో బాధ పడుతున్న పలువురిని పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కల్లెం వెంకటరెడ్డి, భైరు హరినాథ్ బాబు, సూదగాని ఉపేందర్, ఉప్పగండ్ల ప్రసాద్, ఏనుగు వెంకటరెడ్డి, అజ్మీరా అశోక్, గునిగంటి రమేష్, కుసుమ రాజా, గునిగంటి గాంధీ, బాబు, గుండా మల్లయ్య, యర్రంశెట్టి వెంకటరమణ, సూదగాని జగదీష్, కర్లపూడి భద్రకాళి, గునిగంటి సురేష్ తదితరులున్నారు.

# తాండూరు అభివృద్ధి, భవిష్యత్ తరాల కోసమే నా ప్రయత్నం


- మళ్లీ గెలిపించండి మీరు గర్వపడేలాగా పని చేస్తా
- రూ.1672 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి
- రూ.1648 కోట్లతో ప్రజా సంక్షేమానికి కృషి
- కాంగ్రెస్, బీజేపీని నమ్మి ఆగంకావొద్దు
- జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం
- ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి





తాండూరు, అక్టోబర్ 14, (మనం న్యూస్): వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గాన్ని అగ్రపథంలో నిలపడమే తన ధ్యేయమని స్థానిక ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. శనివారం తాండూరు పట్టణంలోని శ్రీ దుర్గా గ్రాండ్యూర్లో జర్నలిస్టులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తాండూరు ఎమ్మెల్యేగా ఐదేండ్లలో సాధించిన అభివృద్ధి, సంక్షేమంపై దాదాపు గంటకు పైగా సుదీర్ఘ ప్రసంగం చేశారు.ఎన్నికల ముందు తరువాత ఇచ్చిన హామిలను నెరవేర్చడం జరిగిందన్నారు. గతంలో పెండింగ్లో ఉండిపోయిన రింగురోడ్డు, బైపాస్ రోడ్డు, రోడ్డు విస్తరణ వంటి పనులలో పురోగతి తీసుకరావడం జరిగిందన్నారు. తన హయాంలో విద్య, వైద్యం, ఉపాధి రంగాలలో కృషి చేయడం జరిగిందన్నారు. జిల్లా ఆసుపత్రి, మాతా శిశు ఆసుపత్రి దశను మార్చడం జరిగిందన్నారు. తాండూరు నర్సింగ్ కాలేజీ, కాగ్నానదులపై చెక్ డ్యాంల నిర్మాణం, ఐటీఐ కాలేజీ, పారిశ్రామిక వాడ, బంజార భవన్, బీసీ భవన్ వంటి ప్రగతి పనులను సాధించడం జరిగిందన్నారు. మండలాల్లో గ్రామాల రోడ్లు, విద్యుత్, బ్రిడ్జిలు, పల్లె దవఖానలు, వంటి ప్రగతి పనులు చేపట్టడం జరిగిందన్నారు.దీంతో పాటు ప్రభుత్వ పథకాలు అసరా, రైతుబంధు, రైతు బీమా, రుణమాఫీ, గృహలక్ష్మి, మైనార్టీ బందు, కేసీఆర్ కిట్స్, కంటి వెలుగు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, దళిత బందు, బీసీ బందు, గొర్రెల పంపిణీ పథకాలను రాజకీయాలకు అతీతంగా అమలు చేయడం జరిగిందన్నారు. ఐదేళ్లలో తాండూరు పట్టణానికి రూ. 1191.86 కోట్లు, మండలానికి రూ.236, 14 కోట్లు, యాలాల మండలానికి రూ. 97.77 కోట్లు, బషీరాబాద్ మండలానికి 68.18 కోట్లు, పెద్దేముల్, కోట్ పల్లి మండలాలకు రూ. 78.54 కోట్లతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. మొత్తం రూ. 1672.49 కోట్లతో అభివృద్ధి, రూ.1648.12 కోట్లతో సంక్షేమానికి కృషి చేయడం జరిగిందని, ఇందుకు సంబంధించిన ప్రగతి పత్రాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా ఇప్పటికే యువతకు ఉద్యోగాలు, మహిళలకు, ఆటో డ్రైవర్లు, పలువురికి రోహిత్ అన్న చేయూత అందించడం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల తరువాత అన్ని రంగాల్లో మౌళిక సదుపాయాలను కల్పించి అందరికి ఆర్థిక భరోసా లభించే విధంగా కృషి చేస్తానని అన్నారు.ప్రతిపక్షాలను నమ్మేది లేదుఎన్నికల ముందు ప్రతిపక్షాలు తాండూరు ప్రజలను మోసం చేసేందుకు యత్నిస్తున్నాయని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కాంగ్రెస్, బీజేపీ పార్టీలపై ధ్వజమెత్తారు. తాండూరు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయొద్దనే ఉద్దేశంతో బీజేపీ కుట్రను బయటపెట్టడం జరిగిందని, ఫాంహౌజ్ సంఘటనను గుర్తుచేశారు. కాంగ్రెస్ లో రోజుకో వలస దారులు పోటీ చేసేందుకు వస్తున్నారని అన్నారు. తాండూరు నియోజకవర్గ స్థితి గతులపై వారికి ఎలాంటి అవగాహన లేదన్నారు. నియోజకవర్గంలో ఎన్ని గ్రామాలు ఉన్నాయో. తెలియని, వారికి అభివృద్ధికి చిత్త శుద్ధి లేదని అన్నారు. పబ్బం గడుపుకునేందుకు వచ్చిన వలసదారులను ప్రజలు నమ్మరని అన్నారు. తాండూరుకు వలసదారులు రావొద్దని, చేతనైతే వాళ్ల ప్రాంతల్లో పోటీ చేయాలని అన్నారు. మా తాండూరును అభివృద్ధి చేసుకున్న సత్తా మాకుందన్నారు. ఇక్కడికి వస్తే పుట్టగతులు ఉండవన్నారు. కాని ప్రజలు స్థానికులకే పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి, తనకు భారీ మెజార్టీ అందిస్తారని ధీమా వ్యక్తం చేశారు. 16 నుంచి రంగంలోకి15వ తేదిన సీఎం కేసీఆర్ ద్వారా బీఆర్ఎస్ పార్టీ మెనిఫెస్టో ప్రకటిస్తున్నారని అన్నారు. 16వ తేది నుంచి నియోజకవర్గంలో పక్కా ప్రణాళికలతో ప్రజా క్షేత్రంలోకి వస్తున్నామన్నారు. మెనిఫెస్టోలో అన్ని వర్గాలకు న్యాయం చేసేలా పథకాలు ఉంటాయని విశ్వాసం వ్యక్తం చేశారు. సంక్షేమం, ప్రాంతాల అభివృద్ధి, నిరుపేదలకు అండగా. ఉండేలా మెనిఫెస్టో ఉండడం ఖాయమన్నారు. ప్రతిపక్షాలను లెక్క వేయడంలో ఆగంకావొద్దన్నారు. తాండూరు అభివృద్ధి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషిఅనంతరం పలువురు జర్నలిస్టులు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి దృష్టికి సమస్యలు తీసుకెళ్లారు. అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిలుస్తున్న జర్నలిస్టులకు అండగా ఉంటామన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో గెలిస్తే అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ ఇండ్లను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కరణం పురుషోత్తంరావు, శ్రీశైల్ రెడ్డి, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ నారాయణ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్ పర్సస్ పట్లోళ్ల దీపా నర్సింలు, ఫ్లోర్ లీడర్ శోభారాణి, కౌన్సిలర్ నీరజాబాల్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ లు పట్లోళ్ల నర్సింలు, డీవై నర్సింలు, మల్లారెడ్డి, అధ్యక్షులు నర్సిరెడ్డి, కోహీర్ శ్రీనివాస్ యాదవ్, రవిందర్ రెడ్డి, నాయకులు పట్లోళ్ల నర్సింలు, శ్రీనివాస్ చారీ, సిద్రాల శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టులు శ్రీనివాస్ చారి, శెట్టి రవిశంకర్, లింగేష్, వెంకటేశం(వాసు), భీంసేన్ రావు, రాంచందర్, పెరుమాళ్ల వెంకట్ రెడ్డి. డి. రామకృష్ణ, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రియదర్శిని డిగ్రీ, పిజి కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే పార్టీ వేడుకలు




ఖమ్మం రూరల్, అక్టోబర్ 14, (మనం న్యూస్): ఖమ్మం నగరంలోని ప్రియదర్శిని డిగ్రీ పి.జి. కళాశాలలో బి.సి.ఎ. మొదటి సంవత్సర విద్యార్థినులను రెండోవ సంవత్సర, మూడోవ సంవత్సర విద్యార్థినులు స్వాగతించారు. ఫ్రెషర్స్ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ ఖమ్మం గుమ్మం లో ప్రతిష్టాత్మకంగా ప్రియదర్శిని డిగ్రీ కాలేజ్‌లో బి.సి.ఎ కోర్స్ ను స్థాపించామని, ఈ కోర్సును అభ్యసించడం ద్వారా కంప్యూటర్ సైన్స్లో బలమైన పునాదిని నిర్మించడంలో సహాయపడుతుందని అన్నారు. ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్లు, డేటా స్ట్రక్చర్లు, అల్గారిథమ్లు, కంప్యూటర్ నెట్వర్క్లు, ఇతర ముఖ్యమైన కాన్సెప్ట్ గురించి లోతైన జ్ఞానాన్ని పొందుతారని, బిటెక్ చేసిన వారితో సమానంగా ఉద్యోగాలు పొందుతారని, ఐటీ రంగంలో కూడా విస్తృతమైన కెరీర్ అవకాశాలు ఉన్నాయని, సి++, జావా, పైథాన్ వంటి అన్ని ప్రధాన ప్రోగ్రామింగ్ భాషలతో పాటు సాధించాలని కోరారు. డేటా స్ట్రక్చర్లు, డేటాబేస్లు, అల్గారిథమ్లు, వివిక్త గణితం, ఆపరేటింగ్ సిస్టమ్లు మొదలైన వాటిని అన్వేషించడం ద్వారా కంప్యూటర్ అప్లికేషన్ల సూక్ష్మ నైపుణ్యాలను అర్థం చేసుకోవడం వల్ల ఉజ్వలమైన కెరీర్ ను పొందటం జరుగుతుందని తెలిపారు. బిసిఎ చదివినవారికి వెబ్ డెవలపర్, సాఫ్ట్వేర్ టెస్టర్, సాఫ్ట్వేర్ డెవలపర్, నెట్వర్క్ అడ్మినిస్ట్రేటర్, వెబ్ డిజైనర్, కంప్యూటర్ ప్రోగ్రామర్, సిస్టం ఇంజనీర్, సిస్టం అనలిస్ట్ మొదలగు వాటిలో ఉద్యోగాన్ని సాధించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ఆటపాటలతో అలరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డిగ్రీ మరియు పీజీ కళాశాల ప్రిన్సిపల్ రామారావు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్, ఇంజనీరింగ్ కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, సిఎస్ సిహెచ్ఓడి నరసింహారావు, ఎంబీఏ హెచ్ఓడి డాక్టర్ విజయలక్ష్మి, బీసీఏ ఇన్చార్జ్ హరికృష్ణ, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ విద్యార్థిని ప్రవళిక ఆత్మహత్య ముమ్మాటికి ప్రభుత్వ హత్యే

- నిరుద్యోగులపై లాఠీచార్జీ హేయమైన చర్య
- మృతురాలి కుటుంబానికి న్యాయం చేసి ఆదుకోవాలి విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి
- ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి టీ ప్రవీణ్



ఖమ్మం, అక్టోబర్ 14, (మనం న్యూస్): గ్రూపు-2 పరీక్ష వాయిదా పడిందని మనస్థాపానికి గురై హైదరాబాద్ అశోక్ నగర్ లో ప్రైవేట్ హాస్టల్‌లో ఆత్మహత్య చేసుకోని చనిపోయిన నిరుద్యోగ విద్యార్థినీ ప్రవళిక ఆత్మహత్య ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఖమ్మం జిల్లా కార్యదర్శి టి. ప్రవీణ్ తెలిపారు. రాష్ట్రంలో గత సంవత్సరం కాలంలో ఇది 8వ నిరుద్యోగుల ఆత్మహత్య అని, సరైన ప్రణాళిక లేకుండా రాష్ట్రంలో టీఎస్పీఎస్సీ వ్యవరిస్తుందని తెలిపారు. పరీక్ష నిర్వహణలో లోపభూయిష్టంగా ఉందని, దానికి తోడు పారదర్శకంగా నిర్వహించకపోవడం లాంటివి జరుగుతుంటే మళ్ళీ సమయాన్ని పొడిగించడం అంటే ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కోచింగ్ సెంటర్లకు లక్షల రూపాయలు చెల్లించి, హాస్టల్స్ లో వేలాది రుపాయాలు ఖర్చు చేస్తూ నిరుద్యోగులు చదువుకుంటున్నారని, వారీ ఇబ్బందులు ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, అధికారం కోసం ఇస్తున్న ప్రాధాన్యత కనీసం విద్యార్థి, నిరుద్యోగులకు భరోసా కల్పించడం లేదని తెలిపారు. పోన్నాల ఇంటికెళ్లిన కెటిఆర్ ,విద్యార్థి మరణిస్తే కనీసం వారి కుటుంబానికి భరోసా ఇచ్చే సమయం లేదా అని ప్రశ్నించారు. మృతురాలి కుటుంబానికి న్యాయం చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలన్నారు. నిరుద్యోగులకు మద్దతుగా ఎస్ఎఫ్ఐ నిలుస్తుందని, రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని తెలిపారు.

# ప్రవళికకు ఘనంగా నివాళి



మార్పల్లీ, అక్టోబర్ 14, (మనం న్యూస్): మండల కేంద్రములో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం దగ్గర శుక్రవారం రోజున డి యాస్ స్సి గ్రూప్ 2 పరీక్షలు రద్దు కావడం మస్తాపనికి గురైన ప్రవలిక ఒ ప్రైవేట్ హాస్టల్‌లో ఆత్మహత్య చేసుకున్న సంఘటన అందరినీ కలచి వేసింది కావున ఇట్టి విషయాన్ని తెలియ చేయుట బాధాకరమని తెలంగాణ ప్రభుత్వం దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళి అర్పించారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు మరియు విద్యార్థిలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాక్షేమమే బిఆర్ఎస్ పార్టీ ఎజెండా

- ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్, అక్టోబర్ 14, (మనం న్యూస్): వికారాబాద్ జిల్లా, భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు, వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారి సమక్షంలో మర్పల్లి మండల పరిధిలోని కొత్లాపూర్ గ్రామం కాంగ్రెస్ పార్టీకి చెందినరాములు, నర్సింహారెడ్డి, నర్సిములు, సంజీవులు, బుజంగం, రాములు, బీఎస్పీ పార్టీ నుండి సురేష్ వారి అనుచరులు 50 మంది భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు.ఎమ్మెల్యే గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్యాకేజీకి ఆశపడే రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

- కాపు కులసంఘ నాయకులు తమ లైన్ దాటొద్దు
- పార్టీ పరమైన అంశాలను కులానికి అంటగటొద్దు
- కాపులకు పెద్దపీట వేసిన చరిత్ర కాంగ్రెస్ ది
- ప్రాధాన్యత కల్పించకుంటే పొన్నాల డీసీసీ నుంచి పీసీసీ వరకు ఎలా ఎదిగారు...?
- రేవంత్ రెడ్డి బీసీలను.. కాపులను విమర్శించలేదు
- కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసిన పొన్నాలను మాత్రమే వేలెత్తి చూపారు



ఖమ్మం, అక్టోబర్ 14, (మనం న్యూస్): బీఆర్ఎస్ ప్యాకేజీకి ఆశపడే జిల్లా కాపు కులసంఘ నాయకులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారని మున్నూరు కాపు యువజన విభాగం జిల్లా నాయకులు నరాల నరేష్ మోహన్ నాయుడు ఆరోపించారు. రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడాన్ని ఖండిస్తూ ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ సంఘ నాయకులు మొగిలిశెట్టి సరేష్, గంగిశెట్టి శ్రీనివాస్ నాయుడు, శీరంశెట్టి వేణు పటేల్, విప్లవ్ కుమార్ పటేల్ తో కలిసి మాట్లాడారు. సుమారు 40ఏళ్ల పాటు పార్టీలో ఉండి పార్టీ పదవులే కాకుండా పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యేగా, మంత్రిగా ఎన్నికై ఎంతో లబ్ధిపొందిన పొన్నాల ఇప్పుడు స్వలాభం కోసం పార్టీకి రాజీనామా చేశారని విమర్శించారు. కాపులకు పెద్దపీట వేసిన చరిత్ర కాంగ్రెస్ దేనని తెలిపారు. లేకపోతే డీసీసీ నుంచి పీసీసీ వరకు పొన్నాల ఎలా ఎదిగేవాడని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి బీసీలను కానీ కాపులను కానీ విమర్శించలేదని కేవలం కాంగ్రెస్ ద్రోహి పొన్నాలను మాత్రమే విమర్శించారన్నారు. కాపు కుల సంఘ నాయకులు ఎవరూ తమ లైన్ దాటొద్దని పేర్కొన్నారు. కులం పరంగా ఎవరైనా తమను విమర్శిస్తే అందుకు తాము కూడా ముందుండి కొట్లాడతామని కానీ ఇక్కడ విమర్శించింది ఓ అవకాశవాదినేనని దానిని ఇంత రాద్ధాంతం చేయావల్సిన అవసరం లేదని సూచించారు. కాపు కుల సంఘ నాయకులుగా ఆ కుల సంఘానికే ప్రాధాన్యత ఇవ్వండి అంతేగానీ అధికార పార్టీ పదవులకో, లేక వారి ప్యాకేజీకో కక్కుర్తి పడి పార్టీ పరమైన అంశాలను కులాలకు అంటగట్టొద్దని హెచ్చరించారు. అస్సలు ఆ పార్టీయే రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి రానప్పుడు మీరు ఎలా ఆ పార్టీ పదవుల కోసం ఆశపడుతున్నారో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. కాపు కులస్తులు ఎవరూ బీఆర్ఎస్ మాయలో పడొద్దని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని కాపులతో పాటు బీసీలుగా ఉన్న అన్ని కులాల వారికి సరైన న్యాయం చేకూరుస్తుందని హామీ ఇచ్చారు.

# తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపునివ్వాలి



ఏన్కూరు, అక్టోబర్ 14(మనం న్యూస్): తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమంలో పాల్గొని జైళ్లకు వెళ్ళి, కేసుల పాలై, ఆర్థికంగా నష్టపోయిన ఉద్యమకారుల కుటుంబాలను గుర్తించి తగిన గుర్తింపునివ్వాలని ఏన్కూరు మండల ఉద్యమకారులు కోరారు. శనివారం మండల కేంద్రంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ ఉద్యమంలో జీవితాలను పణంగా పెట్టి పోరాడిన ఉద్యమకారులకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని, బిఆర్ఎస్ పార్టీలో సముచిత స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కేసులు అనుభవించి జైలు జీవితం గడి పిన ప్రతి ఉద్యమకారుడికి పెన్షన్ ఇవ్వాలని, 500గజాల ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి రూ. 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థి నాయకులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 10 శాతం వాటా కల్పించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని ఉద్యమకారులు కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు గిద్దగిరి సత్యనారాయణ, ఇంజం దేవదాసు, కొంటు సాంబయ్య, రాజు, గణేష్, భాస్కరాచారి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

- తరలిస్తున్న వ్యక్తిపై కేసు



తాండూర్, అక్టోబర్ 14, (మనం న్యూస్): ఎన్నికల కోడ్ నిబంధనలు అమలులో ఉండడంతో మద్యం,డబ్బులు అక్రమంగా తరలిస్తే చట్టం పరమైన చర్యలు తప్పవంటూ పట్టణ ఎస్ఐ అబ్దుల్ రావుఫ్ హెచ్చరించారు. శనివారం నాడు తాండూరు పట్టణంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి పై పోలీసులు తనిఖీ చేస్తుండగా మద్యం బాటిల్స్ ను తరలిస్తున్న వ్యక్తి వద్ద నుంచి 16 లీటర్ల మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రావుఫ్ వెల్లడించారు. ఎన్నికల నిబంధనలు ప్రకారం అక్రమంగా మద్యం తరలిస్తున్న సలీం అనే వ్యక్తిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# ఉత్తమ పాలకులను ఎంపిక చేసుకునే అవకాశం పౌరులకు ఉంది

సూర్యాపేట, అక్టోబర్ 14, (మనం ప్రతినిధి): ప్రజాస్వామ్య దేశంలో ఉత్తమ పాలనను అందించే స్వేచ్ఛ, హక్కు ప్రతి పౌరుడికి ఉందని, అది భారత రాజ్యంగం కల్పించిన ఓటు హక్కు ద్వారానే లభిస్తుందని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో నీరుపోసి మొక్కను బ్రతికించు కొందాం- ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం అనే పిలుపుతో 60 ఫీట్ల రోడ్డునుండి కళాశాల విద్యార్థులు, స్వయం సహాయక సంఘాలు, రిసోర్స్ పర్సన్, మున్సిపల్ సిబ్బందితో కలిసి భారీ ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ఎంతో కీలకమైందన్నారు. ఒక్క ఓటుతో సమజాన్ని ఎంతో ప్రభావితం చేయవచ్చునని పేర్కొన్నారు. చెట్లు ప్రగతి మెట్లని, ప్రతి జీవి బ్రతుకేందుకు అవసరమయ్యే ఆక్సిజన్‌ను స్వచ్ఛమైన గాలి ద్వారా చెట్లు అందిస్తాయని, ప్రతి ఒక్కరు విధిగా ఒక మొక్కను పెంచి పర్యవరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు కృషి చేయాలని సూచించారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితుల వలన మొక్కలు ఎండిపోయే స్థితికి వచ్చాయని, మొక్కలకు నీరు అందించి వాటిని పెంచే బాధ్యతను ప్రజలు తీసుకోవాలన్నారు. అనంతరం మానవహారం నిర్వహించి మొ



క్కలకు నీరు పోశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సిఈఓ సురేష్‌కూమార్, డిఆర్‌డిఓ పిడి కిరణ్‌కూమార్, డిఎఫ్ఓ సతీష్‌కూమార్, హర్టికల్చర్ అధికారి శ్రీధర్, ఎఓ సుదర్శన్‌రెడ్డి, వ్యవసాయాధికారి రామారావు నాయక్, సిపిఓ వెంకటేశ్వర్లు, పరిశ్రమల అధికారి తిరుపతయ్య, మున్సిపల్ కమీషనర్ రామాంజుల రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంసిఎంసిపై పాత్రికేయులతో అవగాహన సదస్సు

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని పాత్రికేయులతో



ఎంసిఎంసి(మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ)పై అవగాహన కార్యక్రమాన్ని శనివారం జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. జర్నలిస్టులు ఎంసిఎంసిపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, దిన పత్రికలో పెయిడ్ వార్తలు, ప్రకటనలు, డిఐపిఆర్, డిఎవిపి రేట్ల ప్రకారం అంచన వంటివి కమిటీ పరిశీలించి చర్యలను తీసుకుంటుందని పేర్కొన్నారు. ఎంసిఎంసి పై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ఎస్పీ రాహుల్ హెగ్డేతో కలిసి కలెక్టరేట్ ఏర్పాటు చేసిన ఎలక్షన్ ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ రమేష్‌కూమార్, డిఈఐఈ మల్లేషం, పిడి కిరణ్‌కూమార్, డిఎఫ్ఓ సతీష్‌కూమార్, డిఎంఓ శర్మ, మీడియా ప్రతినిధులు, కమీటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో స్నేహభావం



నడిగుడెం, అక్టోబర్ 14, (మనం న్యూస్): క్రీడలతోనే స్నేహభావం పెరుగుతుందని అనెపర్తి సేవాదళం ట్రస్ట్ చైర్మన్ లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మానవ హక్కుల పరిరక్షణ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. క్రీడలలో పాల్గొనటంతో దేహదారుఢ్యానికి దోహదపడుతాయని, గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. అనంతరం ఆ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు టీ షర్టులను అందజేశారు. కొద్ది సమయం క్రీడకారులతో కలిసి ఆటలు ఆడి ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి బాణాల కవిత, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మీ, గోపి, విజయరామారావు, మానవహక్కుల రక్షణ సమితి స్టేట్ ప్రసిడెంట్ పందిటి క్రాంతి కూమార్, శివ, సుధీర్, వెంకన్న, శ్రీను, వంశీ, శ్యామ్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## తండ్రికి బాసటగా కూతురు



నడిగుడెం, అక్టోబర్ 14, (మనం న్యూస్): మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన అభిమల్ల కృష్ణ గత 20 సంవత్సరాలుగా సైకిల్ పంచర్ షాపు మీదనే జీవనం సాగిస్తు వస్తున్నారు. తన తండ్రి దుకాణంలో చేదోడువాదోడుగా కూతురులు శ్రీవాణి, సంధ్య సైకిళ్లకు పంచర్లు వేస్తు తన తండ్రికి బాసటగా నిలుస్తున్నారు. స్థానికులు వీరిని చూసి అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారని పలువురు అభినందిస్తున్నారు. ఒక పక్క చదువుకుంటునే మరోపక్క తండ్రికి ఇలా సహాయం చేస్తు, కొడుకులేని లోటును తీరుస్తున్నారని, నిరుపేద కుటుంబమైన వీరికి సొంత ఇల్లు, జాగలేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం, సేవతత్పరులు స్పందించి వీరికి సొంతింటిని కల్పించాలని కోరుతున్నారు.

## నూతన ఎస్పీ రాహుల్ పాత్రికేయులతో చిట్‌చాట్



సూర్యాపేట, అక్టోబర్ 14, (మనం ప్రతినిధి): సూర్యాపేట జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలను స్వీకరించిన రాహుల్ హెగ్డే శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో విలేకరులతో కాసేపు ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో మాట్లాడుతూ. ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలీసు సిబ్బందికి సహకరిస్తు, ముందుకుసాగాలని ఎన్నికల కోడ్ దృష్టిలో పెట్టుకుని సోషల్ మీడియా, ప్రింట్ ఎలక్ట్రానిక్ జర్నలిస్టులకు జిల్లాలో జరుగుతున్న సంఘటనలపై ఎప్పటికప్పుడు సమాచారం చేరవేస్తామని, పాత్రికేయులుకూడా తగిన సలహాలు సూచనలు అందించవచ్చునని పేర్కొన్నారు. అనంతరం ఎస్పీ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకట్రావ్‌ను మర్యాధ పూర్వకంగా కలిశారు.

## గాదరి భద్రయ్య కుటుంబానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



జాజిరెడ్డిగూడెం, అక్టోబర్ 14, (మనం న్యూస్) : జాజిరెడ్డిగూడెం మండలం లోయపల్లి గ్రామ సర్పంచ్ గాదరి శాంతమ్మ భర్త గాదరి భద్రయ్య అనారోగ్యంతో మరణించారు. వారి పార్థీవ దేహానికి తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే అదే గ్రామానికి చెందిన గాదరి సరిత ఇటీవల మరణించడంతో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆర్థిక సాయం అందజేశారు. నివాళులర్పించిన వారిలో జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మన్నె లక్ష్మీనర్సయ్యాయాదవ్, బొడ్డు రామలింగయ్య, వల్లపు గంగయ్య, గ్రంధాలయ ఛైర్మన్ పందిరి యుగేందర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# నేటి నుండి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

- ముస్తాబైన కనకదుర్గ అమ్మవారి దేవాలయం



హుజూర్‌నగర్, అక్టోబర్ 14, (మనం న్యూస్): పట్టణంలోని కనకదు ర్గమ్మ దేవాలయం, టీచర్స్ కాలనీలో ఉన్న జ్ఞానసరస్వతి దేవాలయంలో దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు నేటి నుండి 9రోజుల పాటు అత్యంత వైభ వంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. దసరా పండుగ సంద ర్భంగా నేడు అక్టోబర్ 15 నుండి 23వరకు శర న్నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించి అమ్మవారికి ప్రతిరోజు ప్రత్యేక అలంకర ణ చేసి భక్తులకు దర్శనాన్ని కల్పించి అన్ని ఏర్పాటులు చేసిన్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపా రు. శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతిరో జు ఉదయం, సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, మహగణప తి పూజ, పుణ్యాహవచనం, నవగ్రహ ఆరాధన, అర్చనలు, మంత్రపుష్ప నీరా జనాలతో ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, లలితసహస్రనామపా రాయణలు, గుడిసేవలు జరుగుతాయన్నారు 9రోజులు 9అవతారాలలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనాన్ని అందించను న్నారు. శనివారం రోజు అమ్మవారిని బాలప్రసూనాంబిక దేవిగా అలం క రించి ప్రత్యేక పూజలు చేశారు.15న ఆదివారం అమ్మవారిని రజతక వచా లంకృత శ్రీ బాలత్రిపుర సుందరిదేవిగా,16న సోమవారం గాయ త్రిదేవి, 17 మంగళవారం రోజు అన్నపూర్ణదేవిగా, 18బుధవారం శ్రీమ హలక్ష్మీ దే వి, 19 గురువారం రోజు వనదుర్గాదేవి, 20న శుక్రవారం శ్రీ సరస్వతిదేవి, 21న శనివారం లలిత త్రిపుర సందరిదేవిగా, 22న ఆదివారం దుర్గా దేవిగా, 23న సోమవారం శ్రీమహిషాసురమర్ధిని దేవి మరియు రాజరాజే శ్వరిదేవిగా అలంకరించి పూజలు చేయన్నున్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేసేందుకు అన్ని ఏర్పాటులు చేసిన్నట్లు వారు తెలిపారు. మండపాల్లో ప్రత్యేక పూజలు. పట్టణంలోని పలు వార్డుల్లో అమ్మవారి దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు నిర్వహించేందు కు మండపాలు ఏర్పాటు చేసి అమ్మ వారిని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు.

# అభివృద్ధికి నిదర్శనం ట్యాంక్‌బండే

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 14, (మనం న్యూస్): సూర్యాపేటలోని సద్దుల చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి తీర్చిదిద్దారని అభివృద్ధికి ట్యాంక్‌బండే నిదర్శనమని ఎస్ ఫౌండేషన్ చైర్‌పర్సన్, మంత్రి సతీమణి గుంటకండ్ల సునీతజగదీష్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని విద్యానగర్‌లోని తమ నివాసంలో ఆడపడుచులతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొని, పాటలు పాడుతూ తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ముఖ్యమంత్రి కేసిఆర్ బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా గుర్తింపునిచ్చారని, రాష్ట్రం సిద్ధించకముందు అప్పటి నాయకులు ఆలోచనే చేయలేదని, రాష్ట్ర మహిళల పక్షాన కేసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి సంక్షేమ పథకాన్ని మహిళలకని తీసుకొచ్చారని, ఆ పథకాలే కేసిఆర్‌ను మహిళా పక్షపాతి అనటానికి నిదర్శమన్నారు. కేసిఆర్ పాలనలో మహిళలకు సముచిత గౌరవం లభించిందని పేర్కొన్నారు. గతంలో ఇప్పటి ట్యాంక్‌బండ్‌కు రావాలంటే ప్రజలు ఇబ్బంది పడేవారని, బతుకమ్మను ఆడాలంటే ఇబ్బంది ఎదురయ్యేదన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదని, మహిళలు ఎంతో సంతోషంగా ఆటలు పాటలు పాడుకుంటు ఘనంగా నిర్వహించుకుంటున్నారన్నారు. ఈ సందర్భంగా గౌర మ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని



కోరారు. వేడుకల్లో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, కౌన్సిలర్‌లు గండూరి పావనికృపాకర్, నిమ్మల స్రవంతిశ్రీనివాస్‌గౌడ్, వల్దాస్ సౌమ్యజానీ, ఢీల్లీ పావని, మాధవి, పద్మ, అంజమ్మ, కరుణశ్రీ, సల్మా, విజయ, లక్ష్మీ మకట్‌లాల్, తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాల బ్రాంచ్ కెనాల్‌కు పూర్తిస్థాయి సాగర్‌నీరు విడుదల చేయాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాండు



హుజూర్‌నగర్, అక్టోబర్ 14, (మనం న్యూస్): నాగార్జున సాగర్ ఆయకట్టు పరిధిలోని ముత్యాల బ్రాంచ్ కెనాల్‌కు పూర్తిస్థాయిలో సాగునీటిని విడుదల చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు నాగారపు పాండు అన్నారు. పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ. ఎడమ కాలువ పరిధిలోని ముత్యాల బ్రాంచ్ కెనాల్ క్రింద హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 25వేల ఏకరాలు పైన ఆయకట్టు బోర్లు, బావుల క్రింద వరిపంటలు సాగుచేస్తున్నారని పూర్తిస్థాయిలో సాగునీరు రాకపోవడం వలన వేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి వస్తుందని ప్రభుత్వం రైతాంగ పరిస్థితిని అర్థం చేసుకుని వెంటనే సాగునీటిని విడుదల చేయాలన్నారు. ఈనెల 17,18న సూర్యపేటలో నిర్వహించనున్న జిల్లాస్థాయి పార్టీ శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా కమిటీసభ్యులు పల్లె వెంకట్‌రెడ్డి, దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదులు, పోషనబోయిన హుస్సేన్, రేపాకుల మురళి, తుమ్మకొమ్మ యోన, శీలం శ్రీను, పాశం వీరబాబు, పిన్నపరెడ్డి వెంకట్‌రెడ్డి, వెంకన్న, పాశం వెంకటనారాయణ, చిన్నం వీరమల్లు, వీరస్వామి,సాంబయ్య,వీరస్వామి, సోమయ్య, వీరబాబు, పర్వతాలు పాల్గొన్నారు.

## అఖిలపక్షం ఆధ్వర్యంలో సడక్ బంద్



సూర్యాపేట టౌన్, అక్టోబర్ 14, (మనం న్యూస్): టిఎస్ పిఎస్‌సి ప్రస్తుత బోర్డు చైర్మన్‌తో సహ అందులోని సభ్యులను తొలగించాలని డిమాండ్ చేస్తు శనివారం అఖిల పక్ష నాయకులు సడక్ బంద్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని హైటెక్ బస్టాండ్ సమీపంలో సూర్యాపేట విజయవాడ జాతీయ రహదారిపై భారీ రాస్తారోకో చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ. ప్రశ్న పత్రాల లీకేజీ, అమ్మకం వ్యవహారాలలో నష్టపోయిన అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. 16 పరీక్ష పత్రాలను అమ్ముకుని లీకేజీ పాల్పడ్డారని ఆరోపించారు. చట్టంలో పేర్కొన్న నిబంధనల ప్రకారం కొత్త సభ్యులను నియమించి పరీక్షలకు సన్నద్ధం అవుతున్న అభ్యర్థులకు న్యాయం చేయాలని, అభ్యర్థులకు రూ. 3లక్షల చోప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. టిఎస్‌పిఎస్‌సిని సంపూర్ణంగా ప్రక్షాళన చేయాలని కోరారు. డీఎస్సీ పోస్టులను పెంచాలని డిమాండ్ చేశారు. అభ్యర్థుల జీవితాలతో ఆటలాడుతున్న బిఆర్ఎస్ పార్టీ రానున్న ఎన్నికల్లో ఓడిపోవడం ఖాయమని అన్నారు. నిరసన తెలుపుతున్న నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ నిరసనలో కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, తెలంగాణ జన సమితి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి నాయకులు మల్లు నాగార్జున్‌రెడ్డి, అంజద్ అలీ, కొత్తపల్లి శివకూమార్, డేవిడ్‌కూమార్, కుంట్ల ధర్మార్జున్, మట్టిపల్లి సైదులు, ఇతర ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భూ ఆక్రమణ



తిరుమలగిరి, అక్టోమర్ 14, (మనం న్యూస్): మండల పరిధిలోని బండపల్లి గ్రామ పంచాయితీలో 38వ సర్వే నెంబర్‌లో గల ప్రభుత్వ భూమిలో పేదలు శనివారం ఇంటి స్థలాల కోసమని గుడిసెలు వేశారు. ఈ సందర్భంగా గొర్రెల మేక పెంపకదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య మాట్లాడుతూ. బండ్ల పల్లి గ్రామంలో ఎస్సీ,ఎస్టీ,బీసి, మైనార్టీ కులాలకు చెందిన అనేక మంది నిరుపేదలు ఇంటి స్థలాలులేక ఇబ్బందులు పడుతున్నారని బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మిస్తుందన్న ఆశతో నిరాశకు గురైన నిరుపేదలు ఇక్కడ ఉన్న ప్రభుత్వ భూమిలో సూమారు 100 మంది పేదలు నివాసం కోసం గుడిసెలు ఏర్పాటు చేసుకున్నారని, తక్షణమే అధికారులు ఇంటి స్థలాల పట్టాలు ఇవ్వాలని కొరారు. బారాసా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మోసపూరిత వాగ్దానలతో హామీ ఇచ్చి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కోక సరిత,ఏపూరి పద్మ, ప్రభాకర్, మరియమ్మ, నరేష్, రాములు, రేణుక, శీరిష, తదితరులు పాల్గొన్నారు.

## మహిళకు కుట్టుమిషన్ అందజేత



హుజూర్‌నగర్, అక్టోబర్ 14, (మనం న్యూస్): నిరుపేద మహిళలకు సహాయం అందించే కార్యక్రమంలో భాగంగా పట్టణ వాసవిసేన కమిటీ ఆధ్వర్యంలో వజ్రపు శ్వేత అనే నిరుపేద మహిళకు ముక్కా పృద్వీకుమార్ ఆర్థిక సహకారంతో కుట్టుమిషన్ శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ. వాసవిమాత ఆశీస్సులతో నిరుపేదలైన వారికి సేవ సహాయం అందించాలనే లక్ష్యంతో వాసవిసేన ఆధ్వర్యంలో కుట్టుమిషన్ అందజేసి నిరుపేద కుటుంబానికి ఆర్థిక స్వాలంభన కల్పించడం అభినందనీయమని దాత ముక్కా పృధ్వీకుమార్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ముక్కా రాజ్యలక్ష్మి, తమ్మన సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలి



గరిడేపల్లి, అక్టోబర్ 14, (మనం న్యూస్): ఓటుహక్కు ఉన్న ప్రతిఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరుతూ శనివారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీడీవో వజన పాల్గొని మాట్లాడుతూ. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు హరితహారంలో నాటిన మొక్కలకు నీరుపోందాం ఓటు హక్కును వినియోగించుకుందాం కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో మొక్కలకు నీరు పోసి ఓటుహక్కు ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో మౌలానా, ఎస్ఐ వెంకట్‌రెడ్డి, ఐకేపీ గ్రామపంచాయితీ సిబ్బంది,అంగన్వాడీ టీచర్లు, ఓటర్లు పాల్గొన్నారు.

## మొక్కలను రక్షించే కార్యక్రమం



తిరుమలగిరి, అక్టోబర్ 14, (మనం న్యూస్): నీరు పోసి మొక్కలను బతికించండి ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా మండలంలోని తొండ గ్రామంలో శనివారం మొక్కలకు నీరుపోసి గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే అన్ని గ్రామాలలో గ్రామ పంచాయతీ సిబ్బంది మహిళా సంఘం నాయకురాళ్లు, విఓఏలు ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ ఎస్తేర్, తహసిల్దార్ రమణారెడ్డి, ఎంపీడీవో ఉమేష్‌చారి, ఎంపీవో మారయ్య, పంచాయతీ కార్యదర్శి యాకూబ్‌రెడ్డి, అన్ని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు, విఓఏలు, మహిళా సంఘం సభ్యులు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కుమార్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



తిరుమలగిరి, అక్టోబర్ 14, (మనం న్యూస్): ట్రాక్టర ప్రమాదంలో మృతి చెందిన చీమల కుమార్ కుటుంబానికి తిరుమలగిరి పట్టణ యాదవ సంఘం రూ. 35వేలు ఆర్థిక సాయం శనివారం అందజేశారు. ఈకార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు పయ్యావుల వెంకన్న, కడెం మల్లయ్య, గాదరబోయిన నగేష్, పనికెర యాదగిరి, చిలుకల లింగయ్య, ఏనుగుల నాగన్న, డైరెక్టర్ వేల్పుల లింగయ్య, లంగయ్య, జక్కుల రమేష్, ఎర్రయ్య, సాంబయ్య, ఉప్పలయ్య, రాములు, వీరేష్, చిన్న లింగయ్య, అంజయ్య, లింగయ్య పాల్గొన్నారు.

## కేసీఆర్ బిడ్డకు ఒక న్యాయం మా పిల్లలకు ఒక న్యాయమా?



నడిగూడెం, అక్టోబర్ 14, (మనం న్యూస్): కేసీఆర్ బిడ్డకు ఒక న్యాయం మాపిల్లలకు ఒక న్యాయమా అని నిరుద్యోగ జేఏసీ నాయకులు వేపూరి సుదీర్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ కూతురు కవిత ఎంపీగా ఓడిపోగానే ఎమ్మెల్సీ కోటాలలో ఎమ్మెల్సీ ఇచ్చి ఉద్యోగం తన కూతురుకు ఉద్యోగ భర్తీ చేసిన కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం వస్తే ఉద్యోగాలు ఉపాధి దొరుతుందని ఆశపడ్డ నిరుద్యోగులకు ఎందుకు ఉద్యోగాలు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ నిరుద్యోగలు ఆత్మహత్యలకు కారణమయ్యారని విమర్శించారు. గ్రూప్-2 పరీక్ష రద్దు కావడంతో విద్యార్థిని ప్రవళిక ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం వెంటనే ఆకుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం కొవ్వత్తులతో నిరసన తెలిపారు. ఈకార్యక్రమంలో నిరుద్యోగులు నాగరాజు, వీరాచారి, సతీష్, వెంకన్న, గోపాల్, ఎల్లయ్య, గోపి, ఆకాష్, అశోక్, యాకూబ్, అజయ్, మల్లిఖార్జున్, రోహిత్, శ్రీకాంత్‌వికాస్, ఇంతియాజ్, విద్యార్దులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పెయింటర్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా కుర్ర తిరుపతి



బెల్లంపల్లి, అక్టోబర్ 14, (మనం న్యూస్) బెల్లంపల్లి పెయింటర్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా కుర్ర తిరుపతి, వైస్ ప్రెసిడెంట్ ఈట కృష్ణలను మున్సిపల్ ఫోర్ లీడర్ బండి ప్రభాకర్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని శాలువాతో సన్మానించారు. అనంతరంబండి ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ అసోసియేషన్‌కు సంబంధించిన ఎలాంటి సమస్యనైనా పరిష్కరిస్తానని మరియు అసోసియేషన్ ఆఫీస్ కొరకు తన వంతు సహాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అఫ్జల్, బండి లక్ష్మణ్, మీసాల మహేష్ మరియు రమేష్, రాజేష్, శంకర్ మల్లేష్ శ్రీనివాస్ వెంకటి బి.శ్రీనివాస్ ఈ రమేష్ మల్లేష్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చందర్‌ను కలిసిన నారదాసు లక్ష్మణరావు



గోదావరిఖని,అక్టోబర్ 14, (మనం న్యూస్): బిఆర్ఎస్ పార్టీ రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు శనివారం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ని కలిసారు. ఎమ్మెల్యే చందర్ ఆయనను ఆత్మీయంగా స్వాగతించి, శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యే వెంట డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, బిఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.

## బిజెపిలో చేరిన నాయకులకు ఘనంగా సన్మానం




తిమ్మాపూర్, అక్టోబర్ 14, (మనం న్యూస్): ఇటీవల భారతీయ జనతా పార్టీలో చేరిన మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మాజీ జడ్పిటిసి సభ్యులు ఎడ్ల భాగ్య జోగిరెడ్డి లతో పాటు పలు గ్రామాలకు చెందిన నాయకులను కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ప్రతీ కార్యకర్త ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షులు సుగుర్తి జగదీ శ్వరాచారి, మాజీ సర్పంచ్ సదిరే సత్తయ్య, మాజీ ఎంపీటీసి తోడేంగ కొమురయ్య, ప్రధాన కార్యదర్శులు గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, కిన్నెర అనిల్, ఉపాధ్య క్షులు పబ్బ తిరుపతి, ఒడ్నాల రవీందర్,సీనియర్ నాయకులు రామిడి మల్లారెడ్డి, ఎడ్ల సంపత్ రెడ్డి, పడాల శ్రీనివాస్, గడ్డం అరుణ్, రేగుల శ్రీనివాస్, అల్లాడి రఘు, వరప్రసాద్, చింతల సంపత్ రెడ్డి, బొజ్జ కుమార్, కళ్లెం అనిల్ రెడ్డి, దుర్సెట్టి అజయ్, మాడిశెట్టి సత్యనారాయణ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్పీఎస్సీ బోర్డును తక్షణమే రద్దు చేయాలి



వెల్గటూర్, అక్టోబర్ 14, (మనం న్యూస్): టిఎస్పీఎస్సీ బోర్డు అనాలోచిత నిర్ణయాలతోనే విద్యార్థులు ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని, ఈ నేపథ్యంలో తక్షణమే బోర్డును రద్దు చేయాలని ధర్మపురి నియోజకవర్గ బీఎస్పీ పార్టీ ఇంచార్జ్ నక్క విజయకుమార్ డిమాండ్ చేశారు. శనివారం వెల్గటూర్ మండల కేంద్రంలో నిరుద్యోగ జేఏసీ చేపట్టిన సడక్ బంద్ కార్యక్రమానికి బిఎస్పి పార్టీ సంపూర్ణ మద్దతు తెలిపి శాంతి యుత ర్యాలీ చేపట్టి మృతురాలికి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో కలలతో సాధించుకున్న తెలంగాణలో నేడు కల్వకుంట్ల కుటుంబం రాజ్యమేలుతుందని, ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను ప్రభుత్వం మోసం చేస్తోందని విమర్శించారు. తక్షణమే బోర్డును రద్దుచేయాలని, గ్రూప్ వన్ అభ్యర్థులకు నష్టపరిహారం చెల్లించాలని, ప్రవళిక కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు కుషనపల్లి శ్రీనివాస్, బచ్చల స్వామి, నక్క గంగాధర్, దీకొండ రాజు, జెట్టి శ్రీనివాస్, గజ్జల స్వామి, కల్లేపల్లి తిరుపతి, తడగొండ కార్తీక్, గొడుగు అనిల్, బచ్చల స్వామి, కొత్తూరు శంకర్, దీకొండ అజయ్, బిరుదుల స్వామి, రామడుగు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాలాభిషేకాలే తప్ప అమలుకు నోచుకోని ప్రభుత్వ పథకాలు



కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్ 14, (మనం న్యూస్): మండలంలోని అంకంపల్లి మడిపల్లి, ఆశన్నపల్లి ఉషన్నపల్లి గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే విజయరమణారావుకు గడపగడపకు పాదయాత్ర నిర్వహించారు. మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు నేరుగా అమలు కాకున్నా పాలాభిషేకం చేసేటప్పుడు పది రూపాయల పాల ప్యాకెట్ పాలల్లో బిందెడు నీళ్లు పోసి అభిషేకం చేసుకుంటారని కనీసం కల్తీలేని పాలతో కూడా అభిషేకం చేసే పరిస్థితులు లేవని వారి పాలనకు అదే నిదర్శనంమని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని, ప్రభుత్వం మీదవ్యతిరేకతతో ప్రజలంతా కాంగ్రెస్ వైపే ముగ్గు చూపుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు బిఆర్ఎస్ కార్యకర్తలకే వస్తున్నాయి. తప్ప సమాన్యులకు నిరుపేదలకు రావడంలేదని ప్రభుత్వం మీద మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సార య్యగౌడ్, మండల అధ్యక్షులు గజనవేణ సదయ్య, అల్లం దేవేందర్, మాదాసి సతీష్, తులా మనోహర్‌రావు,బంగారు రమేష్,రాణవేణ శ్రీనివా స్, మోహన్ మొండయ్య,కాంగ్రెస్ కార్యకర్తలు,గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## బిజెపి గెలుపుతోనే నిరుద్యోగులకు ఉపాధి

- 60 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ నాయకులు చేసింది శూన్యం
- మంథని బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు బూడిద తిరుపతి



మంథని,అక్టోబర్ 14, (మనం న్యూస్): మంథని నియోజకవర్గంలో బిజెపి గెలుపుతోనే నిరుద్యోగులకు ఉపాధి దొరుకుతుందని బిజెపి పట్టణాధ్యక్షుడు బూడిద తిరుపతి అన్నారు. శనివారం మంథని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి పట్చటణ అధ్యక్షులు బూడిద తిరుపతి,పట్టణ ఇన్చార్జి సబ్బని సంతోష్ మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో టిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో కొట్లాడి 1200 మంది అమరులైనటువంటి విద్యార్థుల ఆత్మ బలిదానాల పునాదుల మీద నిర్మించుకున్న కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగుల జీవితాలతోటి చెలగాటం ఆడుతుందని అన్నారు. గ్రూప్ వన్ నోటిఫికేషన్ విడుదల చేసి పరీక్ష నిర్వహించిన అనంతరం గ్రూప్ వన్ పరీక్ష రద్దు చేయడం ద్వారా రెండు లక్షల మంది నిరుద్యోగులు అయోమయ పరిస్థితిలో ఉన్నారని అన్నారు. అదేవిధంగా గ్రూప్ 2 నోటిఫికేషన్ వేసి ఎన్నికలు ఉన్నాయి అనే సాకుతో పరీక్షలను వాయిదా వేయడం వలన తీవ్ర మనస్థాపానికి గురై ప్రభుత్వ ఉద్యోగం రాదేమోనని అసహనానికి గురై నిన్న రాత్రి వరంగల్ జిల్లాకు సంబంధించిన ప్రవళిక అనే నిరుద్యోగ విద్యార్థిని ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని టీఎస్పీఎస్సీ తప్పిదాలు వల్ల పరీక్షల నిర్వహణలో పాట వల్ల అనేకమంది నిరుద్యోగులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అన్నారు. తెలంగాణలోని నిరుద్యోగులు గ్రూప్ వన్,గ్రూప్ టు ఉద్యోగం సాధిస్తామనే సంకల్పంతో గ్రామాలను విడిచి హైదరాబాద్‌లోని హాస్టల్లో నిద్రాహారాలు మాని వేలాది, లక్షలాది రూపాయలను కోచింగ్ సెంటర్లకు చెల్లించి పరీక్షలకు సిద్ధమైతే సమయానికి పరీక్షలు రద్దుచేయడం వలన నిరుద్యోగులు ఆర్థికంగా,మానసికంగా ఎంతో నష్టపోయారని అన్నారు. డిగ్రీలు, పీజీలు, బీటెక్, ఎంటెక్, డిప్లమా చేసినటువంటి నిరుద్యోగులు ఉద్యోగాలు రాక మానసికంగా కృంగిపోయి చెడు పదార్థాలకు అలవాటు పడుతున్నారని అన్నారు. 2014 ఎన్నికల ముందు కేసీఆర్ ఇంటికొక ఉద్యోగం ఇస్తానని చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేశారని విమర్శించారు. నిరుద్యోగులకు 3016ల నిరుద్యోగ భృతి ఇస్తానని మోసం చేశారని అన్నారు. డిఎస్సీ నోటిఫికేషన్ ద్వారా టీచర్ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను కేసీఆర్ ప్రభుత్వం మానసిక బాధకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఉద్యోగులకు, టీచర్లకు, పోలీసులకు జీతాలు చెల్లించలేని పరిస్థితిలో పరిపాలన కొనసాగుతుందన్నారు. మంథని నియోజకవర్గంలో 60 సంవత్సరాల పాటు పరిపాలన చేసిన కాంగ్రెస్ పార్టీ 9 సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గంలో ఉన్న నిరుద్యోగుల కోసం ఒక్క ఫ్యాక్టరీ కూడా తీసుకురాలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే మంథని నియోజకవర్గంలోని బిజెపి అభ్యర్థి చంద్రుపట్ల సునీల్‌రెడ్డి గెలుపు ద్వారానే నియోజకవర్గంలో ఫ్యాక్టరీలు ఏర్పాటు ఆవుతాయని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రాల ఇన్చార్జ్ చిలువేరు సతీష్,దళిత మోర్చ మండల అధ్యక్షులు బూడిద రాజు,మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు బోసిల్లి మౌనిక,పట్టణ ప్రధాన కార్యదర్శి ఎడ్ల సాగర్, పట్టణ ఉపాధ్యక్షులు దాసరి శ్రవణ్, బిజెపి సీనియర్ నాయకులు చిదురాల మధుకర్‌రెడ్డి, బోయిని నారాయణ, అడ్డూరు మల్లేష్, సుదాకర్, బోసిల్లి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా బిఆర్ఎస్

- మంచిరామిలో గడపగడపకు ప్రచారం
- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి



సుల్తానాబాద్, అక్టోబర్ 14, (మనం న్యూస్): నిరుపేదలకు భారత రాష్ట్ర సమితి అండగా ఉంటుందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తెలియజేశారు. శనివారం సుల్తానాబాద్ మండలం మంచిరామిలో గడపగడపకు ప్రచారంలో పాల్గొని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరించి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని పథకాలను సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేసి పేదల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. అధికారం కోసం దొంగ హామీలు ఇస్తున్న కాంగ్రెస్ పార్టీని నమ్మద్దని,నమ్మి మోండి చేయికి ఓటు వేస్తే తిరిగి కష్టాలు మొదలవుతాయన్నారు. నియోజకవర్గంలో గత పాలకులు అభివృద్ధిని పట్టించుకోలేదని గత తొమ్మిదిన్నరేళ్లలో 40 ఏళ్లలో జరగని అభివృద్ధి చేసి చూపామన్నారు. బిఆర్ఎస్‌కు ఓటు వేస్తే మూడు పంటలు పండుతాయని కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మూడు గంటల కరెంటు మాత్రమే వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమితి జిల్లా కో ఆర్డినేటర్ పాల రామారావు, ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు, మండల పార్టీ అధ్యక్షుడు పురం ప్రేమ్‌చందర్‌రావు,రైతు సమితి మండల కో ఆర్డినేటర్ బోయిని రాజమల్లయ్య,వైస్ ఎంపీపీ కోట స్వప్న రాంరెడ్డి, పిఎసిఎస్ చైర్మెన్ జూపల్లి సందీప్‌రావు,సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సుజాత రమేష్, మాజీ సర్పంచ్ పడాల అజయ్, కన్వీనర్‌లు, మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, భారత రాష్ట్ర సమితి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రవళికది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే

- మృతురాలి కుటుంబాన్ని ఆదుకోవాలి
- పొన్నాల ఇంటికి వెళ్లిన కెటిఆర్ మృతురాలి గురించి ఆలోచించరా...?
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్



సిరిసిల్ల అర్బన్, అక్టోబర్ 14, (మనం న్యూస్): గ్రూపు-2 పరీక్ష వాయిదా పడిందన్న మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్న ప్రవళికది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే అని భారత విద్యార్థి ఫెడరేషన్ రాజన్న సిరిసిల్లా జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ అన్నారు. శనివారం స్థానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత సంవత్సరం కాలంలో ఎనిమిది మంది నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. సరైన ప్రణాళిక లేకుండా రాష్ట్రంలో టీఎస్పీఎస్సీ వ్యవరిస్తుండం వల్లనే యువతీ, యువకులు దిక్కుతోచని స్థితిలో బలవన్మరణాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ హయాంలో విద్యార్థులు, నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం వల్ల యువత ఆత్మహత్యల బారిన పడుతుంటే కెసిఆర్, కెటిఆర్‌లు కనీసం పలుకరించిన పాపాన పోవడం లేదని ప్రశాంత్ విమర్శించారు. రాజకీయాల కోసం పొన్నాల ఇంటికి వెళ్లిన కెటిఆర్‌కు, ప్రవళిక కుటుంబానికి భరోసానిచ్చే సమయం కూడా లేకపోవడం దురదృష్టకరమన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మృతురాలి కుటుంబానికి న్యాయం చేసి ఆదుకోవాలని, నిరుద్యోగులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో నిరుద్యోగులకు మద్దతుగా ఎస్ఎఫ్ఐ నిలుస్తుందని, రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు కుర్ర రాకేష్, జిల్లా నాయకులు పెండేల ఆదిత్య, అభిషేక్, వేణు, అరవింద్, సాయి చరణ్, నవీన్, భాను తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఎంగిలిపూల బతుకమ్మ

చిగురుమామిడి, అక్టోబర్ 14, (మనం న్యూస్): తెలంగాణలో అత్యంత ప్రాశస్త్యంగా జరుపుకునే బతుకమ్మ పండుగ వేడుకలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. బతుకమ్మ పండుగలో భాగంగా మొదటి రోజున జరుపుకునే చిన్న బతుకమ్మ (ఎంగిలి పూలు)ను మహిళలు అత్యంత ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని 17 గ్రామాలలో శనివారం ఎంగిలిపూల బతుకమ్మను ప్రారంభించారు రంగు రంగుల పూలను సేకరించి ఇంటికి రెండు బతుకమ్మలు చొప్పున ఆడబిడ్డలు బతుకమ్మలను అతి సుందరంగా పేర్చుకున్నారు. కొత్త బట్టలతో ముస్తాబై గ్రామాలలోని ప్రధాన వీధి చౌరస్తాలలో వాడవాడలా బతుకమ్మలు ఒక్క చోటకు చేర్చి రామ రామ ఉయ్యాలో శ్రీరామ రామ ఉయ్యాల అంటూ .లయబద్ధంగా పాడుతూ చప్పట్లతో చుట్టూ తిరుగుతూ బ్రతకమ్మలను కొలుచుకున్నారు.



## భవన కార్మికులు బైక్‌ల పేరుతో మోసపోవద్దు

- పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి



పెద్దపల్లి, అక్టోబర్ 14, (మనంప్రతినిధి): భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిళ్లు (బైకులు) వస్తున్నాయని దరఖాస్తుల పేరుతో కొందరు కార్మికులను మోసం చేస్తున్నారని భవన కార్మికులు ఎవరు మోసపోవద్దని, అదంతా తప్పుడు సమాచారమని భవన నిర్మాణ కార్మికుల సైమక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి తెలిపారు. పెద్దపల్లిలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఒక్కో దరఖాస్తుకు రూ. 100 నుండి రూ. 200ల వరకు వసూలు చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి దరఖాస్తులు చేసుకోమని ఎటువంటి సమాచారం లేదని స్పష్టం చేశారు. అప్లికేషన్ కోసం డబ్బులు అడిగితే తగిన గుణపాఠం చెప్పాలని కార్మికులను కోరారు. రాష్ట్ర ప్రభుత్వ వేల్ఫేర్ బోర్డు ద్వారా ఏమైనా సంక్షేమ పథకాలు కార్మికులకు ప్రవేశపెట్టినట్లయితే కార్మిక శాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తారని తెలిపారు. తప్పుడు సమాచారంతో భవన కార్మికులు మోసపోవద్దన్నారు. ఈకార్యక్రమంలో పెద్దపల్లి మండలాధ్యక్షులు క్యాదాసి శ్రీనివాస్, తాటిపాముల నర్సయ్య, జనరల్ సెక్రటరీ కుక్క మల్లేష్, కార్యదర్శి మేకల శ్రీకాంత్, సంతోష్, గుర్రం తిరుపతి, నాయకులు సబ్బు సతీష్, మొలుమూరి సంతోష్, తదతరులు పాల్గొన్నారు.


## బీఎస్పీని ఆదరిస్తున్న పెద్దపల్లి ప్రజలు

- బీఎస్పీలో భారీగా చేరికలు
- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష



పెద్దపల్లి, అక్టోబర్ 14, (మనంప్రతినిధి): బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున ఆదరిస్తున్నారని పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష అన్నారు. శనివారం దాసరి ఉష సమక్షంలో పెద్దపల్లి స్వగృహం నందు అసెంబ్లీ ఉపాధ్యక్షులు నార్ల గోపాల్ ఆధ్వర్యంలో పెద్దపల్లి మండలంలోని మూలసాల గ్రామం నుండి వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులు బీఎస్పీలో చేరారు. వారిని పార్టీ కండువాతో కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం దాసరి ఉష మాట్లాడుతూ బీఎస్పీకి రోజు రోజుకు ఆదరణ పెరుగుతుందని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు పెద్ద ఎత్తున పార్టీలో చేరారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో బీఎస్పీ భారీ మోజారిటితో గెలుస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు గొట్టె రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు కాంపల్లి బాబు, అసెంబ్లీ అధ్యక్షులు బొంగురు దుర్గయ్య, ఉపాధ్యక్షులు నర్ల గోపాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సతురి అనిల్, సుల్తానాబాద్ మండలాధ్యక్షులు ఆషాడపు రాములు, కొల్లూరినర్సయ్య, ఓం ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణపై అవగాహన సదస్సు



తిమ్మాపూర్, అక్టోబర్ 14, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా మానకొండూరు అసెంబ్లీ నియోజ కవర్గం పరిధిలోని రెవెన్యూ, పోలీస్ అధికారులకు ఎన్నికల నిర్వహణపై అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని శనివారం ఆలగునూరులోని ప్రైవేట్ బాంకెట్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులుగా మానకొండూరు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల అధికారి లక్ష్మికిరణ్, రూరల్ ఏసిపి కరుణాకర్ రావు, నోడల్ ఆఫీసర్, ఏసిపి మాధవితో పాటు ఆయా మండలాల తహసిల్దార్లు, సిఐలు, ఎస్సైలు, రెవెన్యూ, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికలపై అధికారులకు సిబ్బందికి అవగాహనతో పాటు శిక్షణ, విధి నిర్వహణ,తదితర అంశాల పై వివరించారు.

# తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక 'బతుకమ్మ'

- నెమరుగొమ్ముల శైలారావు
- సాంప్రదాయ బద్ధంగా ఆడి పాడిన మహిళలు




పెద్దవంగర, అక్టోబర్ 14, (మనం న్యూస్): తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని నెమరుగొమ్ముల శైలారావు అన్నారు. శనివారం మండలంలోని గ్రామ గ్రామాన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా ఆడపడుచులు నిర్వహించుకున్నారు. మండలంలోని వడ్డేకొత్తపల్లిలో మాజీ మంత్రి యతిరాజారావు మనుమరాలు నెమరుగొమ్ముల శైలారావు బతుకమ్మతో సాంప్రదాయ బద్ధంగా మహిళలందరితో కలిసి ఆడి పాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భాద్రపద మాసంలో వచ్చే ఎంగిలిపూల బతుకమ్మ (పెతరమావాస్య) పండుగను ఆడపడుచులందరూ ఎంతో భక్తి శ్రద్ధలతో, రంగురంగుల పూలను పేర్చి ఆ పూల మధ్యలో పసుపు ముద్ద గౌరమ్మను చేర్చి ఎంగిలిపూల బతుకమ్మ నుండి తొమ్మిది రోజులు సద్దుల బతుకమ్మ వరకు మహిళలు గ్రామంలో ఒక దగ్గర చేరి పూల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటారని అన్నారు. తెలంగాణలో గర్వించదగ్గ పండుగ, సంస్కృతి సాంప్రదాయాలకు నిలువుటద్దం, తెలంగాణ ప్రజల అస్తిత్వం, మహిళలకు గౌరవప్రదమైన పండగ ఒక్క బతుకమ్మ పండగేనని కొనియాడారు. ఈ పండుగలో అధిక సంఖ్యలో ఆడపడుచులు, పాల్గొన్నారు.

## సీఎం కెసిఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి

- ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్



మహబూబాబాద్, అక్టోబర్ 14, (మనం న్యూస్)ః సీఎం కెసిఆర్ తోనే తెలంగాణ అభివృద్ధి జరిగిందని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానిత్ శంకర్ నాయక్ అన్నారు. శనివారం మహబూబాబాద్ పట్టణంలో 1వ వార్డు ఈదులపూసపల్లి బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత తండాలను పంచాయతీలుగా చేసి గ్రామలను అన్నివిధాలుగా అభివృద్ధి చేశారన్నారు. గత 9 సవత్సరాలలో ప్రతి ఒక్కరికి సంక్షేమం అందే విధంగా పాలన సీఎం కెసిఆర్ అందించారని అన్నారు. మరో ఐదు సవత్సరాలు బి ఆర్ ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి ,సీనియర్ నాయకులు మార్నేని వెంకన్న, పార్టీ పట్టణ అధ్యక్షులు గద్దె రవి, యూత్ అధ్యక్షులు యాళ్ల మురళీధర్ రెడ్డి, ఇంచార్జ్ సుధగాని మురళి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక



మరిపెడ, అక్టోబర్ 14, (మనం న్యూస్): తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టి ప్రతి తెలంగాణ మహిళ సగర్వంగా ఆడుకునే ఆటవిడుపు పండుగ బతుకమ్మ పండుగ ఎంగిలి బతుకమ్మ బాధ్రపద మాసం మహా లయ అమావాస్య రోజు ప్రారంభమై ఎనిమిది రోజులపాటు ఆడపడుచుల నీరాజనాలు అందుకుని తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మతో సాగిపోయే పండుగ బతుకమ్మ పండుగ. ఈ పండుగను పురస్కరించుకొని శనివారం మున్సిపాలిటీ కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలోని మహిళలు తీరొక్క పూలతో తంగేడు, గుమ్మడి, గునుగు, కట్లబంతి, చామంతి, వంటి పూలతో బతుకమ్మను త్రికోణాకారంలో పేర్చి అలంకరించి, బతుకమ్మ చుట్టూ చప్పట్లు చరుస్తూ వలయంగా తిరుగుతూ ఒక్కొక్క పువ్వేసి చందమామ ఒక్క జాము ఆయ చందమామ శ్రీలక్ష్మీనీ మహిమలు గౌరమ్మ చిత్రమై పోతున్నమ్మా, తూర్పున తులసి వర్షం కురిసే ఉయ్యాలో పోయిరా బతుకమ్మ పోయిరావమ్మా అంటూ, పాటలు పాడారు. ఆయా గ్రామాలలో ఆచారాన్ని బట్టి చెరువులు, కుంటలకు తీసుకువెళ్లి సంబరంగా సంధ్యా సమయానికి ముందు ఆడారు. ఆ తరువాత చెరువులలో నిమజ్జనం చేశారు.

## వైఎస్ఆర్‌టిపి వైరా అసెంబ్లీ అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్న మేడా విజయ్ కుమార్



ఖమ్మం, అక్టోబర్ 14(మనం న్యూస్): హైదరాబాద్ లోటస్ పాండ్‌లో శనివారం ఆదివాసీ గిరిజన నాయకుడు నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేడా విజయ్ కుమార్ వైఎస్ఆర్ టిపి వైరా అసెంబ్లీ అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్నారు. వైఎస్ఆర్ టిపి లోటస్ పాండ్ ఆఫీస్ ఇంచార్జీ లింగా రెడ్డికి దరఖాస్తు అందజేశారు. అనంతరం మేడా మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మూడో పర్యాయం ఎలక్షన్ కి వెళ్తున్న సమయంలో కూడా తెలంగాణా రాష్ట్రంలో 12 ఎస్టీ నియోజకవర్గాల్లో ఒక్కటంటే ఒక్క సీటు కూడా ఆదివాసీ గిరిజనులుగా పిలువబడుతున్న ఎరుకలు కులస్తులకు కెటాయించాలేదన్నారు. వైయస్ఆర్ టిపి పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలమ్మ తమ వర్గానికి తప్పకుండా న్యాయం చేస్తారని ఆశిస్తున్నామని మేడా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి మేడా అనుచరులు మిత్రులు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రవళికది ఆత్మహత్య కాదు.. ప్రభుత్వ హత్య



గార్ల, అక్టోబర్ 14, (మనం న్యూస్): గడిచిన 9 ఏళ్లలో నిరుద్యోగులకు నిరాశ మిగిల్చి ఆత్మహత్యలు చేసుకోవడానికి కారణం బిఆర్ఎస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ పార్టీ గార్ల మండల కార్య నిర్వాహక అధ్యక్షుడు తాళ్లపల్లి కృష్ణ గౌడ్ ఆరోపించారు. స్థానిక గార్ల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశాములో మాజీ ఎంపీపీ ముల్కనూరు ఎంపీటీసీ మాలోత్ వెంకట్ లాల్, జాతీయ శ్రీ శక్తి అవార్డు గ్రహీత శంషాద్ బేగంతో కలిసి మాట్లాడుతూ ప్రవల్లికది ఆత్మహత్య కాదని ప్రభుత్వం చేతకానితనానికి పరీక్షలు సరిగ్గా నిర్వహించలేక రాత్రి పగలు కష్టపడి నిరుపేద కుటుంబాలలో నుంచి వచ్చిన విద్యార్థులు పరీక్షలు వాయిదా వేయడంతో నిరాశ చెంది ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని ఇది ఖచ్చితంగా ప్రభుత్వ హత్య అని ఆరోపించారు. రాష్ట్రంలో సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానని మాట ఇచ్చిన ఈ ప్రభుత్వం టీఎస్పీఎస్సీ నిర్వహణ చేతగానితనం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణాలనీ వారు అన్నారు. నిరుద్యోగ యువత ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదనీ రాబోయే 50 రోజుల తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ప్రతి నిరుద్యోగికి కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తుందని విద్యార్థులు అందరూ ధైర్యంగా ఉండాలని వారు కోరారు, ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దీకొండ రాము, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు బాపనపల్లి సుందర్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఎద్దు రవి, మైనార్టీ సెల్ మండల నాయకులు ఎండి హకీమ్, నాని గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణ

- ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్



మహబూబాబాద్, అక్టోబర్ 14, (మనం ప్రతినిధి): ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణ జరుగుతుందని జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీపాటిల్ అన్నారు. శనివారం రాబోయే శాసన సభ ఎన్నికల దృశ్య మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలలో అంతర్ జిల్లా సమన్వయ సమావేశం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ అంతర్ జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులు వాహనాల రాకపోకలు గురించి ఆయా జిల్లాల ఎస్పీలతో చర్చించారు.ఎన్నికల నేపథ్యంలో ములుగు మహబూబాద్ జిల్లా సరిహద్దుల్లో మావోయిస్టుల నుంచి ఇలాంటి అవంచానియా సంఘటనలు జరుగకుండా పటిష్టమైన నిఘా మరియు పోలీస్ గస్తి ఏర్పాట్లపై చర్చించారు. 50వేల రూపాయల కంటే ఎక్కువ మొత్తంలో నగదు రవాణా మద్యం ఇతర మాదకద్రవ్యాలు నియంత్రణ కోసం సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులలో నిర్వహణపై తనిఖీలుపై చర్చించారు.ఈ సమావేశంలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సంగ్రాం సింగ్ జీ పాటిల్ తోపాటు ములుగు ఎస్పీ గౌస్ ఆలం, ములుగు ఏఎస్పీ అశోక్ కుమార్, ఏటూరునగరంఏ. ఎస్పీ సంకీర్త్ సిరిశెట్టి,మహబూబాబాద్ అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, మహబూబాబాద్ డీఎస్పీ తీర్థాల సత్యనారాయణ పాల్గొన్నారు.

## పార్వతీ కుండ్, జగేశ్వర్ ఆలయాలను ప్రతి ఒక్కరూ సందర్శించాలి

- సోషల్ మీడియాలో ఫొటోలు షేర్‌చేసిన ప్రధాని మోడీ



న్యూఢిల్లీ, అక్టోబర్ 14 : ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రెండు రోజుల క్రితం ఉత్తరాఖండ్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. అక్కడి ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమైన పితోర్‌గఢ్‌లోని పవిత్ర పార్వతీ కుండ్‌లో ప్రధాని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మోడీ సంప్రదాయ దుస్తుల్లో కనిపించారు. తలపాగాతో పాటు స్థానిక సంప్రదాయ దుస్తులు ధరించి మోడీ ఈ పూజల్లో పాల్గొన్నారు. అలాగే ఢమరుకం, శంఖానాదాలతో శివుడిని ప్రార్థించారు. అనంతరం జోలింగ్‌కాంగ్‌లోని పార్వతి కుండ్ ఒడ్డున ఉన్న శివ-పార్వతీ ఆలయంలో కూడా ప్రధాని మోడీ పూజలు నిర్వహించారు. ఆ తర్వాత కైలాస శిఖరం ముందు కాసేపు కూర్చుని ధ్యానం చేశారు. ఆపై అక్కడి జగదేశ్వర్ ధామ్, సరిహద్దున ఉన్న గుంజీ గ్రామాన్ని కూడా సందర్శించారు. భారత్-చైనా సరిహద్దులోని పితోర్‌గఢ్‌కు వచ్చిన తొలి ప్రధాని నరేంద్ర మోడీయే కావడం విశేషం. ఈ సందర్భంగా గుంజీ గ్రామస్తులతోనూ సమావేశమయ్యారు ప్రధాని. అక్కడి గ్రామస్తులు తయారు చేస్తున్న స్థానిక ఉత్పత్తులను పరిశీలించి ప్రశంసలు కురిపించారు. అనంతరం తన పర్యటన వివరాలను ట్విట్టర్ వేదికగా అందరితో పంచుకున్నారు. 'ఉత్తరాఖండ్‌లోని పితోర్‌ఘర్‌లోని పవిత్ర పార్వతి కుండ్‌లో దర్శనంతో నేనెంతో సంతోషించాడు. ఇక్కడ పూజలు నిర్వహించి నేనెంతో పొంగిపోయాను. ఇక్కడ జరిగిన ఆది కైలాస దర్శనంతో నా మనసు కూడా ఎంతో సంతోషించింది. ప్రకతి ఒడిలో నెలకొని ఉన్న ఆధ్యాత్మికత, సంస్కతికి సంబంధించిన ఈ ప్రదేశం నుంచి మన దేశంలోని కుటుంబ సభ్యులందరూ సంతోషకరమైన జీవితాన్ని గడపాలని కోరుకుంటున్నాను' అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. తాజాగా ఉత్తరాఖండ్ పర్యటనకు సంబంధించిన ఫొటోలను ట్విట్టర్‌లో షేర్ చేశాడు ప్రధాని మోడీ. 'ఉత్తరాఖండ్‌లో మీరు తప్పక సందర్శించాల్సిన ప్రదేశం ఏమిటని ఎవ్వరైనా అడిగితే.. కుమావోన్ ప్రాంతంలోని పార్వతి కుండ్, జగేశ్వర్ ఆలయాల పేర్లను చెబుతాను. వీటిని ప్రతి ఒక్కరూ దర్శించుకోవాలి. ఇక్కడి ప్రకతి సౌందర్యం, దైవత్వం మిమ్మల్ని మంత్రముగ్ధులను చేస్తాయి. నిజం చెప్పాలంటే.. ఉత్తరాఖండ్‌లో సందర్శించదగిన ప్రదేశాలు చాలు ఉన్నాయి. పర్యాటకులు కూడా అధికంగా ఇక్కడికి వస్తుంటారు. నేను కూడా చాలా సార్లు ఈ రాష్ట్రాన్ని సందర్శించాను. కేదార్‌నాథ్, బద్రీనాథ్ వంటి పవిత్ర స్థలాలకు వెళ్లాను. ఈ ప్రదేశాలు నాకెంతో మధురానుభూతిని మిగిల్చాయి. అయితే పార్వతి కుండ్, జగేశ్వర్ ఆలయాలకు సందర్శించుకోవడం మాత్రం నా జీవితంలో మర్చిపోలేను' అని రాసుకొచ్చారు మోడీ.

## దేశంలో మోడీ, రాష్ట్రంలో కేసీఆర్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు

- సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాడ వెంకటరెడ్డి
- మంచిర్యాలలో సీపీఐ పార్టీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశాలు



మంచిర్యాల, అక్టోబర్ 14, (మనం న్యూస్): మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ హాల్ లో సీపీఐ పార్టీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాడ వెంకట రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల పై చర్చలు ముమ్మరంగా సాగుతున్నాయని తెలిపారు. దేశంలో ఏ ఎన్నికల్లోనైనా వామపక్ష పార్టీలు ప్రజా ఎజెండాను అమలు చేస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ఒకవైపు వామపక్షాల మద్దతు తీసుకొని.. మరోవైపు కేసీఆర్ హడావిడిగా అభ్యర్థులను ప్రకటించారని పేర్కొన్నారు. గతంలో మహాకూటమి ఏర్పాటులో జాప్యం జరగడంతో తమ పార్టీకి నష్టం జరిగిందని చెప్పారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీతో మంతనాలు జరుపుతున్నామని చాడ వెంకటరెడ్డి తెలిపారు. ఐదు అసెంబ్లీ సీట్లు అయిన బెల్లంపల్లి, హుస్నాబాద్, మునుగోడు, కొత్తగూడెం, వైరా అసెంబ్లీ సీట్లు ఇవ్వాలని ప్రతిపాదించామన్నారు. దేశంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో కేసీఆర్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆయన ఆరోపించారు. నరేంద్ర మోడీ నల్లధనం వెలికితీత, రెండు కోట్ల ఉద్యోగాల కల్పన నేటికీ అమలు చేయలేదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ ఫలాల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో సమగ్ర సర్వే చేసిన కేసీఆర్ ప్రజా ఆస్తులను దోచుకుంటున్నాడని మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో చట్టాలను చుట్టాలుగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని చాడ వెంకట రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో పోటీ పరీక్షలను వాయిదా వేస్తూ నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటూ కేసీఆర్ రాక్షస ఆనందం పొందుతున్నాడని విమర్శించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సాగునీరు అందక పంట పొలాలు ఎండుతున్నాయన్నారు. దేశంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీలను తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ధరణి పోర్టల్ దరిద్రపు పోర్టల్ గా ఉంది, ధరణి పోర్టల్ కి వైరస్ పట్టిందని దుయ్యబట్టారు. మతోన్మాద, దోపిడీ పాలన నుండి తెలంగాణ ప్రజలను రక్షించేందుకే లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం ఏర్పాటు అయ్యే కూటమిని గెలిపించాలనీ ప్రజలకు పిలుపునిచ్చారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలసిన ఎస్పీ



మహబూబాబాద్, అక్టోబర్. 14, (మనం ప్రతినిధి): మహబూబాబాద్ జిల్లా నూతన ఎస్పీ గా భాద్యతలు చేపట్టిన సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ శనివారం ఐ.డి.ఓ.సిలోని కలెక్టర్ చాంబర్ లో కలెక్టర్ కె.శశాంకను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు.

## ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ

- అంబరాన్నంటిన పూల పండుగ



గార్ల, అక్టోబర్ 14, (మనం న్యూస్): అశ్వయుజ మాసం భాద్రపద అమావాస్య రోజు నుండి తెలంగాణ ఆడపడుచులు ఎంతో అహ్లాదకరంగా తొమ్మిది రోజులు జరుపుకునే బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మను గార్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక శివాలయంలో జరిగిన పూల పండగ డిజే చప్పుల్లతో ఆడపడుచుల యువతల చిన్న పిల్లలు బతుకమ్మ పాటలకు చేసిన నృత్యాలతో అంబరాన్నంటాయి.ఈ కార్యమంలో సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ తోపాటు ఉప సర్పంచ్ కందునూరి ఉమా మహేశ్వ రావు, వార్డు సభ్యులు తోడేటి శ్రీనివాస్, ఈఒ కుమారస్వామి, బిల్ కలెక్టర్ కిషోర్ పట్టణ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి ఎర్రబెల్లి



తొర్రూరు, అక్టోబర్ 14, (మనం న్యూస్): మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన బూరుగు సత్తయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబాన్ని శనివారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఫ్లోర్ లీడర్, తొర్రూరు జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి సభ్యుడు తమ్మెర వీరభద్రరావు, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్దం వీరారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కొత్తూరు రమేష్, కొత్తూరు బ్రహ్మయ్య, తీగల సంజీవరెడ్డి, బూరుగు వెంకన్న గౌడ్, మార్క శ్రీనివాస్ గౌడ్ మరియు బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహాలయ అమావాస్య సందర్భంగా గోశాలకు దాణా వితరణ



ఖమ్మం, అక్టోబర్ 14(మనం న్యూస్)ః శ్రీ స్థంభాద్రి సేవా సమితి వారి ఆధ్వర్యంలో స్థానిక గొల్లగూడెం లోని ఓమ్ శ్రీకృష్ణ గోశాల భాద్రపద మాసం బహుళ అమావాస్య తిథి పురస్కరించుకొని నగర పెద్దలు, స్థానిక దాల్ మిల్ యజమానులు, గో ప్రేమికులు, సేవా సమితి సభ్యుల ద్వారా సేకరించిన రూ.67,000/-ల విలువగల గోదాణాకు సంభందించిన తవుడు, మినప, పెసర, కంది, బొబ్బర చున్నీ, బెల్లం బాక్సులు, ఆకుకూరలు, కూరగాయలు తదితర వస్తువులను శ్రీ స్థంభాద్రి సేవా సమితి వారు దాతల పక్షాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీ నరసింహారావు, సభ్యులు పల్లా లింగయ్య, సూరినేటి మల్లేశం, పులిపాటి సంపత్, దేవరశెట్టి రామారావు,పొట్టి ప్రసాద్, వంగవీటి నవీన్, పెనుగొండ రామ్మోహన్ రావు,బొగ్గవరపు నరసింహారావు,బచ్చు నాగరాజు, వంగవేటి శ్రీనివాసరావు, పబ్బతి ప్రదీప్, కొదుమూరి సురేష్, కటకం భాస్కర్, గజ్జి సూర్యనారాయణ, ఇద్దిగాని నాగేశ్వరావు, చల్లా రమేష్, సుంకర యల్లారావు, సిరికొండ వెంకటేశ్వర్లు, గోదేసి రమణ, వేముల కృష్ణ, మోతుకూరి భద్రయ్య, వెంకట రెడ్డి, గోశాల భాద్యులు శ్రీ ఓం నారాయణ ఖండేల్వాల్, కేసా హనుమంతరావు, చైన్సింగ్ రాజపురోహిత్ దాతల పేరున గోపూజలు చేయించి, దాతలందరకు ధన్యవాదములు తెలిపారు.

# గ్లోబల్ రెయిన్‌లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబురం

- ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులు

కూసుమంచి,అక్టోబర్ 14, (మనం న్యూస్) : కూసుమంచి మండల కేంద్రంలోని గ్లోబల్ రెయిన్ పాఠశాలలో శనివారం నిర్వహించిన బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. పాఠశాల పూలవనంలా మారింది. అంబరం నుంచి సంబురంగా అవని మీదికి వంగిన పూల సింగిడిని తలపించింది. రంగురంగుల పూల హంగులతో బతుకమ్మ వికసించింది. చిన్నారులు సంప్రదాయ వస్త్రధారణలో తీరొక్క పూలతో అందమైన బతుకమ్మలను పేర్చారు. తంగేడు, గునుగు, టేకు, గుమ్మడి, కలువ, బంతి పూలతో బతుకమ్మలను తయారు చేసి గౌరమ్మతో పూజించారు. విద్యార్థులు కూసుమంచి సెంటర్‌లో కోలాటాలు ఆడుతూ బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. చిన్నారులు బతుకమ్మ చుట్టూ సీతాకోకచిలుకల్లా తిరుగుతూ లయబద్ధంగా నృత్యాలు అందరిని అలరించాయి. విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ ఆడిపాడి సందడి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూసుమంచి



గ్రామ సర్పంచ్ చెన్న మోహన్ విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ గ్లోబల్ రెయిన్ బో పాఠశాల అంటేనే మతసామరస్యానికి, క్రమశిక్షణకు, ఉత్తమ విద్యకు మారుపేరని పాఠశాల కరస్పాండెంట్ ను కొనియాడారు.విశిష్ట అతిథిగా హాజరైన ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ మాట్లాడుతూ.. దేశంలోనే పూలను పూజించి, ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అని. ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై తొమ్మిది రోజుల పాటు జరుపుకునే ఈ గొప్ప పండుగ సందర్భంగా ఆడబిడ్డలందరికీ బతుకమ్మ పం



డుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎండీ ఎర్షాద్ అహ్మద్ మాట్లాడుతూ అందమైన రంగురంగుల పూలతో ప్రకృతిలో మమేకమై పేర్చే పూల పండగ బతుకమ్మ అని, దీనిని పండగల మాత్రమే కాకుండా శాస్త్రీయ పరంగా కూడా పూలలో దాగి ఉన్న ఔషధ గుణాలు అన్ని నీటిలోని కాలుష్యాన్ని తొలగించి మంచి ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాయని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకడమిక్ డైరెక్టర్ ఇంతియాజ్ అహ్మద్, పాఠశాల ఇంచార్జ్ జాహ్నవి, పాపారావు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా చందా వర ప్రసాద్



పినపాక, అక్టోబర్ 14, (మనం న్యూస్): పినపాక మండలం మల్లారం గ్రామానికి చెందిన చందా వర ప్రసాద్ ను యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా నియమించినట్లు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ధనసరి సూర్య, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. శనివారం మణుగూరు లో నియామకపత్రాన్ని వారు అందజేశారు. ఈ సందర్భంగా చందా వరప్రసాద్ మాట్లాడుతూ పినపాక యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా తనను గుర్తించినందుకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి, కార్యదర్శి సూర్యలకు కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేస్తానన్నారు.

## రేగళ్ల గ్రామపంచాయతీలో ఆయుర్వేదిక్ వైద్య శిబిరం

- వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- ఆయుర్వేదిక్ వైద్యాధికారి కుమారస్వామి



కరకగూడెం, అక్టోబర్ 14, (మనం న్యూస్): ప్రభుత్వ ఆయుర్వేదిక్ వైద్యాధికారి కుమారస్వామి అధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం రేగళ్ల గ్రామ పంచాయతీలోనీ మర్రి మొదలు పడిగాపురం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 80 మంది రోగులను పరీక్షించి మందులు పంపిణి చేయడం జరిగింది అని ఆయన తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని ప్రజలకు సూచించారు. పురాతన కాలం నుండి వస్తున్న వైద్యం ఆయుర్వేదిక్ వైద్యం అని ప్రతి ఒక్కరూ ఆయుర్వేదిక్ వైద్యం చేయించుకోవాలని ప్రభుత్వం అన్ని రకాల జబ్బులకు మందులు అందిస్తుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్ఓ శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ఉద్యోగానికి ఎంపికైన యువతి, యువకులకు సన్మానం



ఆళ్లపల్లి, అక్టోబర్ 14, (మనం న్యూస్): తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన పోలీస్ కానిస్టేబుల్ పరీక్ష ఫలితాలలో ఉత్తీర్ణులై ఉద్యోగం సాధించిన గుండాల, ఆళ్లపల్లి మండలలకు చెందిన నరెడ్ల ప్రశాంత్, పునేం సునీల్, గుండెబోయిన రాకేష్, ఇర్ప కల్పనలను గుండాల మండలం యాపలగడ్డ గ్రామానికి చెందిన సివిల్ విద్యార్థి పాయం సుధాకర్ శనివారం శాలువలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ప్రతి ఒక్క యువతీ యువకులు వీరిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని అన్నారు. మండలం నుంచి కానిస్టేబుల్ ఉద్యోగానికి ఆనందనియమని కానిస్టేబుల్ ఉద్యోగంతోనే ఆగకుండా పై స్థాయి ఉద్యోగాలకు కూడా ప్రయత్నం చేసి విజయం సాధించాలని వారిని ప్రోత్సహించారు. ప్రస్తుత కాలంలో ఉద్యోగాలకు అదిక పోటి ఉన్నప్పటికీ ఈ పోటీలో నెగ్గి ఉద్యోగం సాధించిన అభ్యర్థులను వారిని కనిపెంచిన తల్లిదండ్రులను కూడా అభినందించారు. అనంతరం పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడు ఈసం గోపయ్య ప్రమాదవశాత్తు మృతి చెందిగ వారి కుటుంబానికి తన వంతు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి ప్రవీణ్ , సిరినోముల శ్రీను, నరెడ్ల శ్రీను, టీఎస్ నాయుడు, బబ్బులు, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## విధిగా ప్రతి ఒక్కరు వ్యాధి నిరోధక టీకాలు వేయండి

- డబ్ల్యూహెచ్వో కన్సల్టెంట్ డాక్టర్ మేఘన



మధిర, అక్టోబర్ 14, (మనం న్యూస్): మండల పరిధిలోని పిహెచ్సి దెందుకూరు వైద్యులు డా. బోడ పృథ్వీరాజ్ నాయక్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏర్పాటు చేసిన టీకాల నిర్వహణ కార్యక్రమ పరిశీలకురాలు డా. మేఘన మధిర 2వ సబ్ సెంటర్ ఎస్సి కాలనీలో శనివారం నిర్వహించిన టీకాల కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. సిబ్బందికి సూచనలు ఇస్తూ 100 శాతం సార్వత్రిక టీకాల కార్యక్రమం పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి ఆరోగ్య సిబ్బంది హెచ్ఇఓ సనప గోవింద్, హెచ్ఎస్ సుబ్బలక్ష్మి, ఆరోగ్య పరివేక్షకుడు లంకా కొండయ్య, సీనియర్ ఎఎన్ఎమ్ వంగూరి విజయకుమారి, రెండవ ఎఎన్ఎమ్ జె విజయలక్ష్మి, ఆశ కార్యకర్తలు ప్రశాంతి, లక్ష్మి, రజిని, మార్తమ్మ, సుజాత, బస్తీ దవఖాన ఎమ్ఎల్‌పి హెచ్ అఖిల పాల్గొన్నారు.

# నా బిడ్డను కావాలనే హత్య చేశారు

- ప్రేమ పేరుతో నా బిడ్డను చంపి నా కుటుంబానికి దూరం చేశారు
- పోలీసుల విచారణలో నిజ నిర్ధారణలు తెలియాలి
- ఆత్మహత్య చేసుకున్న నిండు గర్భిణీ స్వప్న తల్లి, తమ్ముడు పలు ఆరోపణలు



పినపాక, అక్టోబర్ 14, (మనం న్యూస్): పినపాక మండలం బోటి గూడెం పంచాయతీ మడతన కుంట గ్రామానికి చెందిన కారం స్వప్న (28) బిటిపిఎస్‌లో జేపీఎగా విధులు నిర్వహిస్తూ ఈ నెల 4న ఉప్పాక గ్రామంలో తన ఇంటిలో ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన విధితమే.. ఈ సంఘటనపై స్వప్న తల్లి కారం అన్నపూర్ణ, తమ్ముడు కారం నవీన్ స్పందించి ప్రేమ పేరుతో స్వప్నను కాలేవరు సాయికుమార్ (29) వెంబడించి ప్రేమ వివాహం చేసుకుని, పథకం ప్రకారమే హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించాడని ఆరోపించారు. శనివారం విలేకరుల సమావేశంలో తమ గోడును వెల్లడించారు. ప్రేమ వివాహం చేసుకొని సంవత్సరం కాకముందే నిండు గర్భిణి అని కూడా చూడకుండా తన కూతురును మానసికంగా హింసించి మరొక్క మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని నిత్యం వేధించాడని తెలిపారు. అక్టోబర్ 4న విధులు నిర్వహిస్తున్న తన కూతురు స్వప్నను ఇంటికి రప్పించి సాయికుమార్ పథకం ప్రకారం హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించాడని ఆరోపించారు. అనంతరం భయభ్రాంతులకు గురై సాయి కుమార్ సైతం పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు వారు తెలిపారు. హత్యకు గల కారణాలు పోలీసుల విచారణలో వెల్లడించాలని, అలాగే పోస్టుమార్టం రిపోర్ట్‌లో సైతం నిజ నిజాలు బహిర్గతం అవుతాయని కుటుంబ సభ్యులు వెల్లడించారు. తన కూతురుకు ఉద్యోగం వచ్చిన సంతోషం మరవకముందే తమ కుటుంబానికి దూరం చేశాడని కన్నీరు మున్నీరుగా విలపించారు. పోలీసులు, ప్రభుత్వం తమకు కుటుంబానికి న్యాయం చేయాలని వారు కోరారు.

# ప్రారంభమైన పూల పండగ

- బతుకమ్మ గద్దెల వద్ద ఆడపిల్లల సందడి
- బతుకమ్మ పేర్చిన ఎంపీపీ రేగా కాళిక

కరకగూడెం, అక్టోబర్ 14, (మనం న్యూస్): తెలంగాణ ప్రతీక ప్రతి ఆడబిడ్డ ఆనందంగా జరుపుకునే పూల పండగ అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మ తో సందడి మొదలు తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మతో పూల పండగ పొగుస్తుంది. పితృదేవతలకు ఎంతో పవిత్రమైన మహాలయ అమావాస్యను 'పేతరమాస 'పెత్రమాస' అని తెలంగాణ జానపదాలలో పిలుస్తారు. అంటే ఈ దినాన పితృ దేవతలకు సమర్పించే పూజలన్నీ వారి ప్రసాదాలుగా భావింపబడుతాయి కనుక ఈ పర్వ దినాన ఎంగిలిపూల బతుకమ్మగా భావించడం తెలంగాణా సంప్రదాయం. ప్రజలు మహిళలు ఉపవాస దీక్షతో పూలను సేకరించి వాటిని రంగులతో అద్ది బతుకమ్మ తిరొక్క పూలతో అలంకరించి పూజలు నిర్వహిస్తారు. అనంతరం డప్పు వాయిద్యాలతో డిజె పాటలతో బతుకమ్మను గద్దెకు చేర్చి చిన్న పెద్ద తేడా లేకుండా బతుకమ్మ పాటలు పాడుతూ ఆహ్లాదకరంగా నృత్యాలు చేస్తూ ఆకట్టుకున్నారు. మొదటిరోజు గౌరీదేవికి పూజ చేసి తెలంగాణ సాంస్కృతి ఉట్టిపడేలా తెలంగాణ ప్రాంత బతుకమ్మను ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలలో బతుకమ్మ పండగ నిర్వహించడం గర్వకారణం.ఈ సందర్భంగా ఎంపీపీ రేగా కాళిక మాట్లాడుతూ. తెలంగాణ ప్రతి ఆడపడుచుకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలుపుతున్నామని మండల ప్రజలు ఆహ్లాదకరమైన వాతావరణంలో పండగ జరుపుకోవాలని ఆమె కోరారు.



# అఖిలపక్షం ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై రాస్తారోకో



తిరుమలాయపాలెం, అక్టోబర్ 14, (మనం న్యూస్): టీఎస్పీఎస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ అఖిలపక్ష ఆధ్వర్యంలో తిరుమలాయపాలెం మండల కేంద్రంలో సడక్ బంద్ నిర్వహిచారు. సిపిఎం కాంగ్రెస్ సిపిఐ ప్రజాపంద పార్టీలు కలిసి తిరుమలాయపాలెం మండల కేంద్రంలో పెద్ద ఎత్తున రాష్ట్ర బందు నిర్వహించారు. ప్రధానంగా ప్రస్తుత టీఎస్పీఎస్ బోర్డు చైర్మన్ సభ్యులను తొలగించాలని బోర్డులు రద్దు చేయాలని పబ్లిక్ సర్వీస్ కమిషన్ను సంపూర్ణంగా ప్రక్షాళన చేయాలని డీఎస్సీ పోస్టుల సంఖ్యను 13500 కు పెంచాలని పరీక్షలు రద్దుకు కమిషన్ బాధ్యత వహిస్తూ పరీక్ష రాసిన విద్యార్థులకు మూడు లక్షల నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ డిమాండ్ చేశారు. ఈ రాస్తరోకో ఉద్దేశించి కాంగ్రెస్ జిల్లా నాయకులు రాయల నాగేశ్వరరావు, చావా శివ రామకృష్ణ , మందడి ఇజ్రాయిల్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు, జడ్పిటిసి బెల్లం శ్రీను, సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, ప్రజాపంథా జిల్లా నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరావు, సిపిఐ నాయకులు చీమ రామకృష్ణ, పాల్గొని ప్రసంగించారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకు ఎన్ఎస్‌యుఐ జిల్లా నాయకులు జి మోహన్, పోట్ల కిరణ్ సిపిఎం నాయకులు వశపోంగు వీరన్న తుళ్లూరు నాగేశ్వరరావు దాసరి మహేందర్ నెర్సుల వెంకటేష్ దొండేటి నిర్మల్ రావు పప్పుల ఉపేందర్ నాగటి. సురేష్ పప్పుల ఉపేందర్ పప్పుల ప్రసాద్ కొమ్ము నాగేశ్వరరావు బి. రాములు పాపిట్ల సత్యనారాయణ మట్టి దుర్గాప్రసాద్ పిట్టల పాపారావు ఎంపీటీసీ గుగులోత్ పాపా నాయక్ సత్యనారాయణ జూలకంటి సాగర్ రెడ్డి ఎస్. రాము పాల్గొన్నారు.

# పొన్నాలపై రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు

- రేవంత్ రెడ్డిని రాష్ట్రంలో తిరగనివ్వం.. ఖమ్మంలో అడ్డుకొని తీరుతాం
- మున్నూరుకాపు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారా నాగేశ్వరావు
- రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

ఖమ్మం, అక్టోబర్ 14, (మనం న్యూస్): రాజకీయ కురువృద్ధుడు, హ్యాట్రిక్‌తో పాటు నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, 12 ఏళ్లు మంత్రిగా, పీసిసి అధ్యక్షుడిగా పనిచేసిన బీసీ నేత, మున్నూరుకాపు సంఘ నాయకులు పొన్నాల లక్ష్మయ్యను అగ్రకుల అహంకారంతో అవమానకరంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఖబర్దార్..! నీ వ్యాఖ్యలు వెనక్కు తీసుకుని క్షమాపణ చెప్పకపోతే నిన్ను రాష్ట్రంలో తిరగనివ్వం ఖమ్మంలో అడ్డుకొని తీరుతామని మున్నూరుకాపు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారా నాగేశ్వరరావు హెచ్చరించారు. పొన్నాల లక్ష్మయ్యపై అగ్రకుల అహంకారి రేవంత్ రెడ్డి అవమానకర వ్యాఖ్యలకు నిరసనగా శనివారం ఖమ్మం నగరంలోని మయూర్ సెంటర్లో మున్నూరుకాపు సంక్షేమ సంఘం జిల్లా కమిటీ, యువజన కమిటీ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి మయూరి సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు పార నాగేశ్వరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో అత్యధిక జనాభా క లిగిన బీసీలను అ గ్రకుల అహంకా రంతో రేవంత్ రెడ్డి లాంటి వాళ్లు అణిచివేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలంతా ఐక్యమైతే మీ స్థానం ఎక్కడో గుర్తు చేసుకోవాలన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో దొరలకు, గడిలకు వ్యతిరేకంగా మున్నూరుకాపులు పోరాడారని గుర్తు చేశారు. మున్నూరుకాపులకు సముచిత స్థానం కల్పించి, సహ కరిస్తే వారికి ఎ ల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. బిజెపి నుండి టిడిపికి, టిడిపి నుండి కాంగ్రెస్‌కు మారిన రేవంత్ రెడ్డి నిజాయితీగా పనిచేసిన కాపులను అవమానపరంగా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా, నిజాయితీపరుడుగా మంచి పేరున్న బండి సంజయ్‌ను ఇదే అగ్రకుల అహంకారంతో తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రకుల అహంకారంతో బీసీలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయ కుమార్, మున్నూరు కాపు సంఘం ఎపెక్స్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సర్దార్ పుట్టం పురుషోత్తం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పొన్నం వెంకటేశ్వరావు, మద్దూరి పూర్ణచంద్రరావు, కార్పొరేటర్ రాపర్తి శరత్, మాజీ కార్పొరేటర్ మా టేటి నాగేశ్వరరావు, పాల్వంచ రామారావు, గోళ్ళ వెంకట్, యువజన నాయకులు రాపర్తి రాజా, పారా ఉదయ్, పసుపులేటి వెంకట్, గోరెంట్ల రవి, ఆకుల సాయి, పాల్వంచ రాజేష్, నానబాల హరీష్, నాగసాయి శేఖర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



## బాబుకు మెరుగైన వైద్యం అందించాలి

- టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి చందా మధు



కరకగూడెం, అక్టోబర్ 14, (మనం న్యూస్): తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు అక్రమ అరెస్టుకు, వారి ఆరోగ్య పరిస్థితిపై ఆందోళన చెందుతూ నిరసనగా హైదరాబాదులో మియాపూర్ మెట్రో దగ్గర ఐటి ఉద్యోగులు శాంతియుతంగా నిరసన తెలుపుతున్న క్రమంలో వారిపై దాడి చేసినటువంటి విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, బాబుకు మెరుగైన వైద్యం అందించాలని తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చంద మధు డిమాండ్ చేశారు. టిడిపి జాతీయ అధికార ప్రతినిధి జ్యోష్ణ పై పోలీసులు ప్రవర్తించిన తీరుపై తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. వారిని అరెస్టు చేయడం తగదని, చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై ప్రతి ఒక్కరి మదిలో ఆందోళన ఉందని, దీనిపై ప్రతి ఒక్కరూ ఏదో ఒక రూపంలో నిరసన తెలుపుతున్నారని పేర్కొన్నారు. బాబుకి ఆరోగ్యరీత్యా ఏదైనా జరిగితే తెలుగు ప్రజల ఆగ్రహం పాటు 60 లక్షల మంది టిడిపి కార్యకర్తల ఆగ్రహం చవి చూడవలసి ఉంటుందని ఆయన అన్నారు. బాబు ఆరోగ్యం విషయంలో కేంద్ర ప్రభుత్వం కలగ చేసుకోవాలని కోరారు. తక్షణమే మెరుగైన వైద్యం అందించడానికి జైలు శాఖ అనుమతి ఇవ్వాలని వారిని ప్రైవేట్ హాస్పిటల్కు తరలించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఎంపీటీసీ ఏనుగుల మాలతి-శ్రీధర్ కుటుంబాన్ని పరామర్శించిన కందాళ



తిరుమలాయపాలెం, అక్టోబర్ 14 (మనం న్యూస్): తిరుమలాయపాలేం మండలం బీరోలు గ్రామ ఎంపీటీసీ ఏనుగుల మాలతి అత్త రామేశ్వరమ్మ ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న ఎంఎల్ఏ కందాళ ఉపేందర్‌రెడ్డి శనివారం బీరోలులోని ఆమె స్వగృహంలో చిత్రపటానికి పూల వేసి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి కుమారుడు శ్రీధర్ ని ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వంచర్ల అలివేలమ్మ, సత్యనారాయణరెడ్డి, ఏలూవారి గూడెం సర్పంచ్ దేవరం దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తనిఖీల్లో పట్టుబడిన రూ.లక్షన్నర నగదు సీజ్



మధిర, అక్టోబర్ 14, (మనం న్యూస్ ): మధిర ఆత్కూరు చెక్ పోస్ట్ వద్ద రూరల్ ఎస్ఐ ఎండి ఉఫాతుల్ రఫీ తన సిబ్బందితో కలసి తనిఖీల శనివారం చేస్తుండగా కారులో తరలిస్తున్న లక్షన్నర రూపాయల నగదు పట్టుబడ్డాయి. ఈ నగదుకు సంబంధించిన ఎటువంటి ఆధారాలు లేనందున నగదును సీజ్ చేసినట్లు ఎస్ఐ ఎండి ఉఫాతుల్ రఫీ తెలిపారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంజెపీ గురుకుల పాఠశాల విద్యార్థులు ఎంపిక



మధిర, అక్టోబర్ 14, (మనం న్యూస్): జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో రాష్ట్రస్థాయి పోటీలకు ఖమ్మం జిల్లా వనమా (కృష్ణాపురం) మహాత్మా గాంధీ జ్యోతి పూలే గురుకుల పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. శుక్రవారం నిర్వహించిన ఎస్‌జిఎఫ్ జిల్లా స్థాయి వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీల్లో మహాత్మా గాంధీ జ్యోతి పూలే బాలురు పాఠశాల నుండి పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఎంపికయ్యారు. వాలీబాల్ విభాగంలో వంశీ, హై జంప్ జి. ప్రవీణ్, డిస్కస్ త్రో రాష్ట్ర స్థాయికి ఎంపిక స్కూల్ విద్యార్థులను ప్రిన్సిపాల్ ఎస్ కే యాకోబు, పిటి వెంకటేశ్వరరావు అభినందనలు తెలిపారు.

10 మనం
Follow : @Manamnews
ఆదివారం | హైదరాబాద్ | 15 | 10 | 2023
www.manamnews.com
epaper.manamnews.com
నిజామాబాద్

# షాపింగ్ మాల్స్‌లో పాకిస్తాన్ జెండాలా?

- లవ్ జిహాద్ పేరుతో హిందు యువతులను మోసం చేసే కుట్రలా?
- ఖబడ్దార్... ఉరికించి ఉరికించి కొడతాం
- అట్లాంటి షాపింగ్ మాల్స్‌కు ఎట్లా అనుమతిస్తారు?
- ప్రవళిక ఆత్మహత్యపై తప్పుడు నివేదిక సిగ్గుచేటు
- పేపర్ లీకేజీ బాధ్యులు దర్జాగా తిరుగుతున్నారు.. బాధిత యువత ఆత్మహత్య పాలవుతోంది
- ఈ పాపం బిఆర్ఎస్ ప్రభుత్వానిదే
- బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 14, (మనం న్యూస్): ''షాపింగ్ మాల్స్ పేరుతో పాకిస్తాన్ జెండాలు తయారు చేసి పెడతారా? షాపింగ్ మాల్స్ అడ్డా చేసుకుని లవ్ జిహాద్ పేరుతో హిందు యువతులను మోసం చేసే కుట్రలకు పాల్పడుతుంటే ఏం చేస్తున్నారు? అట్లాంటి షాపింగ్ మాల్స్‌కు అనుమతి ఎట్లా ఇచ్చారు? తక్షణమే ఆ షాపింగ్ మాల్స్ ను మూసివేయాలి. లేనిపక్షంలో ఉరికించి ఉరికించి కొడతాం.'' అంటూ బీ జేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ధ్వజ మెత్తారు. శనివారం హైదరాబాద్ లోని ఓ షాపింగ్ మాల్ లో పాకిస్తాన్ జెండాలను విక్రయిస్తున్నట్లు వార్తలు రావడంతో బండి సంజయ్ కుమార్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. '' అట్లాంటి షాపింగ్ మాల్స్ ను పెట్టినోళ్లకు బుద్ధిలేదు.. అనుమతి ఇచ్చినోళ్లకు.. ప్రారంభించినోళ్లకు సిగ్గు లేదు...'' అంటూ దుయ్యబట్టారు. ప్రపంచకప్ క్రీడల్లో భాగంగా పాకిస్తాన్ పై భారత్ విజయ దుందుభి మోగించిన నేపథ్యంలో కరీంనగర్ లో క్రికెట్ అభిమానులు, బీజేపీ కార్యకర్తలు టవర్ సర్కిల్ లో బాణా సంచా పేల్చి సంబురాలు చేసుకున్నారు. బండి సంజయ్ కుమార్ స్వయంగా బాణా సంచా పేల్చి మిఠాయిలు తినిపిస్తూ సంబురాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గుజరాత్ లో ఇండియా, పాకిస్తాన్ మధ్య జరిగిన ప్రపంచ కప్ క్రికెట్ పోటీల్లో భారత్ గెలుపొందడం సంతోషం. చాలా అద్భుతమని, క్రీడాభిమానులు, దేశభక్తులంతా ఉదయం నుండి ఉత్కంఠగా ఎదురు చూశారని, ఈ తరుణంలో భారత్ గెలవడం చాలా ఆనందంగా ఉందన్నారు. కొందరు ఫాల్తుగాళ్లు అక్కడక్కడా ఉంటూ పాకిస్తాన్ గెలవాలని కోరుకుంటున్నారన్నారు. గతంలో కరీంనగర్ లో ఇట్లనే నల్ల జెండాలు పట్టుకుని తిరిగితే వీపంతా సాఫ్ చేసినం.. ఇక్కడ కాదు.. ఎక్కడ పాకిస్తాన్ కు అనుకూలంగా వ్యవహరించినా, పాకిస్తాన్ గెలవాలని కోరుకున్నా వాళ్లను రోడ్లపై ఉరికించి కొడతామని వ్యాఖ్యానించారు. షాపింగ్ మాల్స్ పేరుతో పాకిస్తాన్ జెండాలు తయారు చేస్తుండడం సిగ్గుచేటని సంజయ్ అన్నారు. హైదరాబాద్ లో ఓ షాపింగ్ మాల్‌లో పాకిస్తాన్ జెండాలు కన్పించాయని, షాపింగ్ మాల్ పేరుత్ దేశద్రోహానికి పాల్పడితే వీపంతా సాఫ్ చేస్తామని, ఉరికించి ఉరికించి కొడతామని, అవసరమైతే షాపింగ్ మాల్ పై దాడులు చేస్తామని, అట్లాంటి వాటిపై డేగ కన్ను వేయాలని డిమాండ్ చేశారు. రాజకీయాలకు సంబంధం లేకుండా దేశభక్తి కలిగిన వాళ్లంతా ఈ వైఖరిని ఖండించాలని పిలుపునిచ్చారు. లవ్ జిహాద్ పేరుతో హిందూ అమ్మాయిలను లోబర్చుకునే కుట్ర చేస్తున్నర ని, ప్రత్యేకంగా ఈ తతంగం జరిపేందుకు యువతను నియమిస్తున్నారని, వాళ్ల ద్వారా దేశ ద్రోహ కార్యకలాపాలకు పాల్పడుతున్నారని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. ఇతర రాష్ట్రాల్లో అట్లాంటి షాపింగ్ మాల్స్ పెడతానంటే తిరస్కరిస్తే.. తెలంగాణలో మాత్రం కేసీఆర్ కుటుంబం కమీషన్లకు కక్కుర్తి పడి అనుమతిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే అట్లాంటి షాపింగ్ మాల్స్ ను మూసివేసి, యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాని ఆయన డిమాండ్ చేశారు.


### ప్రవళిక ఆత్మహత్య ఘటనలో పోలీసుల స్టేట్‌మెంట్ సరైంది కాదు

గ్రూప్ 2 పరీక్ష నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం కారణంగా ఆత్మహత్య చేసుకున్న ప్రవళిక మరణం కంటే పోలీసులు ఇచ్చిన స్టేట్ మెంట్‌తో ఆమె కుటుంబ సభ్యులు ఎక్కువ బాధపడుతున్నారని బండి సంజయ్ పేర్కొన్నారు. ఆ అమ్మాయి నిన్ననే వాళ్ల అమ్మానాన్నలకు ఫోన్ చేసి పరీక్షల వాయిదావల్ల ఉద్యోగం సంపాదించలేకపోతున్నా, ఇబ్బంది పడుతున్నానంటూ స్వయంగా ప్రవల్లికే చెప్పిందన్నారు. అట్లాంటిది సిగ్గు లేకుండా అమ్మాయి మరణాన్ని కూడా తప్పుదోవ పట్టించి కుటుంబ సభ్యులను తప్పుదోవ పట్టిస్తూ మానసిక క్షోభకు గురి చేస్తారా? నిజంగా లవ్ ఫెయిల్ అయితే వెంటనే లవ్ లెటర్ ఎందుకు బయటపెట్టలేదు? నిరుద్యోగులంతా రోడ్లపైకి వచ్చాక వారి ఆందోళనను తప్పుదోవ పట్టించడానికి తప్పుడు లేఖలు సృష్టిస్తారా? నిజాయితీ పరులైతే దీనిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అవసరమైతే సీబీఐ విచారణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వమే లేఖ రాయాలని, అంతే తప్ప సిట్ పేరుతో విచారణను తప్పుదోవ పట్టిస్తే ఊరుకునేది లేదన్నారు. ఉద్యోగాల పేరిట నిరుద్యోగులకు ఆశ కల్పిస్తూ, నిబంధనలకు విరుద్ధంగా పరీక్షలు నిర్వహిస్తూ, వాటిని వాయిదా వేస్తోన్న బిఆర్ఎస్ ప్రభుత్వం మోసపూరిత వైఖరి వల్లనే రాష్ట్రంలో నిరుద్యోగుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయని సంజయ్ ఆరోపించారు. టిఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ అయిన తరవాత కూడా టీఎస్పీఎస్సీ బోర్డును కొనసాగించడం సిగ్గు చేటని, ఇది 30 లక్షల మంది నిరుద్యోగ యువతీ, యువకుల జీవితాలతో ఆటలాడుకోవడమే అన్నారు. పేపర్ లీకేజీ చేసిన వారు దర్జాగా బయట తిరుగుతున్నారని, ఆ పరీక్షలు రాసిన నిరుద్యోగులు మాత్రం ప్రాణాలు తీసుకుంటున్నారని, ఇంతటి విదారకర పరిస్థితికి బిఆర్ఎస్ ప్రభుత్వం బాధ్యత కాదా అని ప్రశ్నించారు.



## సింగరేణి కార్మికుల లాభాల వాటాకు బ్రేక్

- ఎన్నికల కోడ్ సాకుతో వాయిదా వేసిన యాజమాన్యం



మంచిర్యాల, అక్టోబర్ 14, (మనం న్యూస్): సింగరేణి యాజమాన్యం ప్రకటించినట్లుగా ఈ నెల 16న కార్మికులకు లాభాల వాటాను చెల్లించడం లేదు. ఈ విషయంపై అన్ని ఏరియాలకు శనివారం సాయంత్రం మెయిల్ ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. దాంతో 40వేల మంది సింగరేణి ఉద్యోగులు పరేషాన్ అవుతున్నారు. దసరా పండుగకు కుటుంబపరంగా ఆర్థిక భారం తీరుతుందని సంబర పడ్డ కార్మికులకు, తెలంగాణా శాసన సభకు సాధారణ ఎన్నికలు నవంబర్ 30న ఉన్నందున రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి జారీ చేసిన ప్రవర్తనా, నియామావళి ప్రకారం కట్టు బడి ఉండటానికి ఈ లాభాల వాటా చెల్లింపును మరో తేదీకి వాయిదా వేస్తున్నట్లు సింగరేణి యాజమాన్యం ప్రకటించడం ఆశనిపాతంగా పరిణమించింది. దాంతో మరోసారి ప్రస్తుత గుర్తింపు సంఘం టి.బి.జి.కే.ఎస్. కు ఇతర కార్మిక సంఘాలకు మధ్య మాటల యుద్ధం మొదలైంది. అయితే ఒక సమాచారం ప్రసార మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. కాంగ్రెస్ మిత్ర పక్షాలు ఎలక్షన్ కమిషన్ కు రాసిన లేఖ వల్లనే స్పెషల్ ఇన్సెంటివ్ విషయం పెండింగ్ పెట్టారని సింగరేణి అధికారులు ఈసీ ని కలిసి ఈ నిర్ణయం కొత్తది కాదని వివరించే ప్రయత్నం లో వున్నారని కనుక కార్మికులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అనే మాటలు అధికార పక్షం వైపే చుపెడుతున్నాయి. అయితే ప్రస్తుత గుర్తింపు సంఘం టి.బి.జి.కే.ఎస్. ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి మాత్రం ఒక వివరణ ఇచ్చారు .సింగరేణిలో 2022-23 ఏడాదికి సంబంధిన 16 శాతం లాభాల వాటా 711 కోట్లను ఎలక్షన్ కమిషన్ నిలుపుదల చేయడంపై ఎలక్షన్ కమిషన్ తో సింగరేణి యాజమాన్యం మాట్లాడి రెండు, మూడు రోజుల్లో సమస్య పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు.

## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

- మొదలైన బతుకమ్మ సంబరాలు
- మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ నిమజ్జనం





మిరుదొడ్డి, అక్టోబర్ 14, మనం న్యూస్: తెలంగాణ సంస్కృతి సాంప్రదా యాలను, ఆచారాలను చాటి చెప్పే అతి పెద్ద పండుగ బతుకమ్మ పండుగ. తెలం గాణ రాష్ట్ర ప్రజలందరూ చిన్నా పెద్ద అనే తేడా లేకుండా మహిళలంద రూ కలిసి కట్టుగా జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ. తెలంగాణ ఉద్య మంలో బతుక మ్మ పండుగ సంబరాలు చాలా కీలకమైన పాత్ర పోషించాయి. ప్రకృతి సిద్ధంగా లభించే రకరకాల పూ వులతో బతుకమ్మను పేర్చి పూవులను పూజించే పండుగ. బ తు కమ్మలో పల్లెవాసుల జీవన శైలి, శ్రామిక రైతుల బతుకు చిత్రం ఇమిడి ఉంటుంది. పుడమి పలకరింపు, ప్రకృతి పర వశం బతుకమ్మలో లీనమై ఉన్నాయి. బతుకమ్మ పండుగకు చాలా కథనాలు ప్రాచుర్యంలో ఉండడం జరిగింది. బతుకమ్మ వేడుకల సందర్భంగా మహిళలందరూ తమకు ఎలాంటి ఆప దలు రాకూడదని, తమ భర్త, పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తవద్దని బతుకమ్మను వేడుకుంటారు. బతుకమ్మను ఆశ్వ యుజ శుద్ధ పాఢ్యమి నుండి తొమ్మిది రోజులు ఆటపాటలతో అంగరంగ వైభవంగా జరుపుకునే పండుగ బతుకమ్మ. ఒక్కొ క్క రోజు ఒక్కొక్క పేరుతో బతుకమ్మను పేరుస్తారు. మొదటి రోజున ఎంగిలి పూల బతుకమ్మ, రెండవ రోజున అటుకుల బతుకమ్మ, మూడవ రోజున ముద్దపప్పు బతుకమ్మ, నాల్గవ రోజున నానబియ్యం బతుకమ్మ, ఐదవ రోజున అట్ల బతుక మ్మ, ఆరవ రోజున అలిగిన బతుకమ్మ, ఏడవ రోజున వేపకాయల బతుకమ్మ, ఎనిమిదవ రోజున వెన్నముద్దల బతుకమ్మ, తొమ్మిదవ రోజున సద్దుల బతుకమ్మ అని పిలుస్తూ తొమ్మిది రోజులు తొమ్మిది రకాల ప్రసాదాలతో అమ్మవారిని పూజిస్తారు. తొమ్మిదవ రోజైన సద్దుల బతుకమ్మనాడు ఆనందోత్సాహలతో ఆడిపాడి బతుకమ్మను చెరువులో నిమజ్జనం చేస్తారు. మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ సందర్భంగా శనివారం మిరుదొడ్డితోపాటు ఆయా గ్రామాల్లో వివిధ రకాల పూవులతో బతుకమ్మను పేర్చి అంగరంగ వైభవంగా బతుకమ్మ ఆటలాడారు.

## గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం



బోధన్, అక్టోబర్ 14, (మనం న్యూస్): పట్టణంలోని 32వ వార్డులో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్ళి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు పథకాలను ప్రతి ఒక్కరికి వివరించారు. అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీ అని ప్రజలు కాంగ్రెస్ కు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హరికాంత్ చారి, యూత్ ప్రెసిడెంట్ తలారి నవీన్, కౌన్సిలర్ హనుమంతరావు, దాము, బడు, ఎస్టి సెల్ ప్రెసిడెంట్ సాయి కృష్ణ, మైనార్టీ ప్రెసిడెంట్ కలీం, నాయకులు ఆదినారాయణ, హర్షద్, గంగన్న, దీన్ దయాల్, జహీర్, ఇనాయత్, ఆమెన్, వాహద్, రిజ్వాన్, సద్దాం, గుంజరి పోశెట్టి, మల్లు, సంతోష్, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

# సెంటిమెంట్ ఓకే.. అభివృద్ధి ఏదీ?

- బీఆర్ఎస్, బీజేపీలది రాజకీయ క్రీడ
- ప్రవళికది ఆత్మహత్య కాదు బీఆర్ఎస్ ప్రభుత్వ హత్య
- ప్రజలిచ్చే తీర్పుతో దిమ్మతిరిగేది బీఆర్ఎస్‌కే
- హుస్నాబాద్‌కు మెడికల్ కళాశాల ఎందుకివ్వలేదు
- కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్



హుస్నాబాద్,అక్టోబర్ 14, (మనం న్యూస్): హుస్నాబాద్ ఎన్నికల సెంటిమెంట్ అంటూ సినిమా డైలాగులు బాగానే కొడుతున్నారు. హుస్నాబాద్ అభివృద్ధి ఎందుకు జరగలేదంటూ కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రశ్నించారు. పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ఆయన మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ గౌడ్ మాటాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందే సౌరంగ మార్గం, కట్ట నిర్మాణంతో పాటు 80 శాతం పనులు పూర్తి చేసామన్నారు. తెలంగాణ వచ్చాక కుర్చీ వేసుకొని ప్రాజెక్టులను కడుతా ఏవడు అడ్డం వస్తాడో చూస్తా అన్న కేసీఆర్‌కు ఏవరం అడ్డం పోలేదన్నారు. పునరావస సమస్యలు పరిష్కరించకుండా ప్రాజెక్టును పూర్తి చేసుకున్నట్టా చేసుకోనట్టా నేడు సీఎం కేసీఆర్ సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేసారు. రైతుల కోసం ఒక మెట్టు దిగి ప్రతిపక్ష నాయకులమైనప్పటికి మంత్రి హరీశ్‌రావు దగ్గరికి చర్చల కోసం వెళ్లడం జరిగిందని ఆయన గుర్తు చేసారు. రాష్ట్రంలోని శాసనసభ్యులు ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ కోరుతుంటే హుస్నాబాద్‌లో మాత్రం ముఖ్యమంత్రే స్థానిక శాసనసభ్యుడి ఇంటికి వచ్చిన అభివృద్ధి గురించి అడగకపోవడం సిగ్గుచేటన్నారు. సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్ నియోజకవర్గాలు ఎలా అభివృద్ధి చెందాయో కేసీఆర్‌కు సెంటిమెంట్ అయిన హుస్నాబాద్ నియోజకవర్గం ఎందుకు అభివృద్ధి చెందలేదో చెప్పాలన్నారు. ప్రజలకు ఇష్టం లేకున్నా హుస్నాబాద్‌ను సిద్దిపేట జిల్లాలో కలిపారని అటువంటపుడు హుస్నాబాద్‌కు ఎందుకు మెడికల్ కళాశాల కేటాయించలేదన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ప్రతి గడప గడపకు తెలియజేస్తున్నామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు ప్రామిసరి నోట్ల లాంటివని, ఆర్ గ్యారంటీల పై ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలను ఆశ్రయిస్తే నేరుగా మీ వద్దకే వచ్చి ఇస్తారన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన నిలబెట్టుకోవడంలో కాంగ్రెస్ పార్టీకి మించిన మరొక రాజకీయ పార్టీ లేదన్నారు. దీనికి నిదర్శనమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అన్నారు. 2004 నుండి 2014 వరకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలో ఏ ఒక్క హమీనైనా అమలు చేయలేదా చెప్పండి అంటూ సవాలు విసిరారు. డబుల్ బెడ్‌రూమ్‌లు హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎన్ని కట్టించింఢ్రు అంటూ ఆయన ప్రశ్నించారు. దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఏమైందంటూ ఆయన మండిపడ్డారు. బిస్వాల్ కమిటీ చెప్పినట్టుగా 2,91,000 ఖాళీలుంటే ఆ ఖాళీలను నింపే ప్రయత్నం చేయలేదన్నారు. డిఎస్సీ, గ్రూపు-1 2014 నుండి ఇప్పటి వరకు పడలేదు పడ్డది ఒకటి పరీక్షలు రాసిన తర్వాత పేపర్ లీకేజీలు యువత భవిష్యత్తును ఆగం చేసారని ఆయన మండిపడ్డారు. టిఎస్‌పిఎస్‌సిలో అవకతవకలతో మనోవేదనకు గురైన విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన తెలిపారు. ప్రవళికది ఆత్మహత్య కాదు..బీఆర్ఎస్ ప్రభుత్వ హత్య అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో ఆడకుంటుందని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షల కోసం విద్యార్థులు అప్పుల పాలయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. పరీక్షల నిర్వహణలో తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అట్టర్ ఫ్లాప్ అయ్యిందన్నారు. అవినీతికి నిలయంగా టి.ఎస్.పి.ఎస్.సి.మారిందన్నారు. కేసీఆర్ హుస్నాబాద్‌కు రండి...సెంటిమెంట్ ఓకే కానీ డెవలప్‌మెంట్ మీద నిర్లక్ష్యం ఎందుకు జరిగిందో ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేసారు. సినిమా డైలాగులు మాట్లాడి నేను వెళ్లిపోతా అంటే ప్రజలు ఇవ్వాళ మార్పు కోరుకుంటున్నారని ఆయన స్పష్టం చేసారు. కేంద్రం మిమ్మల్ని, మీరు కేంద్రంను తిట్టినట్టు చిత్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రజల వ్యతిరేకతను తగ్గించుకోవడానికి బీజేపీ, బీఆర్ఎస్ డ్రామాలు ఆడుతున్నాయని ఆయన మండిపడ్డారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ఇంటింటికి బంగారం పంచినా బీఆర్ఎస్‌ను ప్రజలు విశ్వసించలేరన్నారు. బిఆర్ఎస్ అబద్దాల ప్రభుత్వమని ప్రజలందరికీ తెలిసిపోయిందన్నారు. ప్రజలు ఇచ్చే తీర్పుతో బిఆర్ఎస్ నేతల దిమ్మతిరగనుందన్నారు. గృహలక్ష్మీ, దళితబంధు పథకాలను బీఆర్ఎస్ కార్యకర్తలకే ఇచ్చారంటూ ఆయన ఆరోపించారు. ల్యాండ్ సాండ్ మాఫియాల వద్ద వసూలు చేసిన పైసలు బీఆర్ఎస్ దగ్గర ఉన్నాయన్నారు. రాష్ట్రం మొత్తం రూ.57 కోర్టులు మంజూరు అయితే హుస్నాబాద్ నియోజకవర్గ వివాదాల పరిష్కారం కోసం ఒక సబ్‌కోర్టును మంజూరు చేయకపోవడం పై కేసీఆర్ సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో పిసిసి సభ్యుడు కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, డిసిసి కార్యదర్శి చిత్తారి రవీందర్, కరీంనగర్ డిసిసి అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్‌కుమార్ నేత, ఆయా మండలాల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య, బంక చందు, మంద ధర్మయ్య, కంది తిరుపతిరెడ్డి, నాయకులు ఎం.డి. హసన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, రాష్ట్ర మహిళా నాయకురాలు బోనగిరి రజిత, నాయకులు ఎం.డి.హసన్, మల్లేష్‌యాదవ్, యువత నియోజకవర్గ ఉపాధ్యక్షుడు దూలం శ్రీనివాస్‌గౌడ్ ఆయా మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

## భారత జాగృతి బతుకమ్మ సంబురాలను విజయవంతం చేయాలి



బోధన్, అక్టోబర్ 14, (మనం న్యూస్): భారత జాగృతి ఆధ్వర్యంలో ఈ నెల 18న బోధన్‌లో తలపెట్టిన బతుకమ్మ సంబరాలను విజయవంతం చేయాలని భారత జాగృతి జిల్లా అధ్యక్షులు అవంతి రావు కోరారు. శనివారం బోధన్ రైస్ మిల్ అసోసియేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ శక్కర్ నగర్ చౌరస్తా నుండి గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ వరకు వేలాది మందితో ర్యాలీగా వెళ్లి సుమారు పదివేల మంది మహిళలతో బతుకమ్మ ఆడుతారని తెలిపారు. ఈ కార్యక్రమానికి బోధన్ నియోజకవర్గ మహిళలు వేలాది సంఖ్యలో పాల్గొనాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, బోధన్ శాసనసభ్యులు షకీల్ అమెర్ హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో భారత్ జాగృతి బోధన్ నియోజకవర్గ కన్వీనర్ గట్టు హరికృష్ణ, రాష్ట్ర కార్యదర్శి భరద్వాజ్ ,జాగృతి యువజన విభాగం బోధన్ నియోజకవర్గ కన్వీనర్ న్యావనంది శ్రీకాంత్, పట్టణ అధ్యక్షులు ఇబ్రహీం మరియు బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు రవీంద్ర యాదవ్,స్థానిక కౌన్సిలర్స్ దూప్ సింగ్,గంగాధర్ గౌడ్,సత్యం,తోకల గంగాధర్, గుమ్ముల అశోక్ రెడ్డి, అశ్వక్ అలి, బిఆర్ఎస్ యువజన అధ్యక్షులు శంకర్ గౌడ్, ఇతర విభాగాల అధ్యక్షులు, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కెసిఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఇంటింటి ప్రచారం



చిగురుమామిడి, అక్టోబర్ 14, (మనం న్యూస్): హుస్నాబాద్ పట్టణంలో ఆదివారం నిర్వహించనున్న ముఖ్యమంత్రి కెసిఆర్ బహిరంగ సభను విజవంతం చేయాలని కోరుతూ మండలంలోని కొండాపూర్ గ్రామంలో శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ పెద్దపల్లి భవాని అరుణ్ కుమార్‌తో కలిసి చిగురుమామిడి ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ మహిళలకు బొట్టు పెట్టి ఈ సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామం నుండి దాదాపు వేయి మంది పాదయాయాత్ర ద్వారా కదలి రానున్నట్లు తెలిపారు. గ్రామం నుంచి పాదయాత్ర ద్వారా సభాస్థలికి చేరుకుంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తోడేటి శ్రీనివాస్, గ్రామ ఇంచార్జ్ ఎంపిటిసిల ఫోరమ్ మండల అధ్యక్షులు మిట్టపెల్లి మల్లేశం, నాయకులు పెద్దపల్లి రవీందర్, చీకుంట్ల సది, యాదగిరి, కుమార్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక బహిష్కరణ హేయమైన చర్య

- బాధ్యులపై చర్యలు చేపట్టాలి
- ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు ప్రవీణ్

మెట్‌పల్లి, అక్టోబర్ 14, (మనం న్యూస్): మండలంలోని రామారావు పల్లె గ్రామంలో మూడు కుటుంబాలను సాంఘిక బహిష్కరణ చేయడం సభ్య సమాజం తలదించుకునే హేయమైన చర్యని ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు గోరుమంతుల ప్రవీణ్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రామారావు పల్లికి చెందిన బద్ది రవిబాబు, చిలివేరి మల్లేశం, సల్ల జనార్ధన్‌ల కుటుంబాలను గ్రామ పెద్దలు సాంఘిక బహిష్కరణ చేయడం దారుణమన్నారు. వారి ఆదేశాల మేరకు దుకాణాల్లో నిత్యావసర సరుకులు కూడా ఆ కుటుంబాలకు ఇవ్వడం లేదని, అలాగే ఆ గ్రామంలో వారితో ఎవ్వరూ మాట్లాడటం లేదని తెలిపారు. ఆ మూడు కుటుంబాలతో ఎవ్వరూ మాట్లాడకూడదని గ్రామ సర్పంచ్ భర్త, గ్రామ పెద్దలమని చెప్పుకునే వ్యక్తులు హుకూం జారీచేసారని తెలిపారు. రాజ్యాంగాన్ని అపహాస్యం చేసి రామరావుపల్లె గ్రామంలో స్వంత రాజ్యాంగాన్ని అమలుపరుస్తున్న సదరు వ్యక్తులపై సంబంధిత అధికారులు విచారించి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఛలో రామారావుపల్లె పిలుపునిచ్చి ఆందోళన నిర్వహిస్తామని ప్రవీణ్ హెచ్చరించారు.



# ఆనందోత్సాహాల మధ్య ప్రారంభమైన బతుకమ్మ పండుగ

హుజురాబాద్ టౌన్, అక్టోబర్ 14, (మనం న్యూస్): తెలంగాణ పల్లెల్లో మహిళలు ఆనందోత్సాహాల మధ్య భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండుగ వేడుకలు శనివారం హుజురాబాద్ పట్టణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు తంగేడు, చామంతి, గునుగు, బంతి, కట్లపూవు తదితర పూలతో బతుకమ్మలను తీర్చిదిద్దారు. అనంతరం బతుకమ్మలను పట్టణంలోని శివాలయం వద్దకు వెళ్లి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ వేడుకలను జరుపుకున్నారు. పట్టణంలో శివాలయం వద్ద, మామిళ్ల వాడ, విద్యానగర్ డిసి ఎమ్ ఎస్‌లో, సూపర్ బజార్ రోడ్లలో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు మున్సిపల్ చైర్పర్సన్ గందె రాధిక వైస్ చైర్పర్సన్ నిర్మల కమిషనర్ సమ్మయ్య, కౌన్సిలర్ తోట రాజేంద్ర ప్రసాద్, పాలకవర్గం బతుకమ్మ ఏర్పాట్లను చేశారు బతుకమ్మ ఆడే ప్రాంతంలో రంగురంగుల దీపాల తో పాటు విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు హుజురాబాద్ టౌన్ సిఐ బొల్లం రమేష్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు.









## మున్నూరు కాపు సంఘం జిల్లా ప్రచార కార్యదర్శిగా గీట్ల సుమిత్



మంచిర్యాల, అక్టోబర్ 14, (మనం న్యూస్): తెలంగాణా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగా, మున్నూరు కాపు మంచిర్యాల జిల్లా ప్రచార కార్యదర్శిగా గీట్ల సుమీత్ నియమితులయ్యారు. శనివారం మంచిర్యాల జిల్లా మున్నూరు కాపు ప్రభుత్వ ఉద్యోగుల, రిటైర్డ్ ఉద్యోగుల ఆత్మీయ సమావేశం పట్టణంలో జరిగింది. ఈ సందర్భంగా గీట్ల సుమిత్‌ను సంఘం జిల్లా ప్రచార కార్యదర్శిగా, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. సుమిత్ మంచిర్యాల జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో సబార్డినేట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. జిల్లా మున్నూరు కాపు కార్యవర్గ సభ్యులు, మంచిర్యాల జిల్లా మున్నూరు కాపు ఉద్యోగ మిత్రులందరూ ఆయన ఎన్నికల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## మంచిర్యాల హైటెక్ సిటీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి వెలుగు శిబిరం



మంచిర్యాల, అక్టోబర్ 14, (మనం న్యూస్): మంచిర్యాల హైటెక్ సిటీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం హాజీపూర్ మండలం వెంకటాపూర్, పెద్దంపేట గ్రామాల్లో కంటి వెలుగు శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 60 మంది ప్రజలు హాజరై పరీక్షలు చేసుకున్నారు. వారికి బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించిన వైద్యులు, స్క్రీనింగ్ చేయగా సుమారు 25 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని నిర్ధారించారు. వారిని సోమవారం కరీంనగర్ జిల్లా రేకుర్తి కంటి ఆసుపత్రికి పంపించడం జరుగుతుందని హైటెక్ సిటీ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ బాధ్యులు హనుమంతరావు, కృష్ణమూర్తి, పూరెల్ల పోచమల్లు, నరోత్తం రావు, భూమరావు, ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసే వరకు ప్రజావాణి రద్దు

- కలెక్టర్ బదావత్ సంతోష్




మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 14 (మనం న్యూస్): శాసనసభ నియోజకవర్గ ఎన్నికల కార్యాచరణ అమలులో ఉన్నందున ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి డిసెంబర్ 5వ తేదీ వరకు అమలులో ఉంటుందని, తదుపరి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించు తేదీని తెలియజేస్తామని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## అమావాస్య సందర్భంగా సామూహిక అన్నదానం



మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 14, (మనం న్యూస్): స్థానిక వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అమావాస్య పురస్కరించుకొని శనివారం ఐబి చౌరస్తా లోని ప్రభుత్వ ఆసుపత్రి ముందు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 500 మంది నిరుపేదలకు, మానసిక వికలాంగులకు చిలువేరు స్వరాజ్యం సహకారంతో పిత్ర అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో వాసవి క్లబ్ జిల్లా క్యాబినెట్ సెక్రెటరీ అప్పాల శ్రీధర్, అంతర్జాతీయ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు దొంతుల ముఖేష్, రాచర్ల చంద్రశేఖర్, జిల్లా వీకేఎస్సి ఇన్చార్జి ఉత్తూరి రమేష్,, జోన్ చైర్మన్ కేశెట్టి వంశీకృష్ణ, వాసవి క్లబ్ అధ్యక్షుడు నలమాసు ప్రవీణ్, కార్యదర్శి ఎర్రం వెంకటేష్, కోశాధికారి చిలువేరు మహేష్, వాసవి క్లబ్ నాయకులు పడకండి శ్రీనివాస్, అయిత శ్రీనివాస్, చిలువేరు ప్రవీణ్, నల్మాస్ రమేష్, తోట రాజయ్య, చందూరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## హైస్కూల్ మైదానంలో బిగ్ స్క్రీన్ ఏర్పాటు



హుజురాబాద్ అర్బన్, అక్టోబర్ 14 (మనం న్యూస్): భారత్ పాకిస్తాన్ జట్ల మధ్య జరిగే క్రికెట్ మ్యాచ్‌ను క్రీడాభిమానులు వీక్షించేందుకు హుజు రాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్న త పాఠశాల మైదానంలో ఎ మ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి శనివారం బిగ్ స్క్రీన్ ఏర్పాటు చేశారు. క్రీ డాభిమానుల కోరిక మేరకు ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి స్క్రీన్ ఏర్పాటు చే యగా వందలాది మంది యువకులు క్రీ డాకారులు పిల్లలు హై స్కూల్ గ్రౌండ్‌లో స్క్రీన్‌పై క్రికెట్ మ్యాచ్ చూసి ఆనం దించారు. ఈ సందర్భంగా క్రీడాభిమానులు ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. హుజ రాబాద్ లోనే కాకుండా జ మ్మికుంట వీణవంక ఇల్లంతకుంట కమ లాపూర్ మండల కేంద్రాల్లో సైతం బిగ్ స్క్రీన్ ల ను ఏర్పాటు చేశారు.

## మున్నూరు కాపు ఉద్యోగులను బలోపేతం చేయాలి

- టిఎంకెఇడబ్ల్యుఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇటిక్యాల కిషన్




మంచిర్యాల, అక్టోబర్ 14, (మనం న్యూస్): తెలంగాణా మున్నూరు కాపుకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులను జిల్లా, మండల స్థాయిలో బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని టిఎంకెఇడబ్ల్యుఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇటిక్యాల కిషన్ కోరారు. మంచిర్యాల పట్టణంలోని సున్నం బట్టి వాడ ఏరియాలో శనివారం మన మంచిర్యాల జిల్లా మున్నూరు కాపు ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్డ్ ఉద్యోగుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కిషన్ మాట్లాడుతూ తెలంగాణా మున్నూరు కాపు ప్రభుత్వ ఉద్యోగుల, రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక మండలి సమావేశం హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణాలో 33 జిల్లాలోని 83 శాఖల మున్నూరు కాపు బాధ్యులు హాజరుఅవుతారన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ డిఐజి, పోలీస్ సర్వీస్ రూల్స్ కమిటీ చైర్మన్ ఎడ్ల గంగాధర్ పటేల్, విశిష్ట అతిథిగా సలాది మృణాళిని పటేల్, ప్రత్యేక అతిథులుగా సునుకుల సుధాకర్, కొలిశెట్టి లక్ష్మయ్య ఇంకా ఇతర 33 జిల్లాల కార్య వర్గ సభ్యులు హాజరు అవుతున్నట్లు తెలిపారు.ఈ సమావేశానికి మున్నూరు కాపు ఉద్యోగ మిత్రులందరూ పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బొద్దు శ్రావన్, ఆకుల లక్ష్మన్, బాపు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్ల చెంతకు చేర్చాలి

- ప్రభుత్వ విప్ బాల్క సుమన్



మంచిర్యాల, అక్టోబర్ 14, (మనం న్యూస్): ప్రభుత్వ చేపట్టిన ప్రతి అభి వృద్ధి పనిని ఓటర్ల చెంతకు చేర్చాలని, ప్రభుత్వ విప్, చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్ కోరారు. శనివారం మంచిర్యాల జిల్లాలోని చెన్నూరు నియోజవర్గం జైపూర్ మండల కేంద్రంలోని పెగడపల్లి గ్రామ సర్పంచ్ పడాల మల్లాగౌడ్ ఇంటి వద్ద ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి ఎన్నికల ప్రచారానికి సంభందించి విధి విధానాలు వివరించారు. ప్రతి కార్యకర్త, నాయకులు అసూయలు, కోపాలకు పోకుండా అందరితో సమన్వయంగా ఉంటూ బిఆర్ఎస్ గెలుపుకు, తన గెలుపుకు సహకరించాలని కోరారు. 110 పేజీల మన ప్రభుత్వ ప్రగతి నివేదిక ను చూసిన వారు ఎవరైనా మన పార్టీకి తప్ప వేరే పార్టీకి ఎవ్వరు ఓటు వేయరని అంటూ నివేదికను అందరికి నివేదించారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా, మన చెన్నూర్ నియోజక వర్గంలో ప్రభుత్వ అభివృద్ధి పనులు, కళ్యాణ లక్ష్మి, వ్యసాయ రంగం, పోడుభూములు, సింగరేణి కార్మికులకు ఇళ్ళ పట్టాలు ఇలా ప్రతి కార్యక్రమాల అభి వృద్ధి పుస్తకం లోని అంశాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని నాయకులను, కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో జైపూర్,భీమారం మండలాలకు చెందిన బారాసా పార్టీ నాయకులూ ,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కెకె-5 గనిని సందర్శించిన జిఎం మనోహర్




మందమర్రి, అక్టోబర్ 14, (మనం న్యూస్): కళ్యాణిఖని 5 భూగర్భ గనిని ఏరియా జనరల్ మేనేజర్ మనోహర్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని, సంస్థ నిర్దేశిత లక్ష్యాల కోసం అధికారులు కార్మికుల సమిష్టి కృషి అవసరమని పేర్కొన్నారు. రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. భూగర్భగనిలోకి దిగి పని స్థలాలను పరిశీలించి కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కెకె గ్రూప్ ఏజెంట్ రాందాస్, కెకె -5 గని మేనేజర్ భూశంకరయ్య, గ్రూప్ ఇంజనీర్ రాంప్రసాద్, రమేష్ సేఫ్టీ ఆఫీసర్, నవీన్ కుమార్ పిట్ ఇంజనీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రవళిక మృతికి సంతాపంగా కాంగ్రెస్ కొవ్వొత్తుల ప్రదర్శన



కరీంనగర్, అక్టోబర్ 14, (మనం న్యూస్): గ్రూప్ టూ పరీక్షను బిఆర్ఎస్ ప్రభుత్వం వాయిదా వేయడంతో మనస్థాపానికి గురైన నర్సంపేటకు చెందిన ప్రవళిక ఆత్మహత్యకు సంతాపంగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్లనే రాష్ట్రంలో యువత ఆత్మహత్యలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. కనీసం పరీక్షలను కూడా సక్రమంగా నిర్వహించలేని దుస్థితిలో కెసిఆర్ ప్రభుత్వం కొనసాగుతుండడం సిగ్గుచేటన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని వచ్చే నలభై రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలు కేసీఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారన్నారు. ప్రవళిక లాంటి ఎంతోమంది నిరుద్యోగ యువత పాపం తగిలి కెసిఆర్ ప్రభుత్వం అధికారం కోల్పోతుందని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఆకాంక్షలు, ఈ ప్రాంత ప్రజల సంక్షేమం, అన్ని ప్రాంతాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. తొందరపడి నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడవద్దని 10 సంవత్సరాలు వేచి చూసిన యువత రానున్న 50 రోజులు ఓపిక పట్టాలని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే విద్యార్థి నిరుద్యోగ యువతకు న్యాయం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, తాజుద్దీన్, సమద్ నవాబ్, కంరుద్దీన్, శ్రవణ్ నాయక్, పోచయ్య, అరుణ్ కుమార్, నిహాల్, నరేష్, అఖిల్, ముక్క భాస్కర్, షబానా, కవిత, లత, జ్యోతి, మంజుల, మిరాజ్, షహేన్నా, సత్యనారాయణ రెడ్డి, చాంద్, తిరుపతి, చోటు, అజ్మత్, రమేష్, పోరండ్లరమేష్, సలీం, లయక్, కమల్, కీర్తి కుమార్, జీలకర్ర రమేష్, సుధాకర్, లింగమూర్తి, దండి రవీందర్, జయ చందర్, యోనా, ఉప్పరి అజయ్, పొన్నం అనిల్, పొన్నం శ్రీనివాస్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి విద్యానికేతన్‌లో బతుకమ్మ సంబరాలు

- గాయత్రిలో తీరొక్క పూలతో ఘనంగా బతుకమ్మ వేడుకలు




పెద్దపల్లి, అక్టోబర్ 14: (మనం ప్రతినిధి): పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌లో శనివారం ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థినీలు గునుగు, తంగేడు, బంతి మొదలగు తీరొక్క పూలతో బతుకమ్మ లను అందంగా పేర్చి, వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ పాటలకి లయబద్ధంగా ఆడిపాడారు. గాయ త్రి విద్యాసంస్థల కరస్పాండెంట్ అల్లెంకి రజనీశ్రీనివాస్ బతుకమ్మ పండుగ విశిష్టతను, దుర్గాదేవిని పూజించే విధానం, పాల పిట్ట, జమ్మి చెట్టు యొక్క ప్రత్యేకతలను చక్కగా వివరించారు. నేటి బాలలే భారీ భారత పౌరులు అని అంతరించిపోతు న్న తెలంగాణ సంస్క ృతి సాంప్రదాయాలు నేటి తరం పిల్లలకి కూడా తెలియ పరుచాలనే ఆలోచనతో ఈబతుకమ్మ వేడుకలు గాయత్రి విద్యానికేతన్ ఆవరణలో నిర్వహించడం జరిగిందని అన్నారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయినిలతో కలిసి నృత్యాలు చేసి వారి ని పరిచారు. విద్యార్థుల కేరింతల మధ్య కార్యక్రమ వేడుకలు అట్టహా సంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థీనీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## రూ.లక్ష నగదు పట్టివేత



లక్షెట్టిపేట్, అక్టోబర్ 14, (మనం న్యూస్): ఎన్నికల కోడ్ నేపథ్యంలో పోలీస్ ఫ్లయింగ్ స్వాడ్ టీం వాహన తనిఖీల్లో భాగంగా ఒక వ్యక్తి వద్ద లక్ష రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ఎస్.లక్ష్మణ్ ప్రకటనలో తెలిపారు. నాగేశ్వర్ అనే వ్యక్తికి చెందిన డబ్బులకు సరైన పత్రాలు లేకపోవడంతో డబ్బును ఫ్లయింగ్ స్కాడ్ టీం సీజ్ చేసినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో రూ.50 వేల కంటే ఎక్కువ డబ్బులను సరైన పత్రాలు లేకుండా కలిగి ఉంటే సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు ఎన్నికల కోడ్ నియమ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని ఆయన సూచించారు. అదే విధంగా ఎన్నికలు సజావుగా జరుగడానికి ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

## బాలసదనంలో ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు




కరీంనగర్, అక్టోబర్ 14, (మనం న్యూస్): శనివారం క్రిస్టియన్ కాలనీలోని బాల సదనంలో శనివారం ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈ సంబరాలలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ ధనలక్ష్మి పాల్గొని పిల్లలతో కలిసి బతుకమ్మ ఆడారు. అనంతరం ఆమె మాట్లాడుతు అందరి పిల్లల లాగే వీరు కూడా సంతోషంగా అన్ని పండుగలు జరుపుకొని ఆనందంగా ఉండాలని ప్రోత్సాహిస్తున్నట్లు తెలిపారు. పిల్లలందరూ కూడా అధికారులతో బతుకమ్మ ఆడి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలసదనం సూపరింటెండెంట్ సంతోషి, కౌన్సిలర్ కీర్తి, శిశు గృహ మేనేజర్ తేజస్వి, సోషల్ వర్కర్ రాజేష్, ఎ ఎన్ ఎమ్ రమ, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



కరీంనగర్, అక్టోబర్ 14, (మనం న్యూస్): స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ జెన్ నెక్స్ట్ పాఠశాల మైదానంలో శనివారం బతుకమ్మ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి, గంగుల రజిత కమలాకర్, పుష్పకుమారి, ప్రముఖ వైద్యురాలు వి.వనజా నరేందర్ రెడ్డితో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించి, శ్రీ దుర్గామాత విగ్రహానికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల విద్యార్థులు, మహిళలు, అధ్యాపకులు దాదాపుగా ఐదు వందల మంది సంప్రదాయ దుస్తుల్లో హాజరై బతుకమ్మను భక్తి శ్రద్ధలతో కొలుచుకున్నారు. చాంద్రయాన్ బతుకమ్మ, గుజరాతీ బతుకమ్మ, నవదుర్గా బతుకమ్మలు ప్రత్యేక ఆకర్శణగా నిలిచాయి. అతిథులకు సాంప్రదాయ రీతిలో వాయనాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలలు, పాఠశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# దాయాదిపై భారత్ ఘన విజయం




ప్రపంచ కప్ -2023 టోర్నీలో భాగంగా అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో దాయాదుల మధ్య జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై భారత్ మూడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభ్ మన్ గిల్, విరాట్ కోహ్లీ దూకుడుగా ఆడి స్కోర్‌కు 156 పరుగులు జోడించారు.. తర్వాత బ్యాటింగ్ చేసిన కేఎల్ రాహుల్, శ్రేయాస్ అయ్యర్ నెమ్మదిగా ఆడుతూ జట్టును విజయ తీరాలకు చేర్చారు. 19.3 ఓవర్లు (117 బంతులు) మిగిలి ఉండగానే భారత్ కేవలం మూడు వికెట్లు కోల్పోయి 192 పరుగులు చేసింది. సరిగ్గా విన్నింగ్ షాట్‌తోనే శ్రేయాస్ అయ్యర్ (52) తన హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోవడం ఆసక్తికర పరిణామం. తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్‌ను 42.5 ఓవర్లకే పాకిస్థాన్‌ను 191 పరుగులకే ఆలౌట్ చేసింది భారత్. తిరిగి 192 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభ్మన్ గిల్ ప్రారంభం నుంచే దూకుడు ప్రదర్శించారు. మూడు ఓవర్లలో నాలుగు ఫోర్లు బాదిన శుభ్మన్ గిల్.. మూడో ఓవర్లో షాహిన్ షా అఫ్రిది వేసిన బంతిని మరోసారి బౌండరీకి మళ్లించ బోయి షాదాబ్ ఖాన్కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ దారి పట్టాడు. ఫస్ట్ డౌన్‌గా వచ్చిన విరాట్ కోహ్లీ.. రోహిత్ శర్మకు జత కలిశాడు. హసన్ అలీ వేసిన పదవ ఓవర్లో ఐదో బంతిని మిడ్ ఆన్ మీదుగా కొట్టడంతో మహ్మద్ నవాజ్ క్యాచ్ పట్టాడు దీంతో కోహ్లీ ఇన్నింగ్స్ ముగిసింది. కోహ్లీ తర్వాత బ్యాటింగ్ కు వచ్చిన శ్రేయాస్ అయ్యర్ తో కలిసి రోహిత్ శర్మ చెలరేగిపోయాడు. కానీ, 21వ ఓవర్ లో షాహిన్ షా అఫ్రిది వేసిన నాలుగో బంతిని మిడ్ వికెట్ మీదుగా పంపడంతో నేరుగా ఇఫ్లికార్ అహ్మద్ కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ బాట పట్టాడు.

## భారత బౌలర్ల ధాటికి పాక్ విలవిల.. ఇండియన్ టీమ్ ముందు స్వల్ప లక్ష్యం

అహ్మదాబాద్: భారత బౌలర్ల ధాటికి పాకిస్థాన్ విలవిల్లాడింది. జస్ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, హార్దిక్ పాండ్యా, మహ్మద్ సిరాజ్ విసిరే బంతులను ఎదుర్కోలేక జట్టులోని ఆరుగురు బ్యాటర్లు రెండంకెల స్కోర్ కూడా చేయకుండా పెవిలియన్ బాటపట్టారు. దాంతో నిర్ణీత 50 ఓవర్లు కూడా ఆడకుండానే పాక్ తన ఇన్నింగ్స్ను ముగించింది. 42.5 ఓవర్లలో కేవలం 191 పరుగులు మాత్రమే చేసి ఆలౌట్ అయ్యింది. భారత్ ముందు 192 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఉంచింది. టాస్ గెలిచిన ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ పాకిస్థాన్ను బ్యాటింగ్కు ఆహ్వానించాడు. ఓపెనర్లు జట్టుకు శుభారంభాన్నే ఇచ్చినా ఎక్కువ సేపు క్రీజులో నిలువలేకపోయారు. జట్టు స్కోర్ 41 పరుగుల వద్ద మహ్మద్ సిరాజ్ బౌలింగ్లో ఓపెనర్ అబ్దుల్లా షఫీక్ (20; 3 ఫోర్లు) ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. కాసేపటికే 73 పరుగుల వద్ద మరో ఓపెనర్ ఇమామ్ ఉల్ హక్ (36; 6 ఫోర్లు) హార్దిక్ పాండ్యా బౌలింగ్లో కేఎల్ రాహుల్కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. అనంతరం కెప్టెన్ బాబర్ ఆజమ్ (50; 7 ఫోర్లు), మహ్మద్ రిజ్వాన్ (49; 7 ఫోర్లు) నిదానంగా ఆడుతూ ఇన్నింగ్స్ను చక్కదిద్దారు. అయితే జట్టు స్కోర్ 155 పరుగుల వద్ద సిరాజ్ బౌలింగ్లో ఆజమ్ బౌల్ అయ్యాడు. అప్పటికి టీమ్ స్కోర్ 3 వికెట్ల నష్టానికి 155 పరుగులు. అయితే ఆ తర్వాత 16 పరుగుల వ్యవధిలోనే మరో నాలుగు వికెట్లు పడ్డాయి. పాక్ బ్యాటర్లు వచ్చిన వాళ్లు వచ్చినట్లే ఔటై పెవిలియన్కు చేరుకున్నారు. దాంతో జట్టు స్కోర్ 35.2 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 171 పరుగులు. ఆ తర్వాత మరో 20 పరుగులు జోడించి 42.5 ఓవర్లలో పాక్ ఆలౌట్ అయ్యింది. భారత బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, హార్దిక్ పాండ్యా, మహ్మద్ సిరాజ్ తలో రెండు వికెట్లు తీసుకున్నారు.




## రఫ్ఫాడించిన భారత్.. కుప్పకూలిన పాకిస్థాన్!

అహ్మదాబాద్: వన్డే ప్రపంచకప్ 2023లో భాగంగా పాకిస్థాన్‌తో జరుగుతున్న మ్యాచ్లో భారత బౌలర్లు దుమ్ము రేపారు. జస్ప్రీత్ బుమ్రా(2/19), మహమ్మద్ సిరాజ్ (2/50), హార్దిక్ పాండ్యా(2/34), కుల్దీప్ యాదవ్(2/35) రెండేసి వికెట్లతో పాకిస్థాన్ పతనాన్ని శాసించారు. భారత బౌలర్ల ధాటికి ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 42.5 ఓవర్లలో 191 పరుగులకు కుప్పకూలింది. కెప్టెన్ బాబర్ ఆజామ్(58 బంతుల్లో 7 ఫోర్లతో 50), మహమ్మద్ రిజ్వాన్(69 బంతుల్లో 7 ఫోర్లతో 49) మినహా అంతా విఫలమయ్యారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా (1/35)కు ఓ వికెట్ దక్కింది. రెండు ఓవర్లు వేసిన శార్దూల్ ఠాకూర్ మినహా అందరూ వికెట్ తీయడం విశేషం.

ఓ దశలో 155/2 స్కోర్‌తో భారీ స్కోర్ చేసేలా కనిపించిన పాకిస్థాన్ 36 పరుగుల వ్యవధిలోనే 8 వికెట్లు కోల్పోయింది. 82 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో పాతుకుపోయిన బాబర్ ఆజామ్(50), మహమ్మద్ రిజ్వాన్ (49)జోడీని సిరాజ్ స్టన్నింగ్ డెలివరీతో విడదీయగా.. కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా డబుల్ స్ట్రోక్తో పాకిస్థాన్ పతనాన్ని శాసించారు. అయితే టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ సూపర్ రివ్యూతోనే ఈ మ్యాచ్ మలుపు తిరిగింది.

### ఆరంభం దక్కినా..

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన పాకిస్థాన్కు ఓపెనర్లు అబ్దుల్లా షఫీక్(20), ఇమామ్ ఉల్ హక్(36) శుభారంభమే అందించారు. సిరాజ్ ఎదురు దాడికి దిగిన ఈ జోడీ.. వేగంగా పరుగులు రాబట్టింది.



## హీరో ఒడిలో కూర్చోమన్నారు.. ఇబ్బందిపడ్డా: సుహాసిని




టాలీవుడ్ అగ్ర కథానాయకులతో ఒకప్పుడు వరుస సినిమాల్లో నటించి.. తెలుగులో స్టార్ హీరోయిన్గా గుర్తింపు తెచ్చుకున్నారు సుహాసిని. ప్రస్తుతం సహాయనటి పాత్రల్లో నటిస్తున్న ఆమె ఇటీవల ఓ ఈవెంట్లో పాల్గొన్నారు. నటిగా తాను ఎదుర్కొన్న ఇబ్బందికర పరిస్థితుల గురించి మాట్లాడారు. ''గతంలో నేను నటించిన ఓ సినిమా సెట్లో ఇబ్బందికర పరిస్థితి ఎదుర్కొన్నా. సన్నివేశంలో భాగంగా హీరో ఒడిలో కూర్చోమన్నారు. దానికి నేను అంగీకరించలేదు. ''ఇది భారతదేశం. ఇక్కడ పరాయి వ్యక్తి ఒడిలో ఒక స్త్రీ కూర్చోవడం తప్పు. కాబట్టి నేను ఈ సీన్ చేయను'' అని గట్టిగా వాదించా. మరో షాట్లో హీరో తినే ఐస్క్రీమ్ను నన్నూ తినమన్నారు. అది నాకు నచ్చలేదు. ''వేరే వాళ్లు ఎంగిలి చేసింది నేను తినడం ఏంటి? నాకు ఐస్క్రీమ్ మార్చండి. లేదంటే సీన్ మార్చండి'' అని గట్టిగా బదులిచ్చా. నా మాటలు విని మా కొరియోగ్రాఫర్ షాకయ్యారు. తాను చెప్పిన విధంగా చేయాలన్నారు. దానికి నేను అంగీకారం తెలపలేదు. ఆ ఐస్క్రీమ్‌ను కనీసం ముట్టుకోనని చెప్పా'' అని ఆమె తెలిపారు. తన స్నేహితురాలు నటి శోభనకు కూడా ఓ సమయంలో ఇలాంటి పరిస్థితే ఎదురైందని సుహాసిని చెప్పారు. ''శోభన నటించిన ఓ సినిమాలో ఇలాంటి సీన్‌నే పెట్టారు. సీన్ నచ్చకపోవడంతో ఆమె చేయనని చెప్పింది. దానికి ఆ చిత్ర దర్శకుడు.. ''నువ్వేమైనా సుహాసిని అనుకుంటున్నావా? చేయనని చెప్పడానికి'' అన్నాడట. ఆమె వెంటనే నాకు ఫోన్ చేసి జరిగింది చెప్పింది. సీన్ నచ్చకపోతే చేయనని అందరికీ తెలిసిందని అప్పుడు అర్థమైంది'' అని తెలిపారు.

మనం సినిమా
manamcinema

## సాయి తేజ్ నుంచి ఫస్ట్ హైకి రంగం సిద్ధం.!

మెగా యంగ్ హీరో సాయి ధరమ్ తేజ్ హీరోగా నటించిన గత రెండు చిత్రాలు తన కెరీర్ ఓ పెద్ద హిట్స్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. మరి ఈ చిత్రాలు తర్వాత తన కెరీర్ లో 17వ చిత్రాన్ని దర్శకుడు సంపత్ నందితో చేస్తున్న సంగతి కూడా తెలిసిందే. మరి ఈ క్రేజీ ప్రాజెక్ట్ అయితే ఓ పవర్ ఫుల్ మాస్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతూ ఉండగా మేకర్స్ ఇపుడు ఈ చిత్రం నుంచి ఓ సాలిడ్ అప్డేట్‌ని అందించారు. తేజ్‌పై ఓ క్రేజీ ప్రీ లుక్‌ని రివీ ల్ చేస్తూ నేడు అక్టోబర్ 15న ఉదయం 8 గంటల 55 నిమిషాలకి అయితే ఓ పవర్ ఫుల్ ఫస్ట్ హైని రిలీజ్ చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. మేకర్స్ క్రియేట్ చేసిన అట్మాస్ఫియర్‌కి అయితే ఓ మాస్ బ్లాస్ట్ రాబోతున్నట్టుగా అనిపిస్తుంది. మరి నేడు వచ్చే ఆ ట్రీట్ ఎలా ఉంటుందో చూడాలి. ఇక ఈ చిత్రానికి సితార ఎంటర్టైన్మెంట్స్, సారిక స్టూడియోస్ మరియు ఫార్చ్యూన్ 4 సినిమాస్ వారు నిర్మాణం వహిస్తున్నారు.








## ప్రియాంక చోప్రాతో కొట్లాట.. తొలిసారి స్పందించిన కరీనా

బాలీవుడ్‌లో ఒకప్పుడు స్టార్ హీరోయిన్స్‌గా రాణించారు ప్రియాంకా చోప్రా, కరీనా కపూర్. 2004లో తెరకెక్కిన 'ఐత్రాజ్' కోసం వీరిద్దరూ కలిసి పనిచేశారు. ఆ సినిమా సమయంలో వీరిద్దరి మధ్య గొడవలు తలెత్తాయని అప్పట్లో జోరుగా ప్రచారం సాగింది. ఆ సినిమా మొదలు కావడానికి ముందు కూడా వీరిద్దరి మధ్య కొట్లాట జరిగిందని వార్తలు వచ్చాయి. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఆయా కథనాలపై కరీనా కపూర్ స్పందించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె.. ప్రియాంకతో తనకు ఎలాంటి ఇబ్బందుల్లేవన్నారు. తమ మధ్య గొడవలు తలెత్తాయంటూ జరిగిన ప్రచారంలో ఎలాంటి నిజం లేదన్నారు. అప్పట్లో తమ మధ్య పోటీ మాత్రమే ఉండేదన్నారు. కెరీర్లో ఎప్పుడూ బెస్ట్గా ఉండేందుకు పరస్పరం పోటీ పడేవాళ్లం అన్నారు. 'లాల్ సింగ్ చడ్డా' ఫెయిల్యూర్పై మాట్లాడుతూ.. ''ఆమిర్ ఖాన్ నేనూ జంటగా నటించిన '3 ఇడియట్స్', 'తలాష్' చిత్రాలు బాక్సాఫీస్ వద్ద గతంలో మంచి విజయాన్ని అందుకున్నాయి. మా ఇద్దరి కాంబోలో గతేడాది విడుదలైన 'లాల్ సింగ్ చడ్డా' ఆశించిన ఫలితం అందుకోలేకపోయింది. ఆ సినిమా పరాజయం తర్వాత ఓ ఫంక్షన్లో ఆమిర్ను కలిశా. ఆయన నిరాశతో కనిపించారు. క్షమాపణ చెప్పారు. బాధగా అనిపించి.. ''మనం ఓడిపోయినట్టు భావించి నువ్వు బాధపడకు. మనం ఓ అందమైన చిత్రాన్ని తెరకెక్కించాం. ఆ సినిమా బాక్సాఫీస్ ఫలితంపై మన స్నేహం ఆధారపడదు గుర్తుపెట్టుకో అంటూ సందేశం పంపించా'' అని కరీనా తెలిపారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. E-mail Id: editor@manamnews.com.